**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు పెరిగిన భక్తుల రద్దీకి తోడు వర్షం కురవడం, చలిగాలులు వీస్తుండటంతో వెలుపల క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలపై శుక్రవారం వేకువజామున అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆకస్మిక తనిఖీలు చేశారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లతో బాటు వెలుపల క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షిస్తున్న చలికి వణుకుతున్న భక్తులకు సౌకర్యాలు పై ఆరా తీశారు. చలిలో ఉంటున్న భక్తులకు నిరంతరాయంగా వేడి పాలు అందించాలని, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైకుంఠమ్ 2లో ఉన్న భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించారు. కాగా యాత్రికుల వసతి సముదాయం పిఎసి 5 జనవరిలోపు పూర్తిచేయాలన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, సిఇ సత్యనారాయణ ఉన్నారు.

# రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలంగా మార్చండి

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా యం యస్ యం ఈల ఏర్పాటును పెంచే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని, యం యస్ యం ఈలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలో ఎం ఎస్ ఎం ఈ శాఖ పనితీరుపై మంత్రి శ్రీనివాస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి మరిన్ని సంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఎం ఎస్ ఎం ఈ పథకాలన్నిటిని వినియోగించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఔత్సాహికులకు అనుకూలమైన వాతావరణాన్ని తయారుచేసి, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఒక ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సత్వర చర్యలు ఉండాలని మంత్రి శ్రీనివాస్ సూచించారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ ఎం డి నందని సలారియా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో యం యస్ యం ఈల సంఖ్య పెరగాలి యువతకు మరిన్ని ఉద్యోగాలు సాధించాలన్నారు.

## ఫర్నీచర్‌ను తీసుకు వెళ్లమనండి

### కోర్టులో వైఎస్సార్సీ పిటిషన్

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా క్యాంపు కార్యాలయం నిమిత్తం వినియోగించిన ఫర్నీచర్‌ను తీసుకెళ్లాలని జిఏడి అధికారులను కోరితే తీసుకెళ్లడం లేదంటూ హైకోర్టులో వైసిపి పిటిషన్ దాఖలు చేసింది. ఫర్నీచర్‌ను వెనక్కి తీసుకెళ్లాలన్న తమ వినతిపై సాధారణ పరిపాలనశాఖ స్పందించడం లేదంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. నాటి సిఎం క్యాంపు కార్యాలయం ఇప్పుడు వైసిపి ఆఫీసుగా మారిందని వివరించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ న్యాయస్థానం విచారించే అవకాశం ఉంది.

## ఏడుగురు పోలీసు అధికారులకు ఐపిఎస్ క్యాడర్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పోలీస్ సర్వీస్‌కు చెందిన ఏడుగురు అధికారులను ఐపీఎస్‌లుగా కన్ఫర్డ్ చేస్తూ కేంద్ర హోంశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ కేడర్ ఎస్పీలుగా ఉన్న బి.ఉమామహేశ్వరరావు, జె.రామమోహనరావు, ఎన్.శ్రీదేవిరావు, ఇ. జి. అశోక్ కుమార్, ఎ. రమాదేవిలను 2022 బ్యాచ్‌లో ఐపీఎస్‌లుగా, కేజీబీ సరిత, కె.చక్రవర్తిలను 2023 బ్యాచ్‌లో ఐపీఎస్‌లుగా కేంద్ర హోంశాఖ కన్ఫర్డ్ చేసింది. ఈ వీరు డీజీపీని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అసభ్య, అనుచిత పోస్టులు పెట్టిన 15 వేల మంది గుర్తింపు

## సోషల్ మీడియా యాక్టివిస్టులకు నోటీసులు జారీ చేసిన పోలీసులు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అసభ్య పోస్టులను సీరియస్‌గా తీసుకోవాలని సర్కార్ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న వారిని వదిలిపెట్టవద్దని పోలీసులకు సూచించింది. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటుచేసింది. అడ్డగోలుగా పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేసేందుకు సైతం వెనుకాడొద్దని ప్రభుత్వం పోలీస్ డిపార్టుమెంట్ కు సూచించింది. దీంతో.. పోలీస్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల మంది సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లను గుర్తించి వారిలో పలువురికి సెక్షన్ 179 కింద నోటీసులు జారీ చేశారు. దేశం దాటిపోతున్న వారి కోసం లుక్ అవుట్ నోటీసులు సైతం జారీ చేయాలనుకుంటున్నారు. సోషల్ మీడియాలో పోస్టులపై సీఎం చంద్రబాబు సీరియస్‌గా ఉన్నారు. ప్రజాస్వామ్యం అంటూ ఆడబిడ్డలను తిడతారా? యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. అన్ని చట్టాలు పరిశీలిస్తాం. మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే ఖబడ్దార్. హద్దులు మీరి ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు. గత ప్రభుత్వం చేసిన దరిద్ర పనులతో ఎక్కడిక్కడ గంజాయి వచ్చింది. నాలుగేళ్ల ఆడబిడ్డలపై అత్యాచారాలు చేస్తున్నారు... వాళ్లు మనుషులేనా.? కొవ్వెక్కి ప్రవర్తిస్తే తాట తీస్తా. పోలీసులు కూడా ఆలోచించుకుని పని చేసి నేరస్తులపై పైచేయి సాధించాలని సీం చంద్రబాబు "ఎక్స్" వేదిక స్పందించారు. పోస్టులు పెట్టడం భావవ్యక్తీకరణ అని మాట్లాడుతున్నారు. ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడం భావవ్యక్తీకరణా.? అసభ్యకరమైన, అశ్లీల పోస్టులు పెట్టడమా.? ఏ చట్టం మీకు అధికారం ఇచ్చింది? జడ్జి కుటుంబ సభ్యులపైనా పోస్టులు పెడితే చెప్పుకోలేని పరిస్థితి. ప్రజాచైతన్యం లేకుంటే దుర్మార్గులు చెప్పే మాటలు కొంతమంది కూడా నమ్ముతారు. నేరస్తులకు ఆడబిడ్డలంటే గౌరవం లేదు...ఆ పార్టీలో ఉండే అర్హత ఆడబిడ్డలకు ఉందా.? ఏ ఆడబిడ్డపైనా అసభ్యకరమైన పోస్టు పెట్టొద్దని కూటమి పార్టీల కేడర్ కు కూడా చెప్తున్నా. వైసీపీ వాళ్లకు ఎక్కడ వాత పెట్టాలో అక్కడ పెట్టి బుద్ధి చెప్తా. రాజకీయంగా మాట్లాడితే తప్పులేదు...వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు. పద్ధతి ప్రకారం మేం చేసే రాజకీయాన్ని ఎదుర్కోలేక రౌడీలతో బెదిరిస్తే పరిణామాలు వేరేలా ఉంటాయి. దుర్మార్గుల నుండి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో పోలీసులు తీవ్రంగానే స్పందిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టిన వారిని, వాటిని పార్వడ్‌పై చేసిన వారిపైన కేసులు నమోదవుతున్నాయి.

## రాష్ట్రంలో పలువురు డిఎస్పీల బదలీ

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 20 మంది డీఎస్పీలను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. 20 మంది పేర్లతో కూడిన బదిలీల ఉత్తర్వులు డీజీపీ ద్వారకా తిరుమల రావు పేరిట శుక్రవారం విడుదల య్యింది. బదిలీ అయిన ప్రాంతాల్లో తక్షణమే రిపోర్టు చేయాలని డీజీపీ ఆర్డర్ కాపీల్లో ఆదేశించారు. బదిలీలు అయిన డీఎస్పీలలో జి. సీతారామారావు, వీవీ అప్పారావు, ఎన్. కాళిదాస్, చిట్టిబాబు, బి.రామకృష్ణ, సురేశ్ కుమార్ రెడ్డి, ఏబీజీ తిలక్, రవి కిరణ్, మల్లిఖార్జున రావు, శ్రీనివాస రెడ్డి, ఎండీ.మొయిన్, కే సీహెచ్ రామా రావు, విజయశేఖర్, కొంపల్లి వెంకటేశ్వర రావు, కే. రసూల్ సాహెబ్, సీహెచ్ వి రామా రావు, షన్ను షేక్, ఎన్. సురేశ్ బాబు, వాసుదేవన్, డి.లక్ష్మణరావు ఉన్నారు.

## రెండు, మూడు రోజుల్లో నామినేటెడ్ పోస్టులు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నామినేటెడ్ పోస్టుల జాబితా వెల్లడికి ముఖ్యమంత్రి చంద్రబాబు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో సమావేశమయ్యారు. కూటమిలోని జనసేన, బిజెపి నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. వారి ప్రతిపాదనలు పరిశీలిచి ఏయే పోస్టు వారికి ఇచ్చేది వివరించారు. ఇందుకు బిజెపి, జెఎస్పీ కుడా అంగీకరించినట్లు కీలక సమాచారం చంద్రబాకూటమి ప్రభుత్వం కీలక ప్రకటనకు సిద్దమైంది. మూడు పార్టీల్లోని నేతలు నిరీక్షిస్తున్న నామి నేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరింది. రెండో విడత జాబితా పైన సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. పార్టీ ముఖ్యులతో సమావేశమయ్యారు. ఇప్పటికే పవన్ నుంచి రెండో జాబితా లో జనసేన నుంచి అవకాశం ఇచ్చే వారి పేర్లను సేకరించారు. బీజేపీ ముఖ్యుల పేర్లు ఖరారు అయినట్లు తెలుస్తోంది. దీంతో, ఒకటి రెండు రోజుల్లోనే రెండో జాబితా విడుదల కానుంది. టీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఎన్నికల సమయంలో సీట్లు త్యాగం చేసిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. తొలి జాబితాలో పేర్ల ప్రకటన తరువాత కొందరు నేతలు తమకు అవకాశం ఇవ్వకపోవటం పైన కినుక వహించారు. దీంతో, పార్టీ కోసం పని చేసి నాటి అధికార పార్టీ వేధింపులు ఎదుర్కొని.. జైలుకు వెళ్లిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. పార్టీ కోసం పోరాటం చేసి నష్టపోయిన వారికి పదవుల్లో తగిన గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. సామాజిక సమతుల్యత పాటిస్తూ పలు సంఘాలకు కార్పోరేషన్లు .. డైరెక్టర్ల నియామకం పైన ప్రస్తుతం కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రెండో జాబితాలో దాదాపు 100 పోస్టుల వరకు ఉంటాయని భావిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో టీడీపీ లో పలువురు నేతలు పదవులు ఆశిస్తున్నారు. వారిలో ఎక్కువ మంది రాష్ట్ర స్థాయి పదవులు కోరుకుంటున్నారు. తొలి జాబితాల డైరెక్టర్ల పదవులు కేటాయించిన వారిలో కొందరు తమకు ఆ పదవులు అవసరం లేదని.. పార్టీలో పని చేస్తామని ప్రకటించారు. దీంతో, ఈ సారి జాబితాను అన్ని కోణాల్లోనూ ఆచి తూచి ఎంపిక చేస్తున్నారు. సీట్లు దక్కని సీనియర్లకు ఈ లిస్టులో అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సమయంలో అంత కంటే ముందుగానే ఈ జాబితా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.



పట్టణ ప్రణాళిక సంచాలకులు విద్యుల్లతను అభినందిస్తున్న దృశ్యం

## టౌన్ ప్లానింగ్ సిబ్బంది గృహ నిర్మాణాలకు సహాయం చేయాలి

### రాష్ట్ర పట్టణ ప్రణాళికా సంచాలకులు విద్యుల్లత

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్త** పట్టణ ప్రణాళికా సిబ్బంది, పట్టణ ప్రణాళిక ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రణాళికా బద్ధంగా గృహ నిర్మాణాలు చేపట్టడానికి సహాయం చేయాలని రాష్ట్ర పట్టణ ప్రణాళిక సంచాలకులు ఇర్‌జె విద్యుల్లత కోరారు. శుక్రవారం ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పట్టణ ప్రణాళికా సంభ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు,

ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, కార్యదర్శి మోహన్‌బాబు, రాష్ట్ర పట్టణ ప్రణాళిక సంచాలకులు ఆర్‌జె విద్యుల్లత, అదనపు సంచాలకులు శ్రీనివాసులును, ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావును, రాష్ట్ర పట్టణ, గ్రామ సంచాలకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుల్లత మాట్లాడుతూ ప్రస్తుతం దేశ, రాష్ట్ర అభివృద్ధిలో పట్టణ ప్రణాళికా శాఖ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, పట్టణ ప్రణాళిక మౌలిక సదుపాయాల కల్పనలో పట్టణాలు ,ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందటానికి భాధ్యతగా వ్యవహిస్తూ ఉందన్నారు. కార్యక్రమంలో టిపిఓ జోనల్ ప్రెసిడెంట్ వసీంబేగ్, టిపిఓ శైలజ, ట్రెజరర్ కృష్ణ, ప్లానింగ్ ఆఫీసర్ నాయుడు, పట్టణ ప్రణాళికాధికారులు పాల్గొన్నారు.

# నూతన ఏడుగంగమ్మల ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఏడుగంగమ్మల నూతన ఆలయం కుంభాభిషేకం భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా హాజరై అమ్మవారికి పూజలు జరిపారు. పురాతన కాలం నాటి ఏడుగంగమ్మల ఆలయానికి గత పాలకమండలిలో చైర్మెన్‌గా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులు నూతన ఆలయ నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు చేసారు. ఈ పనుల నిర్వహణకు సంబంధించిన టెండర్ల దరఖాస్తులు, పరిశీలన సుమారు నాలుగు నెలల పాటు వాయిదా పడింది. ఈ పనులను ఫిబ్రవరిలో ప్రారంభించారు. అయితే వచ్చే నెల (డిసెంబర్ 8న) శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతర నిర్వహించాల్సి ఉంది. ఈ జాతరను దేవస్థానం నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ద్వారా యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తి చేసారు.

**సంప్రదాయబద్ధంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నూతనంగా నిర్మించిన ఏడుగంగమ్మల ఆలయ కుంభాభిషేకానికి సంబంధించి ఆలయ అర్చకులు తేదీ ఖరారు చేసారు. మూడు రోజుల పాటు స్థానిక ఆచారాల మేరకు కలశ స్థాపన, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కలశస్థాపన ఏర్పాటు చేసారు. ఇక్కడ ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి సారధ్యంలో హోమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో సంప్ర దాయ బద్ధంగా ఇక్కడి ఆచారాల మేరకు హోమాలుల నిర్వహించారు. మూడు రోజుల పాటు వేద మంత్రా లతో పునీతమైన కలశాలను ఉద్వాసన గావించారు. వేద పండితులు వేద మంత్రాలను చదువు తుండగా ఆలయం పై భాగంలో ఏర్పాటు చేసిన కలశాలకు అభిషేకించారు. తరువాత అమ్మవారి మూలవిరాట్టుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహాణాధికారి టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యల సారధ్యంలో భక్తి భావంతో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి హాజరయ్యారు. కాగా



మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ వైకాపా నేత అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. అమ్మవారి ఆలయం కుంబాభిషేకం కన్నుల పండువగా సాగింది. పూజలను ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేదపండితులు మారుతీశర్మ, దక్షిణామూర్తి గొవింద శర్మ, మహేష్‌లు నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ నాయకుల పట్టణ అధ్యక్షుడు జి.విజయ కుమార్‌నాయుడు, కంఠారమేష్, కాసరం రమేష్, ఖాదర్‌బాషా, షాకిర్ అలి, వాకచర్ల గుర్రప్పశెట్టి, సిద్దులయ్య, వజ్రం కిషోర్ పాల్గొన్నారు.

## విజయవాడలో 10న భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరు సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి బి రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర , శ్రీమతి ఎస్ . సవిత లతోపాటుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు . అంతేకాకుండా పూర్వపు కృష్ణాజిల్లా శాసన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు . భారతీయ వైద్యానికి మూలపురుషుడైన భగవన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని , ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసమే అట్రాసిటీ యాక్ట్ :కలెక్టర్ అంబేడ్కర్



**లక్కవరపుకోట (విజయనగరం జిల్లా) నవంబరు 8 ప్రభాతవార్త :** వివక్షత, వేధింపుల నుంచి రక్షణ పొందేందుకే ఎస్.సి, ఎస్.టి అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధనా విభాగం (సీఐడీ) విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద గల కళ్యాణ మండపంలో శుక్రవారం ఎస్.టి, ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం 1989పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 35 ఏళ్ళ క్రితం ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, దీనిపై చాలా మందికి ఇప్పటికీ అవగాహన లేదని ఆయన వా ఖ్యానించారు. ఎస్.సి, ఎస్.టిల సంరక్షణ కోసం చేసిన ఈ చట్టాల పట్ల ఎంతో మందికి ప్రయోజనం చేకూరిందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
క్షయవ్యాధి నివారణ అధికారి కార్యాలయం, విశాఖపట్నం జిల్లా
టెండరు ప్రకటన
నెం. 829544/2024/DTBCO(DTBCO)-DTBCOVSP, తేది: 07.11.2024
విశాఖపట్నం జిల్లా పరిధిలో ప్రధానమంత్రి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ ద్వారా టి.బి. రోగులకు ఫుడ్ బాస్కెట్‌లను పంపిణీ చేయు నిమిత్తము షార్ట్ టెండర్ కోరడమైనది. కావున ఆసక్తి గలవారు జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి కార్యాలయం, మొదటి అంతస్తు, GHCCD ఆసుపత్రి, చిన్నవాల్తేర్, విశాఖపట్నం తేది: 09.11.2024 నుండి రూ.3000/- డిడి చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారంను పొందగలరు. సం/- సంయుక్త కలెక్టర్ & చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, విశాఖపట్నం జిల్లా
DIPR.No.14497/CL/Advt/1/1/2022-23, తేది: 08.11.2024

9-11Pg6exHMNWJQE.qxd:9-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1



## మహిళలపై జరుగుతున్న సోషల్ మీడియా దాడులను అరికట్టేందుకు కఠినమైన చట్టం కావాలి: వాసిరెడ్డి పద్మ

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా కమీషన్ పూర్వపు చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఇవాళ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న సోషల్ మీడియా దాడులపై కీలక అడుగు వేశారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల సాగుతున్న వికృత దాడిపై కఠిన చట్టం కోసం సుప్రీం కోర్టులో పిల్ వేయాలని జాతీయ మహిళా కమిషన్‌ను వాసిరెడ్డి పద్మ కోరారు. ఏపీలో ఒకప్పుడు వైకాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా పనిచేసి ఆ తర్వాత స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుని ఎన్నికల్లో పోటీ కోసం వైకాంగ్రెస్ అభ్యర్థిత్వాని ప్రయత్నించి విఫలమైన వాసిరెడ్డి పద్మ ఆ తర్వాత వైకాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. ఇప్పుడు ఆమె కూటమి పార్టీలైన టీడీపీ. జనసేనకు దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలోరాష్ట్రంలో సీఎం,

డిప్యూటీ సీఎం కుటుంబాలపై ,మహిళా హోంమంత్రి, రాజకీయ పార్టీల మహిళా నేతలపై సోషల్ మీడియాలో విషం చిమ్ముతున్నారని అందులో పేర్కొన్నారు. పసలేని చట్టాలతో ఈ సైకోల దాడి నుండి మహిళలను కాపాడలేమన్నారు. సోషల్ మీడియాపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను సమీక్షించాలని జాతీయ మహిళా కమిషన్‌కు రాసిన లేఖలో వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.

## సంప్రదాయ విద్యలపై దృష్టి సారించాలి!

### మౌలానా పిఎం ముజమిల్ రాషిది



**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** ఇస్లాం మతం ఏకాపాసనను బోధిస్తుందని,అలాగే పొరుగువారికి సహాయం చేయాలని,సంప్రదాయ విద్యలపై దృష్టి సారించి ఆచరించాలని ఏకాగ్రతతో కూడిన ప్రార్థనలతో భగవంతుని మెప్పించవచ్చునని బెంగుళూరుకు చెందిన ఇస్లాం మత పెద్ద మౌలానా పిఎం ముజమిల్ రాషిది అన్నారు. శ్రీకాళహస్తిలో మూడు నెలలకొక మారు దూర ప్రాంతాల్లోని మత పెద్దలతో చైతన్య సదస్సులు నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో ఈ సారి బెంగుళూరుకుచెందిన మత పెద్దను ఆహ్వానించారు. శుక్రవారం ఆయన మసీదులో పురుషులను మహిళలు విద్యనభ్యసించే మద్రసాలో ఆలోచనాత్మక సందేశాలను దివ్య గ్రంధం ఖుర్ ఆన్‌లోని అంశాలను వివరిస్తూ మనం ఎటు వెళుతున్నామో ఒక్క సారి ఆలోచించాలన్నారు. కలియుగం అంతం అయ్యే రోజులు దగ్గర పడ్డాయని అందుకే పలు సూచనలు సంఘటనలు సంభవిస్తున్నాయని వివరించారు. మనల్ని పుట్టించిన అతీతమైన శక్తి అల్లాహ్ అని ఆయన ఆదేశాలను,దివ్యఖుర్ ఆన్ సందేశాలను మన ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆచరించిన విధానాలను ఆచరిస్తూ భగవంతుని కృపను పొందాలని ముజ్జమిల్ సూచించారు. ఒక్కొక్క చోట సుమారు గంటన్నర పాటు చైతన్య సమావేశాల్లో మత గురువు సూచనలు చేసారు.నేడు పరదేశ మోజుల్లో మన యువతీ,యువకులు ఎటు వెళుతున్నారో అంతుపట్టని పరిస్థితి చోటు చేసుకుందన్నారు. ముఖ్యంగా సంప్రదాయ విద్య వల్ల ప్రయోజనం ఏమిటనే విధంగా సంతతి మారిందన్నారు. మన కుటుంబాల్లో తల్లిదండ్రుల అదుపులో పిల్లలు ఉండటం లేదు. సెల్‌ఫోన్లు యువతను తప్పు దారి పట్టిస్తుందన్నారు. పసి తనం నుంచే తల్లిదండ్రులు తమ బిడ్డలను దివ్యఖుర్ ఆన్ గురించి బోధించాలని సూచించారు.నేడు పరిస్థితి చేయిదాటిపోతుందన్నారు. కాబట్టి మన బిడ్డలు సెల్ ఫోన్లో ఏం చూస్తున్నారనే అంశాన్ని గుర్తించాలన్నారు.ఇహలోకంలో మనం చేసే మంచి పనులే మనల్ని కాపాడుతాయన్నారు. నేడు సమాజంలో యువతలో సత్యసంధతతో అల్లాహ్‌ను ఆరాధించాలి. పొరుగువారికి సహాయపడాల్సిన అవసరం ఉందన్నారు.



చేనేత చీరలు కొనుగోలు చేస్తున్న మంత్రి సవిత

## చంద్రన్న పాలన చేనేతలకు స్వర్ణయుగం

### - ప్రైవేటుకు దీటుగా ఆప్కో: చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి:** 2014-19 చంద్రబాబు ప్రభుత్వ పాలన చేనేతకు స్వర్ణయుగమని, ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, చేనేత కార్మికులకు ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని ఆప్కో షోరూమ్ ను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పుట్టపర్తిలో ఆప్కో షోరూమ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్...చేనేత రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిలిపేశారన్నారు. ప్రభుత్వం నుంచి చేయూత అందకపోవడంతో, గడిచిన అయిదేళ్లలో ఎందరో నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోసారి సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు కావడంతో చేనేత రంగానికి మంచిరోజులు వచ్చాయని, నేతన్నలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారన్నారు. 2014-19లో అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని, అదే సమయంలో కొత్త పథకాలను కూడా అమలు చేయడానికి ప్రణాళికలు సైతం సిద్ధం చేశారన్నారు. ఇందులో భాగంలో చేనేత వస్త్రాల తయారీకి సబ్సిడీలు అందజేస్తున్నారన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ప్రస్తుత ఏడాదిలో కొత్తగా 10 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఇప్పటికే రెండు షోరూమ్ లు ప్రారంభించామని, ప్రస్తుతం పుట్టపర్తిలో మూడో షోరూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవే కాకుండా త్వరలో మరో 7 షో రూమ్ లను ప్రారంభించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. నేతన్నలు తయారు చేసే వస్త్రాలను కేవలం ఆప్కోలోనే కాకుండా అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ లోనూ విక్రయిస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు ఏర్పాటు చేస్తూ, నేతన్నలకు ఆర్థిక వృద్ధి కలిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, గుంటూరులో చేనేత బజార్లు ఏర్పాటు చేశామన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్ ను స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించి, చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు కులగణనను జరపాలి: పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ.నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** గత ముఖ్యమంత్రి జగన్, ఇప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబులు ఇద్దరూ కులగణన జరుపుతామన్న మాటను తప్పారని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. నేడు ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా శౌంరి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షర్మిల్ హాజరయ్యారు,.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ లో కూడా కులగణన చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీసీసీ డిమాండ్ చేస్తుంది అని షర్మిలా అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్, ఇప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబులు ఇద్దరూ కులగణన జరుపుతాం అని హామీ ఇచ్చారు. కానీ చేపట్టలేదు. కుల గణన జరిగితే బిసిలకు న్యాయం జరుగుతుంది. మన దేశ ప్రధాని మోడీ ఒక బిసి. బీసీ బిడ్డ ప్రధాని అవ్వడం మనకు గర్వకారణమే. ఆయన బీసీ అయ్యి ఉండి..ఆయన మాత్రమే గర్వంగా ఉన్నారు. బీసీలు మాత్రం గర్వంగా లేరు (బీసీ ప్రధాని ఫాయిదా కుచ్ నహీ). 2017 లో బీసీల కులగణన చేస్తాం అని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మళ్ళీ అధికారంలో వచ్చి మాట మార్చారు. కుల గణన కు బీజేపీ వ్యతిరేకం. బీజేపీ కి బీసీ ల పట్ల ప్రేమ లేదు. బీసీలు అంటే అట్టడుగున ఉన్న పేదవాళ్ళు. బీజేపీ అగ్రకుల పార్టీ. అదానీ, అంబానీ లకు, కార్పొరేట్ వాళ్లకు కొమ్ముగాసే పార్టీ. బీసీలు అంటే మోడీకి ఓట్లు వేసే



ఎచిలీపట్టణంలో ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా శౌంరి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రసంగిస్తున్న షర్మిల

యంత్రాల్లు అని ఆమె అన్నారు. రాష్ట్రంలో కూడా చంద్రబాబు కి ప్రేమ లేదు. బీసీల గురించి ఆలోచన చేసిన ఏకైక నాయకుడు వైఎస్ఆర్. వైఎస్ఆర్ హయాంలో బీసీ జాబితా 143 కి పెంచారు. బీసీలు అందరు బాగుపడాలని కోరుకున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పెట్టి బీసీ బిడ్డలను అగ్రస్థానం లో నిలబెట్టారు. స్కాలర్ షిప్ లు వైఎస్ఆర్ ఇచ్చారు. బీసీలు వైఎస్ఆర్ ను ఓన్ చేసుకున్నారు. ఆ రోజుల్లో నాకు గుర్తు ఉంది. బీసీ సంఘ నాయకుడు ఆర్ కృష్ణయ్య అల్టిమేటం ఇచ్చారు. బీసీల హక్కుల కోసం ఆమరణ దీక్షకు పిలుపు నిచ్చాడు. బీసీల మీద గౌరవం తో ఆర్. కృష్ణయ్య ఒక్క నిమిషం కూడా దీక్ష చేయించలేదు. దీక్ష చేస్తే బీసీలను అగౌరవ పరిచి నట్లు అనుకున్నాకె. కృష్ణయ్య పెట్టిన 17 డిమాండ్ లు ఒప్పుకున్నాడు. అసెంబ్లీ లో రిజర్వేషన్లు 50 శాతం పెంచాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. వైఎస్ఆర్ బీసీల మనిషి అయితే .. చంద్రబాబు బీసీల ద్రోహి. 10 సూత్రాలతో బీసీల మాస్టర్ ప్లాన్ అన్నారు. టీడీపీ బీసీ ల పార్టీ అన్నారు. 40 ఏళ్ల నుంచి టీడీపీ నీ మోసేది టీడీపీ అన్నారు. బీసీలకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తాం అన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అన్నారు.. మోసం చేశారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తా అన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం అన్నారు ఇప్పటివరకు బీసీల అభివృద్ధి కి ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ సూపర్ మోసం చేస్తున్నారు. వచ్చిన 5 నెలల్లో విద్యుత్ బిల్లులను 17 వేల కోట్లు జనాలపై మోపారు. ఇప్పటికే ఇల్లు గడవని స్థాయిలో చాలా కుటుంబాలు ఉన్నాయి. ఇప్పుడు 40 శాతం అదనంగా పడుతున్న బిల్లులు భారమే కదా. బీజేపీ సైతం రాష్ట్రానికి ఇచ్చేది గుండు సున్నా. ఇచ్చిన హామీలు అన్ని పక్కన పెట్టారు. హోదా లేదు.. నిధులు లేవు. కనీసం ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం పడకుండా నిధులు కూడా ఇవ్వలేదు. అయినా చంద్రబాబు పొత్తు పెట్టు కోవడం దారుణం. బీజేపీ కి గత 10 ఏళ్లుగా బాబు, జగన్ లు ఊడిగం చేస్తున్నారు.

## సామాన్యుడికి 'సంతోష'దర్శనం నిజమయ్యేనా?

### - అల్లంతదూరంలో జయవిజయుల వరకే పరిమితం! - స్వామి భక్తుడైన చైర్మన్ బిఆర్‌నాయుడు నిర్ణయాలు భక్తులకు ఆనందం కలిగించేనా..



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు లక్షమంది వరకు తిరుమలకు చేరుకుంటున్న భక్తులు.. ఉన్న పరిస్థితుల్లో సరాసరి 80వేలమందికి మాత్రమే ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించ గలుగుతున్నారు. అదీ ఆలయంలోపల జయవిజయుల వరకే (మహాలఘు దర్శనం) భక్తులను పరిమితం చేసి అల్లంతదూరం నుండే ఇష్టదైవం తిరుమలేశుని దివ్యమంగళ రూపాన్ని భక్తులు దర్శించుకోవాల్సి వస్తోంది. ఇక్కడా సామాన్యభక్తులను అటు టిటిడి సిబ్బంది ఇటు శ్రీవారిసేవకులు చేయిపట్టి లాగేస్తుండటం మరీ అసంతృప్తి కలిగిస్తోంది. ఆలయంలోపల దర్శన విధానాలను, భక్తులను అనుమతినిస్తున్న తీరును స్వామివారి ప్రియభక్తుడు,ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బిఆర్‌నాయుడు) అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అంతేగాక గతంలో సామాన్యభక్తుడిగా తిరుమలకు వచ్చి అధిక రద్దీ సమయంలో అఖిలాండం వద్దే కొబ్బరికాయ కొట్టి ఆలయానికి ఎదురుగా 'దణ్ణం'పెట్టుకుని వెళ్ళిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న అశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన స్వామివారి దర్శనం చేయించాలనేది ప్రస్తుత ధర్మకర్తలమండలి ఆలోచన. మరీ దర్శనాల సమయం కూడా కుదించి త్వరగా భక్తులకు వెంకన్న దర్శనం చేయించడంపై కూడా దృష్టి సారిస్తున్నారు.సామాన్యభక్తులకు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, సౌకర్యాలు మెరుగుపరచడం వంటివాటికి ప్రాధాన్యతనిచ్చే దిశగా ఛైర్మన్ నాయుడు ఆలోచనతో ముందుకు సాగనున్నారు. ఇదే విషయంగా ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజే (బుధవారం)టిటిడి ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించడం ఆయనకు భక్తుల పట్ల ఉన్న గౌరవం వెల్లడిస్తుంది. భక్తులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు నిర్దేశం చేయడం విశేషం. తొలిధర్మకర్తలమండలి సమావేశంలోనే కీలకమైన నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. దేవదేవుడు తిరుమలేశుని ఆలయ ప్రతిష్టను, పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడటంపై తొలిప్రాధాన్యతగా వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమకు ఏదేని కష్టం వచ్చినా...ఆపద కలిగినా వెంటనే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కడతారు. తమకు తోచిన రీతిలో మొక్కులు చెల్లించుకుంటామని వేడుకుంటారు.

ఆపదనుండి రక్షించి భక్తులకు ఊరటకలుగుతుంది. అంతటి మహిమాన్వితమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రతి భక్తుడు "ఆపద మొక్కులవాడ అనాథరక్షకా... వడ్డీకాసులవాడా గోవిందా"అంటూ రోడ్డుమార్గాన,కాలినడకన తిరుమల కొండకు చేరుకుంటున్నారు. ఈ సంఖ్య రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతోంది.



నిందితులను జైలుకు తరలిస్తున్న పోలీసులు

## వైఎస్సార్సీ కార్యకర్తల్ని అక్రమంగా నిర్బంధించారంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్లపై విచారణ

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** పీలో పదుల సంఖ్యలో వైసీపీ కార్యకర్తల్ని పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా కార్యకర్తల అక్రమ నిర్బంధంపై దాఖలైన 6 హెబియస్ కార్పస్ పిటిషన్లను విచారణకు స్వీకరించింది. నిర్బంధంలో ఉన్న సోషల్ మీడియా కార్యకర్తల హక్కులు, చట్టాన్ని అమలు చేసే చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు వేధింపులకు, భౌతిక దాడులకు గురి చేస్తున్నట్లు, ఆహారం కూడా పెట్టలేదంటూ కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రాష్ట్రంలో చట్టాన్ని అమలు చేసే పరిస్థితి ఉందా అని ప్రశ్నించింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలవడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ కేసులపై కోర్టు ఇవాళ మధ్యాహ్నం 2:15 గంటలకు విచారణను షెడ్యూల్ చేసింది. అలాగే విచారణకు కోర్టుకు హాజరు కావాలని అడ్వకేట్ జనరల్‌కు సమన్లు సోషల్ మీడియా కార్యకర్తలు జింకల రామాంజనేయులు, తిరుపతి లోకేశ్, మునగాల హరీశ్వర్ రెడ్డి, నక్కిన శ్యామ్, దంపతులు పెద్దిరెడ్డి సుధారాణి, వెంకటరెడ్డి, మహ్మద్ ఖాజాబాషా తదితరులపై కేసులతో సహా అదుపులోకి తీసుకున్న వారి కుటుంబ సభ్యులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. వీరు తమ కుటుంబ సభ్యుల్ని మూడు నుండి నాలుగు రోజుల వరకు కోర్టు ముందు హాజరు పరచకుండా ఉంచారని కోర్టుకు తెలిపారు.

## 5 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం!

### - నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలో ఇటీవల చోరికి పాల్పడిన పాత నేరస్థుడు బత్తుల లక్ష్మణరావును అరెస్టు చేసి నిందితుడి వద్ద సుమారు 5 లక్షల విలువ చేసే చోరీ సొత్తును రికవరీ చేశామని రూరల్ సిఐ చైతన్య కృష్ణ తెలిపారు. శుక్రవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ విలేఖరులతో మాట్లాడారు. ప్రజలు ఇళ్ల వదిలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్థుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు 5 లక్షలు విలువ చేసే 59 గ్రాముల బంగారం, 1189 గ్రాములు వెండిని ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసామని తెలిపారు. ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్సై కె.వీరబాబు, క్రైం పోలీసులు పాల్గొన్నారు.

## విఆర్ఓలకు ఇతర డిపార్ట్‌మెంట్ పనులు కేటాయించవద్దు: భూపతిరాజు విజ్ఞప్తి

**విజయవాడ, నవంబర్ 8, ప్రభాత'వార్త' :** గ్రామ రెవెన్యూ అధికారులకు ఇతర డిపార్ట్‌మెంట్ వర్కులు కేటాయించవద్దని ఇతర శాఖలకు సిసిఎల్ఏ, సిఐఆర్ నెం.ఆర్ఇవి02-34021/14/2022 -ఎస్ఇఆర్ ఐవి- ఎస్ఇసి ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 15వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులు ప్రతినెల 1వ తేదీ పెన్షన్ల పంపిణీ, రైసుమిల్లులు దగ్గర కస్టోడియన్ ఆఫీసర్లుగా, కొన్నిచోట్ల ఇసుక రీచ్‌ల వద్ద రాత్రులు పగళ్ళు డ్యూటీలు, మరోపక్క రెవెన్యూ వర్క్, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు, ఎఫ్ఎంసిలు, కోర్టు వాయిదాలు, ప్రస్తుతం నీటి సంఘంఎన్నికలకు సంబంధించిన ఓటర్‌లిస్టుల తయారీ, మరోపక్క రీసర్వే రెవెన్యూ గ్రామసభలు, నీటితీరువా వసూలు పనులు చేస్తున్నారని, కొన్ని జిల్లాలో జమాబంది రికార్డులు తయారీ చేయాలనే ఒత్తిడి చేస్తున్నారని, మరోపక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, జనరల్ ఓటర్‌లిస్టు డోర్‌టు డోర్ సర్వే, శని, ఆదివారం సెలవు రోజుల్లో స్పెషల్ క్యాంపెన్‌డేస్, బిఎల్ఓ విధులు, రైతుల మ్యూటేషన్స్ ఇలా ఇప్పటికే గ్రామస్థాయిలో వివిధ రకాల రెవెన్యూ విధులు నిర్వహిస్తూ పనిభారం మోస్తు సతమతమవుతుంటే, ఇపుడు సచివాలయంలో హౌస్‌హోల్డ్ కి సంబంధించి ప్రతి హౌస్‌కి వెళ్ళి జియో ట్యాగ్ చేయాలని డ్యూటీలు వేస్తున్నారని, వెంటనే హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ విధులు నుండి విఆర్‌ఓలను తొలగించాలని డిమాండ్ చేశారు.

ఇలా ప్రతి విషయంలో రెవెన్యూ కి సంబంధం లేని విధుల్లో కూడా విఆర్‌ఓలను భాగస్వాములు చేస్తున్నారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పంచాయితీకి సంబంధించి ఇతరత్రా విధులు, మున్సిపాలిటీల్లో హౌస్‌టాక్స్‌లు వసూలు చేయాలని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాలను క్రిందిస్థాయిలో అమలు చేయాలని, ఇతర డిపార్ట్‌మెంట్ వర్కుల నుండి విఆర్‌ఓలను తొలగించాలని అన్నిడిపార్ట్‌మెంట్లకు స్పష్టమైన ఆదేశాలు అన్ని జిల్లాల కలెక్టర్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామరెవెన్యూ అధికారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజురవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు.

## మహిళా భక్తులకు దుర్గమ్మగాజులు పంపిణీ



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 8, ప్రభాత'వార్త' :** పవిత్ర కార్తీకమాసంలో దుర్గమ్మవారికి నిర్వహించిన గాజుల అలంకారం చేసిన గాజులను మహిళా భక్తులకు ఇఓ కెఎస్ రామారావు పంపిణీ చేశారు. ఈ గాజులతో పాటు ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత పురాణపండ శ్రీనివాస్ రచించిన సౌభాగ్య స్తోత్ర పుస్తక ప్రసాదాన్ని శుక్రవారం పంపిణీ చేశారు.

**- నిత్యాన్నదానానికి రు.1లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన కె రామకృష్ణ శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సన్నిధిలో సంకీర్తనార్చన:** దుర్గమ్మ ఆలయంలో విజయవాడకు చెందిన అన్నమయ్య సంకీర్తన గాన ప్రచార భక్తబృందం ఆచార్యులు చావాలి కృష్ణమోహన్ అందించిన సంకీర్తనార్చన అలరించింది. సంగీత సామ్రాజ్య సంచారిణి, పంచాశత్ పీఠరూపిణి, మామవ సదా జనని, అంబాశరణం, హిమగిరి తనయే, వినరోభాగ్యము విష్ణుకథ, బ్రహ్మకడిగిన పాదము, రామకోదండ రామ, అమ్మమ్మ ఏమమ్మ, అలరులు కురియగ అంటూ అన్నమయ్య కీర్తనలను హృద్యంగా ఆలపించి భక్తుల మన్ననలందుకున్నారు. కార్యక్రమం అనంతరం ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు ఆయనకు దుర్గమ్మ వారి చిత్రపటం, ప్రసాదాలను ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు.

**- వేదోక్తంగా శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శుక్రవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.



## అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ పదవికి రాజీనామా చేయాలి: వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో త్వరలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. వీటికి హాజరయ్యేది లేదని వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ఎమ్మెల్యేలు ఇప్పటికే తేల్చిచెప్పేశారు. దీనిపై ఇవాళ అనూహ్యంగా పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. మిగతా అంశాలన్నీ వదిలిపెట్టి కేవలం అన్నను టార్గెట్ చేసేలా సంచలన డిమాండ్ తెరపైకి తెచ్చారు.అంతగా శాసనసభలోకి అడుగుపెట్టడం భయమైతే పదవేందుకున్నారు. అసెంబ్లీకి వెళ్లకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేయాలని జగన్ ను షర్మిల కోరారు. అసెంబ్లీకి వెళ్ళి ప్రశ్నించలేని మాజీ సీఎం జగన్ బయట ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నించేదిమిటన్నారు.సామాజిక మాధ్యమాల్లో కుటుంబసభ్యులను దుర్మార్గం చిత్రీకరించి నీచ సంస్కృతి వైకాంగ్రెస్‌దన్నారు.తన పట్ల సామాజిక మాధ్యమాల్లో అత్యంత నీచంగా ట్రోలింగ్స్ వచ్చాయన్నారు. జగన్ పార్టీ దుర్మార్గాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుడు అరెస్ట్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త:** 21 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న యువకుడిని ప్రత్తిపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ బి.సూర్య అప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం.. నల్గొండ జిల్లా సూర్యపేట మండలం గ్రామానికి చెందిన కోలా మణికంఠ అలియాస్ మణిదీప్ గంజాయికి బానిస అయ్యాడు. గంజాయి త్రాగుతూ మిగిలిన గంజాయిని అక్రమ రవాణా చేస్తూ ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముద్దాయి ఈ గంజాయిని ఒడిస్సా అటవీ ప్రాంతం నుండి తెచ్చి హైదరాబాద్‌కు తరలిస్తూ శుక్రవారం జాతీయ రహదారి రాచపల్లి జంక్షన్ వద్ద గంజాయితో ఉండగా అదుపులో తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపినట్లు ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం తెలియజేశారు.

## వరకట్న వేధింపుల కేసులో నలుగురికి జైలు శిక్ష

**నగరి, నవంబరు 8 ప్రభాతవార్త:** వరకట్నం తేవాలని వేధించిన కేసులో నలుగురికిస్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో శిక్ష పడింది. సీఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు నాగలాపురం మండలం వెల్లూరు దళితవాడకు చెందిన బద్రి నింద్ర మండలం ఆరూరు వడ్డిండ్లు చెందిన గ్రేసిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వివాహానంతరం అతనితో పాటు అతని తల్లిదండ్రులు వరకట్నం కోసం గ్రేసిని వేధించడం ప్రారంభించారు. దీంతో గ్రేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు కోర్టులో హాజరు పరచగా ఏపీపీ రమాశాంతి వాదనలు విన్న జడ్జి గోపాలకృష్ణ నిందితులైన పి.బద్రి తల్లిదండ్రులు ఆర్.పురుషోత్తం, అంజలి, అక్క ఎస్.సంగీలకు రెండున్నరేళ్ళ జైలు శిక్ష రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు. కోర్టు పీసీ చిరంజీవి వారిని జైలుకు తరలించారు.

9-11Pg5exN.qxd:9-11Pg5exN.qxd 1/1/02 6:49 AM Page 1



# ఇంకా వెలువడని రెండు రాష్ట్రాల ఫలితాలు

## అరిజోనా, నెవడా ఫలితాలతో ఆధిక్యతలు మారే అవకాశం

**వాషింగ్టన్, నవంబరు 8:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రెండు రాష్ట్రాలు తప్ప అన్నింటి ఫలితాలు తెలిశాయి. ఆరిజోనా, నెవడాలో మాత్రం ఇంకా తుది ప్రకటన వెలువడలేదు. ఇక్కడ కూడా ట్రంప్ స్పష్టమైన ఆధిక్యం చాటుకొన్నా ఇంకా చిక్కుముడి మాత్రం వీడటం లేదు. నెవడాలో ఆరు ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఇక్కడ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత రిపబ్లికన్ల గాలి వీస్తోంది. ఆరిజోనాలో 11 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఇది గత రెండు ఎన్నికల్లో విభిన్న ఫలితాలను ఇచ్చింది. నెవడాలో 94 శాతం ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వీటిల్లో 51 శాతం రిపబ్లికన్లకు వచ్చాయి. ఇక కమలా హారిస్‌కు ఇక్కడ 47.2శాతం ఓట్లు లభించాయి. ఆరిజోనాలో 70 శాతం లెక్కించగా ట్రంప్‌నకు 52.3, కమలకు 46.8 శాతం ఓట్లు వచ్చాయి.

**కౌంటింగ్‌లో జాప్యం ఎందుకు?:** ఇక్కడ ఫలితాలు వెలువడేందుకు ఇంకా మరికొన్ని రోజులు





పట్టొచ్చని అమెరికా మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆరిజోనాలో చాలామంది మెయిల్ బ్యాలట్ ద్వారా ఓట్లు వేశారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. వీటి కౌంటింగ్‌కు ఎంత లేదన్నా 10 నుంచి 13 రోజుల సమయం పడుతుందని అధికారులు చెప్పారు. 2020లో ఇక్కడ 90శాతం ఓటర్లు ముందుగానే మెయిల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొన్నారు.

దీంతో తమకు అందిన వెంటనే అధికారులు వాటిని లెక్కించినా ఫలితాలు మాత్రం పోలింగ్ సమయం ముగిసిన గంట తర్వాత వరకు వెల్లడించలేదు. ఇక ఓటింగ్ రోజు వచ్చిన వాటిని వెంటనే లెక్కించడానికి వీల్లేదు. పోలింగ్ ముగిసేవరకు ఆగాల్సిందే.

ఇక నెవడా విషయానికి వస్తే ఇక్కడ పోస్టల్ బ్యాలట్లు కౌంటింగ్ కేంద్రాలకు చేరడానికి కనీసం ఈ నెల 9 వరకు సమయం పడుతుంది. దీనికి తోడు ఓటర్లు పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ నెల 12 వరకు తుది గడువు ఉందని టైమ్స్ పత్రిక పేర్కొంది. ఇక్కడ కౌంటింగ్ ప్రక్రియ కూడా చాలా నెమ్మదిగా జరుగుతుంది. 2020లో ఎన్నికలు పూర్తయిన ఐదు రోజుల తర్వాత కానీ ఫలితాలను వెల్లడించలేదు. ఇక్కడ మెయిల్ బ్యాలెట్లను 12వ తేదీ కంటే ముందు లెక్కించడానికి కౌంటీలకు అనుమతి ఉంది.

అమెరికా ఎన్నికల్లో విజయం సాధించడానికి 270 ఓట్లు అవసరం. ట్రంప్ ఇప్పటికే 295 సాధించారు. కమల పక్షాన 226 ఓట్లు వచ్చాయి. దీంతో ట్రంప్ విజేతగా ఇప్పటికే అమెరికా మీడియా ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో ఫలితాలు కేవలం ఆధిక్యం మాత్రమే మార్చగలవు. అంతేకానీ తుది ఫలితాన్ని ప్రభావితం చేయలేవు.



భారత్ మాకు సహజ భాగస్వామి..

# గొప్ప దేశం

## మరోసారి రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు

**మాస్కో, నవంబరు 8:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి ప్రశంసలు కురిపించారు. తమ దేశానికి భారత్ సహజ భాగస్వామి అని పేర్కొన్నారు. భారత్-రష్యాల మధ్య సంబంధాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు సోచిలోని వాల్డాయిలో జరిగిన విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించినట్లు అక్కడి అధికారిక వార్తా సంస్థలు వెల్లడించాయి. 'భారత్ ఓ గొప్ప దేశం. ఆ దేశంతో మా సంబంధాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం. పెద్ద ఆర్థిక వ్యవస్థలతో ఆర్థికవృద్ధిలో అగ్రగామిగా ఉంది. యేడానికి 7.4 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తుంది. మా సంబంధాలు ఎక్కడ, ఎంత వేగంతా అభివృద్ధి చెందుతాయనేది నేటి వాస్తవాలపై ఆధారపడి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలతో అత్యంత వేగంగా వృద్ధి చెందడంతోపాటు ప్రాచీన సంస్కృతికి నిలయమైన భారత్‌కు ప్రపంచంలోని అగ్రరాజ్యాల జాబితాలో చేర్చడానికి అర్హత ఉంది. భద్రత, రక్షణరంగాలలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయి. యేడాదికి ఇరుదేశాల మధ్య వాణిజ్యం 60 బిలియన్ డాలర్లుగాఉంది' అని పుతిన్ పేర్కొన్నారు. ఇక, ఇరు దేశాల మధ్య ఉమ్మడి సహకారానికి బ్రహ్మోస్‌ను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది భారత్-రష్యాల మధ్య విశ్వాసానికి, భవిష్యత్తులో భాగస్వామ్యానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి కరెన్సీని సృష్టించే లక్ష్యాలు లేవని వెల్లడించారు. ఈ సందర్భంగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఆవిర్భవించడంలో సోవియట్ యూనియన్ పాత్రను పుతిన్ గుర్తు చేసుకున్నారు. ఇటీవల రష్యాలోని కజన్ వేదికగా జరిగిన 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని మోడీ పాల్గొన్న విషయం విదితమే. ఆ సమయంలో భారత ఆర్థికవృద్ధి విజయవంతంగా ముందుకెళ్తుందంటూ ప్రశంసించారు.

# విదేశాల్లో ఉన్న భారత్ దౌత్యవేత్తలకు సీక్రెట్ మెమో

## అది నకిలీదని తేల్చిన విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఖలిస్థానీ సానుభూతి పరుడు నిజ్జర్ హత్య అంశంలో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారత దౌత్యవేత్తలకు కేంద్ర ప్రభుత్వం సీక్రెట్‌గా ఓ మెమో ఇచ్చారన్నది దాని సారాంశం. దీనిపై విదేశాంగశాఖ స్పందించింది. వైరల్ అవుతున్న ఆ మెమో నకిలీదని వెల్లడించింది. భారత విదేశాంగ పేరుతో ఇటీవల నెట్టింట ఓ మెమో చక్కర్లు కొడుతోంది. 2023 ఏప్రిల్ తేదీతో ఉన్న ఆ మెమోను మాజీ విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వత్రా జారీ చేసినట్లుగా ఉంది. కెనడాలోని ఖలిస్తానీ వేర్పాటువాదులను అడ్డుకునేందుకు భారతీయ మూలాలున్న గ్రూప్‌లతో ఓ బలమైన దళాన్ని ఏర్పాటు చేయాలని భారత దౌత్యవేత్తలను ఆదేశించినట్లు అందులో ఉంది. దీంతో ఇది కాస్త వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. అది నకిలీది. అలాంటి మెమో ఏదీ కేంద్ర ప్రభుత్వం జారీ చేయలేదు అని విదేశీ వ్యవహారాలకు చెందిన ఎక్స్‌టర్నల్ పబ్లిసిటీ అండ్ పబ్లిక్ డిప్లొమసీ విభాగం వెల్లడించింది. భారత దౌత్యవేత్తలకు హింసాత్మక నేరాలకు అంటగడుతూ తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపింది.

అయితే భారత్, కెనడా మధ్య దౌత్య పరమైన ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ ఈ మెమో వార్తలు చర్చనీయాంశమయ్యాయి. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సం బంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అను మానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవల బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయంపై ఖలిస్తానీ సానుభూతి పరులు దాడి చేయగా భారత్ తీవ్రంగా ఖండించింది.

బీహార్‌లో ఛాత్ పూజ..

## చెరువులో పడవ బోల్తా: ఇద్దరు యువకులు మృతి

**పాట్నా, నవంబరు 8:** ఛత్ పూజ సందర్భంగా కొందరు యువకులు చెరువులోకి పడవలో వెళ్లారు. అయితే ఎక్కువ మంది యువకులు ఉండటంతో ఆ పడవ బోల్తా పడింది. దాంతో ఇద్దరు యువకులు ఆ చెరువులో మునిగి మరణించారు. మరో యువకుడు గల్లంతయ్యాడు. బీహార్‌లోని ఛాప్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఛత్ పూజ చివరిరోజు కావడంతో శుక్రవారం ఉదయం పది మందికిపైగా యువకులు బోటులో చెరువులోకి వెళ్లారు. అయితే ఓవర్‌లోడ్ కారణంగా ఆ పడవ మునిగిపోయింది. ఎనిమిదిమంది యువకులను స్థానికులు రక్షించారు. కాగా, పంచబింద గ్రామానికి చెందిన బిట్టు కుమార్ (20), సూరజ్‌కుమార్ (18) ఆ చెరువులో మునిగిపోయారు. స్థానికులు వారిని బయటకు తీసుకురాగా అప్పటికే మరణించారు. గల్లంతయైన యువకుడి కోసం ఆ చెరువులో గాలిస్తున్నారు. మరోవైపు ఒక్కొక్కరి నుంచి రూ.



30 వసూలు చేసి పడవలో ఎక్కువ మందిని ఎక్కించిన వ్యక్తి ఈ ప్రమాదం తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సమాచారం తెలిసిన తర్వాత చాలా ఆలస్యంగా పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో ఇద్దరు యువకుల ప్రాణాలను కాపాడలేకపోవడంపై గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# వయనాడ్‌లో ఫుడ్‌కిట్స్ స్వాధీనం






**వయనాడ్, నవంబరు 8:** వాయనాడు ఉపఎన్నికల్లో తాయిలాల పంపకాన్ని ఎన్నికల సంఘం అడ్డుకుంది. ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీచేసేందుకుగాను ఫుడ్‌కిట్‌లు సిద్ధంచేసారు. కాంగ్రెస్ పార్టీ నాయకులఫోటోలతో ఉన్న ఈ ఫుడ్‌కిట్లు వాయనాడులో పంపిణీకి సిద్ధంచేసారు. రానున్న ఉప ఎన్నికల కోసం ఈ కిట్లను సిద్ధంచేసినట్లు ఎన్నికల అధికారులు సందేహం వ్యక్తంచేసారు. ఇది కేవలం వరదసాయం కోసం సిద్ధంచేసిన సామగ్రి అని కాంగ్రెస్ ఫార్టీ తన పంపిణీని సమర్థించుకుంటున్నదని ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోసున్నాయి. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ 30 ఫుట్‌కిట్లను స్వాధీనంచేసుకుంది. వీటిని వాయనాడులో పంపిణీచేసేందుకు సిద్ధంచేసారని తేలింది. అయితేప్రముఖ కాంగ్రెస్ నాయకుల ఫోటోలు ఈ ఫుట్‌కిట్లపై ఉన్నాయి. వాటిపై రాహుల్, ప్రియాంకల ఫోటోలను కూడా ముద్రించారు. కాంగ్రెస్ నేత ఎ శశికుమార్‌కు చెందిన రైస్‌మిల్లుల్లో వీటిని భద్రపరిచారని అధికారులు గుర్తించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లోని నివాసితులకు వీటిని పంపిణీచేస్తామని కాంగ్రెస్ నేతలు చెపుతున్నారు. మెప్పాడి, ముండాకై, చూరల్‌మల ప్రాంతాల్లో పంపిణీకోసం సిద్ధంచేసారు. కల్పెట్ట ఎమ్మెల్యే కెపిసిసి చీఫ్ టి.సిద్దిక్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా మేం వరద సాయం అందిస్తున్నామని, ఎన్నికల కోడ్ రావడంతో వాటిని నిలిపివేసామని, అలాంటివే కర్ణాటక కాంగ్రెస్, వాయనాడు కాంగ్రెస్‌లు బ్రాండింగ్‌తో కూడా పంపిణీచేసామని వీటిలో బియ్యం, టీపొండి, చక్కెర వంటివి మాత్రమే ఉన్నాయని, ఎన్నికల తర్వాత వీటిని పంపిణీచేసేందుకు నిర్ణయించామని చెప్పారు. ఒక్క కిట్ అయినా ఎన్నికల సందర్భంగా పంపిణీచేసినట్లు వామపక్షాలు రుజువుచేయాలని ఆయన పట్టుబట్టారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లోనే వీటిలో కొన్ని పంపిణీచేసామని కోడ్‌కారణంగా నిలిపివేసామన్నారు. వీటిని ఎన్నికలు ముగిసిన తర్వాత పంపిణీచేస్తామని, పంపిణీ నిలిపి వేసి వాటన్నింటినీ మళ్లీ పంపిణీచేస్తామని అంతవరకూ వాటిని రైస్‌మిల్లుల్లో భద్రపరిచినట్లు చెప్పారు. సిపిఎం నేతలు మాత్రం వీటిని ప్రియాంక గాంధీకి ఓటువేయాలంటూ కాంగ్రెస్ నాయకులు వాయనాడులో పంపిణీచేస్తున్నారని ఆరోపించారు. ఇపుడు ఈ ఫుడ్‌కిట్ల స్వాధీనం సంఘటన వాయనాడులో ఉద్రిక్తతలు పెంచింది. మెప్పాడిలో ప్రత్యర్థులు కూడా పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. సిపిఎం, కాంగ్రెస్ పరస్పర వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించారు. ఎన్నికల అధికారులు మాత్రం కిట్లను స్థానిక అధికారులకు అందచేసారు. ఎన్నికల సంఘం వాటిపై చర్యలను మాత్రం ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచింది.

# మణిపూర్‌లో మిలిటెంట్ల దాడి

## ఆరు ఇళ్లు దగ్ధం..గ్రామం వదిలి వెళ్లిన ప్రజలు



**ఇంఫాల్, నవంబరు 8:** సాయుధ మిలిటెంట్లు గిరిజన గ్రామాలపై దాడులకు దిగడంతో కనీసం ఆరు ఇళ్లు ధ్వంసం కాగా కుటుంబీకులందరూ తీవ్ర గాయాలపాలయ్యారు. మణిపూర్‌లోని జాతులవైరం రానురాను తీవ్రతరం అవుతున్నదే కానీ తగ్గేపరిస్థితులు కనిపించడంలేదని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఒక గ్రూపు మిలిటెంట్లు దూసుకువచ్చి ఇళ్లను దగ్ధంచేసారని తేలింది. మిలిటెంట్ల ఆరాచకంతో అనేక మంది గ్రామస్తులు ఇప్పటికే గ్రామాన్ని వీడి వెళ్లిపోయారని తేలింది. తర్వాత మిలిటెంట్లు గ్రామంలో విచ్చలవిడిగా రెచ్చిపోయారు. ఆరుఇళ్లను దగ్ధంచేసారనిఅధికారులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నదన్నారు. కుకిజో సంఘాలు ఈ దాడుల్లో గ్రామంలోని ఒక మహిళను హత్యచేసారని ఆరోపిస్తే జిల్లా పోలీసులు మాత్రం ధృవీకరించడంలేదు. గత ఏడాది మేనెలలో ప్రజ్వరిల్లిన జాతులవైరం ఇప్పటికీ మండుతూనే ఉంది. సుమారు 200 మందికిపైగా చనిపోగా వేలాదిమంది గ్రామాలను వదిలి వెళ్లిపోతున్నారు. గత ఏడాది మే 3వ తేదీ గిరిజన సాలిడారిటీ మార్చి నిర్వహించిన రోజునుంచి జాతుల వైరం రగలిలిపోయింది. మైయిటీ కులస్తులకు ఎస్టీ హోదా కల్పించడానికి వ్యతిరేకంగా జరిగిన ఈ ర్యాలీ జరిగినప్పటినుంచి హింస చెలరేగింది. మణిపూర్‌లోని మైయిటీ తెగ జనాభా 53శాతంగా ఉంది. ఇంపాల్ లోయలో ఎక్కువ మంది ఉంటారు. ఇక నాగాలు, కుకీలు 40 శాతంగా ఉన్నారు. వీరంతా కొండప్రాంత జిల్లాల్లోనే ఉంటారు. జాతులవైరం తగ్గించేందుకు సాయుధ దళాలు అక్కడే మకాం వేసినప్పటికీ సాయుధ మిలిటెంట్లు ఇప్పటికీ అడపా దడపా రెచ్చిపోతున్నారు. ఇళ్లను తగులబెట్టడం, గ్రామాలపై సామూహిక దాడులకు పాల్పడటం వంటివి చేస్తుండటంతో మణిపూర్ మొత్తం ఇపుడు అల్లకల్లోలంగా మారిపోయింది.



# హిమాచల్‌ప్రదేశ్ రాజకీయాల్లో సమోసా వివాదం

## స్పందించిన సిఎం

**సిమ్లా, నవంబరు 8:** హిమాచల్‌ప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు సమోసా పేరు బాగా వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకు ఇది కారణమైంది. దీంతో ఈ వివాదంపై స్వయంగా సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు స్పందించాల్సిన పరిస్థితి తలెత్తింది. అక్టోబర్ 21న ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సిఐడి కార్యాలయానికి వెళ్లారు. అక్కడ జరిగిన కార్యక్రమం కోసం ప్రముఖ హోటల్ నుంచి సమోసాలు తెప్పించారని, అయితే వాటిని సెక్యూరిటీ స్టాఫ్ ఆరగించారని వార్తలు వచ్చాయి. సిఎం వద్దకు చేరాల్సిన అవి ఎవరి వల్లో మధ్యలో మిస్ అయ్యాయో గుర్తించేందుకు సిఐడి విచారణకు ఆదేశించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నారు. దాంతో ప్రతిపక్ష బిజెపి నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి.

ఇదంతా హాస్యాస్పదమైన వ్యవహారమని దుయ్యబట్టింది. వాటిని ఇతరులు తింటే ఏమవుతుందని ప్రశ్నించింది. సిఎం తినాల్సిన సమోసాలను తీసుకెళ్లిందెవరు? సిఐడి తేల్చనుంది? అని బిజెపి నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

ఈ వ్యవహారం రాజకీయంగా దుమారం రేపుతుండటంతో సుఖు స్పందిం చారు. అసలు అలాంటిది ఏమీ లేదు. సిఐడి విచారణ జరుపుతున్న అంశం వేరు. మీరు మాత్రం సమోసా ప్రచారం నడుపుతున్నారు అని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క సిఐడి కూడా స్పందించింది. ఇదంతా సిఐడి అంతర్గత వ్యవహారం. దీనిని రాజకీం చేయొద్దు. ముఖ్యమంత్రి సమోసాలు తినరు. మేం ఎవరికీ నోటీసులు ఇవ్వలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలని ఆదేశించాం. ఈ విషయంతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ సమాచారం ఎలా లీక్ అయిందో తెలుసు కుంటాం అని సిఐడి డిజి సంజీవ్ రంజన్ మీడియాతో మాట్లాడారు.

# మహిళల దుస్తుల కొలతలు పురుషులు తీసుకోవద్దు

## యుపి మహిళా కమిషన్

**లక్నో, నవంబరు 8:** పురుషుల దురుద్దేశాలను నిరోధించడంతో పాటు 'బ్యాడ్‌టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని పేర్కొంది. అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయి. అలాంటి వాటి నుంచి మహిళలను రక్షించేందుకు ఈ ప్రతిపాదనలు చేశాం అని హిమానీ అగర్వాల్ వెల్లడించారు.



అమ్మాయిల దుస్తుల కొలతలు మహిళలు మాత్రమే తీసుకోవాలి. ఈ ప్రాంతాల్లో సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇక సెలూన్‌లలో మహిళా కస్టమర్లకు అమ్మాయిలే సేవలందించాలి. జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలను మహిళా ట్రైనర్లే ఉండాలి. అలాంటి జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలి. స్కూల్ బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలి. డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం తాము ప్రతిపాదనలు మాత్రమే చేశామని, త్వరలోనే వీటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు చట్టం తీసుకొచ్చేలా యుపి ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు.

# అలీగఢ్ యూనివర్సిటీని మైనారిటీ విద్యాసంస్థగా పరిగణించలేం



## కీలక తీర్పు వెల్లడించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హోదా విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దీనిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తాజాగా ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే దీనికి మైనారిటీ హోదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ పిటిషన్లను కొత్త బెంచ్‌కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు 4.3 మెజారిటీతో తీర్పు వెలువరించింది. 1967లో అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో భాగంగా అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని కేంద్ర వర్సిటీగా పేర్కొంటూ అప్పటి అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. అందువల్ల దాన్ని మైనారిటీ విద్యాసంస్థగా పరిగణించలేమని నాడు వెల్లడించింది. కానీ, 1981లో ఎఎంయూ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించడంతో ఈ విద్యాసంస్థకు మళ్లీ మైనారిటీ హోదా లభించింది. అయితే, ఈ చట్ట సవరణను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం ఎఎంయుకు మైనారిటీ హోదా కల్పించే 1981 చట్టనిబంధనను కొట్టివేస్తూ 2006 జనవరిలో తీర్పు వెలువరించింది. అనంతరం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం 1967 నాటి అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును తోసి పుచ్చింది. అదే సమయంలో 2006 నాటి అలహాబాద్ హైకోర్టు తీర్పు చెల్లుబాటుపై నిర్ణయంతీసుకునేందుకు కొత్త బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. 1875లో మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీగా ఈ విద్యాసంస్థ ప్రారంభమైంది. ఆ తర్వాత 1920లో యూనిర్సిటీగా మార్చారు.

# పదివేలమంది సర్పంచ్‌లతో ఒకేవేదికపై ప్రమాణ స్వీకారం

**చండీఘర్, నవంబరు 8:** పంజాబ్‌చరిత్రలోనే ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సరికొత్త నిర్ణయాన్ని అమలుచేసారు. కొత్తగా రాష్ట్రంలో ఎన్నికైన పదివేల మంది సర్పంచ్‌లచేత ప్రమాణ స్వీకారంచేయించాలని నిర్ణయించారు. లూథియానాలోని ధనన్‌సు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామంలోజరిగే కార్యక్రమంలోనే ఈ ప్రమాణస్వీకారాలు నిర్వహించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌కూడా హాజరయ్యారు. ఇటీవల రాష్ట్రంలో 23 జిల్లాల్లో జరిగినపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 13,147 మంది సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. వారిలో 10,031 మంది సర్పంచ్‌లు 19 జిల్లాలనుంచి ఎన్నికైనవారు ప్రమాణ స్వీకారాలుచేసారు. మిగిలిన నాలుగు జిల్లాలు ముక్తసర్ సాహిబ్, హోషియార్‌పూర్, బర్నాలా, గురుదాస్‌పూర్‌గ్రామాలకు సంబంధించి ప్రమాణ స్వీకారాలు చేయాల్సి ఉంది. 23 జిల్లాలనుంచి ఎన్నికైన మొత్తం 81,808 మంది వార్డుసభ్యులకు కూడా ఇదే కార్యక్రమాన్ని అన్వయింపచేసారు. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయినుంచి పటిష్టంచేసేందుకు ఇలాంటి చర్యలు ప్రాణం పోసాయని ఆప్ నేతలు పేర్కొంటున్నారు. పంచాయతీలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలని భావించే ఆప్ తొలిసారి ఈ పవిత్ర కార్యక్రమం చేపట్టిందని సిఎం మాన్ అన్నారు. గ్రామపంచాయతీలకు అత్యంతభద్రత మధ్య పోలింగ్ నిర్వహించారు. గతనెల 15వ తేదీ జరిగిన పోలింగ్‌లో 77శాతం పోల్ అయింది. రాష్ట్రంలో 1.33 కోట్లమంది ఓటర్లు ఉంటే వారిలో 70.51 లక్షలమంది పురుషులు, 63.46 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు వాడకూడదని అభ్యర్థులకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. విధానసభలో కూడా ఈ బిల్లును ఆమోదించి చట్టరూపంలోకి తెచ్చారు.



# బిజెపి ఎంపి తేజస్వి సూర్యపై కేసు నమోదు

**బెంగళూరు, నవంబరు 8:** బిజెపి ఎంపి తేజస్వి సూర్యపై పోలీసు కేసు నమోదయింది. వక్ఫ్ భూముల సమస్యతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుండటం వల్ల ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం కర్ణాటకలోని హావేరి జిల్లాలకు చెందిన రైతు రుద్రప్ప చన్నప్ప బాలికై తన భూమిని వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, మంత్రి జమీర్ అహ్మద్ చర్యల వల్ల రైతులు కుంగిపోతున్నారని ఎంపి సూర్య ఇటీవల సోషల్‌మీడియా వేదికగా ఆరోపించారు. అయితే 2022 జనవరిలో రైతు రుద్రప్ప పంట నష్టం, రుణ భారం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని, భూ సమస్యల వల్ల కాదని హావేరీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్పష్టం చేశారు. రైతు ఆత్మహత్యను వక్ఫ్ భూములకు ముడిపెడుతూ పోస్టు పెట్టి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలతో ఎంపితో పాటు రెండు కన్నడ పత్రికల ఎడిటర్‌లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వక్ఫ్ నోటీసులకు వ్యతిరేకంగా హావేరీలో రైతులు నిరసన తెలియచేస్తున్నారని, ఈ ఘటనతో రైతు రుద్రప్ప మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నారని వార్తాపత్రికలు పేర్కొన్నాయి. కాగా ఆ పోస్టును ప్రస్తుతం సూర్య డిలీట్ చేశారు. కర్ణాటక అంతటా వక్ఫ్ భూముల సమస్యలపై ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంపి తేజస్వి సూర్య, జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ ఆందోళన చేపడుతున్న రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. వక్ఫ్ ఆస్తులపై నిజనిర్ధారణ నివేదికను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అందచేస్తామని పాల్ ప్రకటించారు. ఇదిలా ఉండగా రైతులకు కొత్త వక్ఫ్ నోటీసులుజారీని నిలిపివేయాలని, ఇప్పటికే ఉన్న నోటీసులను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులను ఆదేశించారు.



# రెండోరోజూ అసెంబ్లీలో అదేతీరు..



**శ్రీనగర్, నవంబరు 8:** జమ్ముకాశ్మీర్ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం మళ్లీ అదే ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రానికి ప్రత్యేకప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ అసెంబ్లీలోచేసిన తీర్మానంపై బిజెపినుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. ఈ క్రమంలోప్రాంతీయ పార్టీలు బిజెపి అనుసరిస్తున్న భిన్నవైఖరి సభలో గందరగోళానికి దారి తీసింది. దాంతో అరుపులు తోపులాటలు, వాకౌట్లతో కార్యకలాపాలు స్తంభించాయి. అసెంబ్లీలోప్రతిపక్ష నేత సునీల్‌శర్మ మాట్లాడుతుండగా బారాముల్లా ఎంపి ఇంజినీర్ రషీద్ సోదరుడు అవామీ ఇత్తేహాద్‌పార్టీ ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ స్పీకర్ ఎల్‌వద్దకు దూసుకొచ్చి అధికరణం పునరుద్ధరించాలని బ్యానర్ ప్రదర్శించారు. దాంతో బిజెపి నేతలు జోక్యం చేసుకున్నారు. ఆబ్యానర్‌ను లాగి చించివేయడంతో తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. ఖుర్షీద్ తోపాటు బిజెపి ఎమ్మెల్యేలను మార్షల్స్ బయటకు పంపివేసారు. తమ నేతలను మార్షల్స్‌తో బయటకు పంపించడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్‌చేసింది. ఈ పరిణామాల మధ్య సభ 15 నిమిషాలు వాయిదాపడింది. ఆ తర్వాత కూడా సభలో నిరసనలు కొనసాగాయి. అధికరణాలు 370, 35ఎలను పునరుద్ధరించాలంటూ ఓమర్ అబ్దుల్లానేతృత్వంలోని ప్రభుత్వం తీసుకువచ్చిన తీర్మానాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాన్ని ఉపసంహరించుకోవాలని చేస్తున్న డిమాండ్‌ను స్పీకర్ తోసిపుచ్చారు.

# విశాఖ నా సొంతూరు..

**బుట్ట బొమ్మ సాంగ్ నా జీవితంలో మర్చిపోలేను..**

**నేను అభిమానించే నటుడు అల్లు అర్జున్.. ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్**

**బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ పాట ద్వారా ఎందరో అభిమానులు సంపాదించుకున్న ప్రముఖ సింగర్ అర్మాన్ మాలిక్ శ్రేయస్ లైవ్**




విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

అర్మాన్ మాలిక్ మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహిస్తున్న షో లో విశాఖలో పాల్గొనడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్.. ఎంవిపి గాదిరాజు ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడారు... రేపు సాయంత్రం 6 గంటలకు రిషికొండ లోని హొటల్ రెడిసన్ బ్లూ లో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు సుమారు ఇప్పటివరకు 350 పైగా హిందీ తెలుగు తమిళ్ బెంగాలీ కన్నడ భాషలో సూపర్ హిట్ సాంగ్స్ పాడినట్లు తెలిపారు .. బుట్ట బొమ్మ సాంగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని అల్లు అర్జున్ నటన దానికి ఎంత ఇష్టమని పేర్కొన్నారు తెలుగులో సుమారు 40 పాటలు పైగా పాడినట్లు వివరించారు విశాఖ అంటే తనకు ఎంతగానో ఇష్టమని అభిమానుల కోరిక మేరకు విశాఖలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు తమ అమ్మ అమ్మ సొంతూరు విశాఖ అని..మొదటిసారి వైజాగ్ లో పర్ఫామెన్స్ చేస్తున్న అంటూ భావోద్వేగానికి గురయ్యారు.. విశాఖ చూడగానే ఎంతో ప్రశాంత లభించిందని వైజాగ్ దిగగానే మా అమ్మకి ఒకటే చెప్పా విశాఖలో ఇల్లు కొనుకుందాం అని చెప్పానన్నారు.. ఈ సందర్భంగా అలా వైకుంఠపురం చిత్రంలోని బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ తొలిప్రేమ చిత్రం నిన్నిలా సాంగ్ పాడి అలరించారు..

## లెక్స్‌లెజిస్.ఇన్ విప్లవాత్మక ఫీచర్ ఇంటరాక్ట్ ప్రారంభం

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

లీగల్ టెక్నాలజీ అండ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లో అగ్రగామిగా ఉన్న Lexlegis.ai విప్లవాత్మక ఫీచర్ ఇంటరాక్ట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. డాక్యుమెంట్ వర్క్ ఫ్లోలను న్యాయ నిపుణులు నిర్వహించడం, విశ్లేషించడం మరియు ఆప్టిమైజ్ చేసే విధానాలలో కొత్త మార్పు తీసుకురావడానికి ఇది రూపొందించబడింది. Lexlegis.aiని శక్తివంతమైన న్యాయ పరిశోధన సాధనంగా మరింత అభివృద్ధి చేస్తూ ఇంటరాక్ట్ ఒక కొత్త పరిణామాన్ని ఆవిష్కరిస్తోంది. ఇది Lexlegis.aiని సమగ్ర కేస్ నిర్వహణ పరిష్కారంగా మారుస్తుంది. AI ఆధారిత ఫీచర్లను జోడించి, న్యాయ ప్రక్రియలను మరింత తెలివిగా, వేగంగా, సమర్థవంతంగా చేస్తుంది. ఇంటరాక్ట్ ప్రధాన లక్షణం న్యాయవేత్తలకు బుద్ధిమంతమైన పరికరాలతో సహాయం చేయడం, ఇది పత్రాల సరిపోలిక, విశ్లేషణ, లోతైన సమాచారం పొందడానికి సహాయపడుతుంది. ఒక సరళమైన ఇంటర్‌ఫేస్‌తో, వినియోగదారులు ఇప్పుడు లీగల్ డాక్యుమెంట్లను సరిపోల్చడం, డాక్యుమెంట్ అనువాదం, రిస్క్ అనాలిసిస్, "ఇంటరాక్ట్ లీగల్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్‌ను తదుపరి స్థాయికి తీసుకెళుతుంది" అని Lexlegis.ai వ్యవస్థాపకుడు సాకర్ ఎస్ యాదవ్ అన్నారు.

### సహకార సంఘ ఎన్నికలు నిర్వహించాలి

## విశాఖ డైరీ రైతులను ఆదుకోవాలి

**విశాఖ జిల్లా సహకార అధికారిని కలిసిన అగనంపూడి టిడిపి నాయకులు**

అగనంపూడి, నవంబర్, 08, ప్రభాతవార్త



విశాఖ జిల్లా సహకార అధికారి శ్రీమతి టీ ప్రవీణాన్ని 85వ వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రసాదు ఏ డి సి వైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బందారు చందు రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2012 సంవత్సరం నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖలో ఎన్నికలు నిర్వహించడం లేదని ఎంతమంది సభ్యులు ఉన్నారో ఎవరు ఓటుకు అర్హతతో ఉన్నారో ఇప్పటికి కూడా తెలియదు లేదని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో సహకార సంఘాల వ్యవస్థను నిర్వీర్యం చేశారని కావున తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. శ్రీకాకుళం విజయనగరం విశాఖ ఉమ్మడి జిల్లాలు తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన పాడి రైతుల సంక్షేమం గురించి విశాఖ డైరీ ని ఏర్పాటు చేశారని నేడు సహకార సంస్థ నుండి ప్రైవేట్ సంస్థగా మార్చి విశాఖ డైరీ యాజమాన్యం రైతుల సంక్షేమము విస్మరించిందని పాల సేకరణ ధర తగ్గించడం జరిగిందని దానివల్ల పాడి రైతులు నష్టాన్ని గురవుతున్నారని సహకార సంస్థలు ఉండని డైరీ ఫారం కు సుమారు 80 ఎకరాలు స్థలము అప్పుడు ప్రభుత్వం కేటాయించిందని విశాఖ డైరీ ఎంతో అభివృద్ధి చెందిన రైతులు సంక్షేమం విస్మరించిందని కావున విశాఖ డైరీ ని ప్రైవేట్ సంస్థ నుండి సహకార సంఘముగా మార్చాలని కోరారు. డీసిఓ టి.ప్రవీణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం గురించి ఏర్పాటు చేసిన సహకార సంఘం వల్లే పాడిపంటలకు వారి సంక్షేమానికి ఎంతో దోహదపడుతున్నాయని డైరీ ని 65 సెక్షన్ నుండి 95 సెక్షన్ గా మార్చి తద్వారా బాలు సహకార సంఘము నుండి సంబంధం లేకుండా పరిశ్రమగా మార్చి వేసుకున్నారని దీనిపై కోర్టులో వాదన జరుగుతుందని అన్నారు వ్యవసాయ సహకార సంఘ సభ్యులు కేవైసీ చేసుకోవాలని 300 రూపాయలు వాటా చెల్లించి ఒక్కొక్క ఓటు హక్కు ఉంటుందని ప్రభుత్వం ఆదేశించిన వెంటనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.

## ప్రతి ఒక్కరూ ఫ్రై డే-డ్రై డే పాటించాలి



మధురవాడ, నవంబర్, 08, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఫ్రైడే-డ్రైడేను పాటించాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన భవాని గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సంకరరేటర సిద్ధార్థ నగర్ సచివాలయం ను ఆకస్మికంగా సందర్శించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో కలిసి అక్కడ జరుగుతున్న ఫ్రై డే-డ్రై డే కార్యక్రమం లో పాల్గొని చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలతో వారి ఇంటి వద్ద దోమల బ్రీడింగ్ ఏరియాలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని వీటి వలన దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని తెలియచేసారు. మిగతా వైద్య ఆరోగ్య క్షేత్ర సిబ్బంది అందరూ కూడా తమ తమ ప్రాంతాలలో ఫ్రై డే-డ్రై డే పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారిని ఆదేశిస్తూ తమ సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి దోమల లార్వా ఏ విధంగా వృద్ధి చెందుతాయో ఆ ప్రజలకు అవగాహన కలుగచేయటానికి ఏర్పాటు చేసి అవగాహన కలుగచేసారు. ఈ ఫ్రై డే – డ్రై డే కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు మరియు జిల్లా మలేరియా అధికారి శ్రీమతి తులసి వారు జిల్లా మలేరియా సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు శ్రీ నాగభూషణం MPHEO పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో విద్యార్థుల రక్తదానం

ఆనందపురం, నవంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని శొంఠ్యాం లో ఉన్న ఎన్ఎస్ ఆర్ ఐ టి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్, ఇండియన్ రెడ్ క్రాస్ సంయుక్తంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించాయి. ఈ సందర్భంగా 112 మంది విద్యార్థులు రక్తదానం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ శంభు ప్రసాద్ మాట్లాడుతు రక్తదానం చేయడం వలన మరొక వ్యక్తి కి ప్రాణదానం చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ విశాఖ కో-ఆర్డినేటర్ రాంబాబు, సి. ఎమ్. ఓ సుబ్బ రాజు ఎన్ ఎస్ ఎస్ పి.ఓ హరగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రేపుజ్ మినిస్ట్రీస్ వార్షికోత్సవం



జగదాంబ, నవంబర్, 08, ప్రభాతవార్త

నగరంలోని రెగ్గల మనుడు మధ్యాహ్న భోజనం అందజేసినట్లు వ్యవస్థాపకులు జాకబ్ సువర్ణరాజ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ వార్షికోత్సవం పురస్కరించు కొని వివిధ ప్రాంతాలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్, సంఘం శరత్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో దుప్పట్లు సుమారు 500 మందికి అందజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ స్టీఫెన్ రాజు పి ఆర్ ఓ ప్రసాద్ సంస్థ సభ్యులు మరియు యువసభ్యులు పాల్గొన్నారు.

## జి.కృష్ణ శిఖరం ఆర్ట్ థియేటర్స్ నిర్వహించే విశాఖ బాలోత్సవం




జగదాంబ, నవంబర్, 08, ప్రభాతవార్త

మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్ లో భాగంగా 'స్థానిక పౌరగ్రంథాలయం. ద్వారకానగర్ లో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 1.00 వరకు విశాఖ బాలోత్సవం నిర్వహించారు గురువులు డాక్టర్ రాధికా రాణి.నర్తనశాల డాన్స్ అకాడమీ విజయనగరం. మీనా ధార్లపూడి. మీనాక్షి కూచిపూడి డాన్స్ అసోసియేషన్ వైజాగ్.నాగ జ్యోతి కాపూరి. రాగా మ్యూజిక్ అకాడమీ వైజాగ్. సాయి మాధవి. శివసాయి నృత్య కళా క్షేత్రం రాజమండ్రి. గురు సత్యారం. సుమారు 25 మంది చిన్నారులను నాట్య కళాకారులు కు నాట్యభిరామ.అయోధ్య రామ. బాల పురస్కారాలు. 2024 ముఖ్య అతిథులు శ్రీమతి భక్తమూడి ప్రతుషా.యూనియన్ బ్యాంకు. మీగడ శశిభూషణ్ స్వామి.నంది అవార్డు గ్రహీత.థియేటర్ ఆర్ట్స్ ఫాకల్టీ ఏ. యూ.. ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఎం వి సుబ్రహ్మణ్యం. తిలక్ పట్నాయక్. అల్లు వెంకట రమణ గార్ల చేతుల మీదుగా మూమెంట్ లు శాలువాలతో సత్కరించారు. నిర్వహణ ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వ్యవస్థాపకుడు ఎం వి సుబ్రహ్మణ్యం..

## శుభ్రతపై జీవీఎంసీ సిబ్బంది దృష్టి పెట్టాలి

**జోన్ -6 ఎ ఎంహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్**

గాజువాక, నవంబర్, 08, ప్రభాతవార్త



శుభ్రత పై దృష్టి పెట్టాలని ఎప్పటికప్పుడు వార్డ్ లలో చెత్తను తొలగించు వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని జోన్ -6 ఎ ఎం హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్ జీవీఎంసీ సిబ్బందికి సూచించారు. గాజువాక జోనల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్ లో శానిటరీ సూపర్ వైజర్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. బి.వి.రామారావు (ఎస్ ఎస్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ కిరణ్ కుమార్ (ఏ ఎం ఓ హెచ్ ) మాట్లాడుతూ, విశాఖ స్వచ్ఛ సర్వేక్షన్లో నెంబర్ వన్ స్థానం కోసం అందరూ ఇప్పుడు నుండే కష్టపడి పని చేయాలన్నారు. బ్లీడ్ లైసెన్స్ వసూలు పై శ్రద్ధ వహించాలన్నారు. ఫ్రీ డేస్ట్ బిన్ ఏరియాగా వర్షమున్న ఎప్పటికప్పుడు క్లీనింగ్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలప లాగ్ హ్యాండ్లింగ్‌లో అదానీ గంగవరం పోర్టుకు సరికొత్త రికార్డు

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త



భారతదేశంలోని అత్యంత లోతైన మరియు మోడెమ్ పోర్ట్‌లలో ఒకటైన అదానీ గంగవరం పోర్ట్ ఈరోజు 4,392 మెట్రిక్ టన్నుల మరియు 4,206 మెట్రిక్ టన్నుల కలప లాగ్‌లను నిర్వహించడం ద్వారా కొత్త రికార్డును నెలకొల్పింది. మంగస్మా. పోర్ట్ వృద్ధిపై 52% ఒకే రోజులో దాని మునుపటి రికార్డు 2,900 మెట్రిక్ టన్నులను అధిగమించింది. నిర్వహణ సమర్థవంతంగా కార్గో హ్యాండ్లింగ్ మరియు రైల్వే సౌకర్యాల కోసం మౌలిక సదుపాయాలలో వ్యూహాత్మక పెట్టుబడుల పెట్టడం వలన పోర్ట్ దాని మునుపటి రికార్డులను అధిగమించగలిగింది. పోర్ట్ %కి%24లో మరింత కార్యాచరణ రికార్డులను నెలకొల్పాలని మరియు పరిశ్రమలో అత్యుత్తమ సేవలను తన వినియోగదారులకు అందించాలని భావిస్తోంది. అదానీ గంగవరం పోర్ట్ యొక్క కార్యాచరణ నైపుణ్యం మరియు దాని అధునాతన మౌలిక సదుపాయాల సామర్థ్యం, ??ఇది అధిక ఉత్పాదకతను అనుమతిస్తుంది మరియు భద్రతకు ప్రాధాన్యత ఇస్తుంది. పోర్ట్ బృందం యొక్క అంకితభావం మరియు సామర్థ్యం పనితీరును ఆప్టిమైజ్ చేయడంలో మరియు షిప్పింగ్ మరియు లాజిస్టిక్స్ పరిశ్రమ యొక్క పెరుగుతున్న డిమాండ్‌లకు మద్దతు ఇవ్వడంలో సదుపాయం యొక్క కొనసాగుతున్న నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, "ఈ విజయం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. అదానీ గంగవరం పోర్ట్‌లో మేము ఎల్లప్పుడూ మా కస్టమర్‌లకు ఉత్తమమైన సేవలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము అత్యంత సమర్థవంతమైన పోర్ట్ కార్యకలాపాలతో పాటు భారతీయ దిగుమతిదారులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నాము. వేగవంతమైన టర్నరౌండ్ టైమ్ %ం% డెలివరీతో తరలింపు వ్యవస్థలు ఓడరేవులో ఆధునిక డీప్-వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుండి ప్రయోజనాలను పొందడం మాకు చాలా సంతోషంగా ఉంది.

## కాపులుప్పాడ డంపింగ్ యార్డ్, బయోగ్యాస్ ప్లాంట్‌ను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త









మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్-2 పరిధిలో గల కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న బయో సిఎన్జి ప్లాంట్ ను మరింత అభివృద్ధి పరచాలని, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు క్లాప్ వాహనాల ద్వారా తరలించిన వ్యర్థాల కొరకు కొరకు ఒక ప్రత్యేకమైన ర్యాంపును ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కాపులుప్పాడ బయో సి.ఎన్.జి.ప్లాంట్ ను, డంపింగ్ యార్డ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ ముందుగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ప్రాంతంలోఉన్న బయో సి.ఎన్.జి.ప్లాంట్ ను సందర్శించి బయోగ్యాస్ ఉత్పత్తి, తయారీ ప్రక్రియ తదితర అంశాలపై వైజాగ్ బయో ఎనర్జీ వ్యాల్యూ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు కె.ఎస్.రాజాను ఆరా తీశారు. బయో సిఎన్జి ప్లాంట్ ఇన్స్టాల్ కెపాసిటీ ఒక రోజుకు 1000 కేజీల ఉత్పత్తి కలిగి ఉన్నదని, 5 టన్నుల సాలిడ్ మెన్యూర్, 45 వేల లీటర్ల లిక్విడ్ మెన్యూర్, 30 టన్నుల బయో సి.ఎన్.జి. ఒక రోజు కు తయారవుతుందని, 50 వేల లీటర్ల ఆర్గానిక్ స్లర్రీ విడుదలవుతుందని కమిషనర్ కు నిర్వాహకులు వివరించారు. విడుదలైన ఆర్గానిక్ స్లర్రి నుండి పునర్వినియోగ ప్రక్రియను జరపాలని, అలాగే ప్లాంట్ కు రోజు చేరుతున్న వ్యర్థాలను ప్లాంట్ ప్రవేశ ప్రాంతంలో పడవేయకుండా వాటికోసం ప్రత్యేకంగా ఒక పిట్ మాదిరిగా లీచెట్ ను ఏర్పాటు చేసుకోవాలని, ఒక వారం రోజుల్లోగా ఈ బయో సి ఎన్ జి ప్లాంట్ మరింత అభివృద్ధికి ప్రణాళికను చేపట్టి నివేదికను సమర్పించాలని నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఆ సమీపంలో ఉన్న కంపోస్ట్ తయారీ ప్లాంట్ ను సందర్శించి తయారైన ఎరువును పరిశీలించారు. ఇకపై కంపోస్ట్ తయారీ కోసం వచ్చిన తడి వ్యర్థాలను బయోగ్యాస్ ప్లాంట్ కు తరలించాలని సహాయ వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం కాపులుప్పాడలో డంపింగ్ యార్డ్ నందు క్లాప్ వాహనాల ద్వారా తరలిస్తున్న వ్యర్థాలను పరిశీలించి అధిక మొత్తంలో వ్యర్థాలు ఎందుకు పేరుకుపోయి ఉన్నాయని సహాయ వైద్యాధికారిని ఆరా తీశారు. వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను జిందాల్ ప్లాంట్ కు తరలించేందుకు వీలుగా వెంటనే ఒక ర్యాంపును నిర్మించాలన్నారు. అక్కడ ఉన్న రాగ్ పిక్కర్ల ను గమనించి చేతులకు గ్లౌజులు, కాళ్లకు బూట్లు తప్పనిసరిగా తొడుక్కోవాలని వారికి కమిషనర్ సూచించారు. రాక్ పిక్కర్ల కొరకు ప్రత్యేకంగా ఒక మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. ఆ ప్రాంతంలో బయో మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలించి వాటికి ప్రత్యేకంగా ఫోటోలు తీసి, ఆ ప్రాంత విస్తీర్ణం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ పి సింహాచలం, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ , శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాన్యువల్ ఇన్‌స్పెక్షన్ చేపట్టడం ఎంతో ఆవశ్యకం

**- నగర అర్మడ్ రిజర్వ్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్**






విశాఖ క్రైం, నవంబర్, 08, ప్రభాతవార్త

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త): నగర అర్మడ్ రిజర్వ్ ను పోలీస్ కమిషనర్ శంఖబ్రత శుక్రవారం సందర్శించి యాన్యువల్ ఇన్ స్పెక్షన్ చేపట్టారు . ఈ సందర్భంగా సిబ్బంది పెరేడ్ ను పరిశీలించి, పరిశీలన వాహనంలో సిబ్బంది టర్న్ ఔట్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ పనితీరు , సిబ్బంది చేసిన లాఠీ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, పి.టి.టీ, బ్యాండ్, వెపన్ స్ట్రిప్పింగ్ అండ్ అసెంబ్లింగ్ లను పరిశీలించారు. అత్యవసర సమయాలలో గుంపులను చెదరగొట్టేందుకు వినియోగించే మల్టీ షెల్ లాంచర్, వజ్రా వాహనం ద్వారా వాడే మల్టీ బ్యారెల్ లాంచర్ లను ప్రయోగించిన తీరును పరిశీలించారు. అనంతరం అర్మడ్ రిజర్వ్ నందు వినియోగిస్తున్న క్వార్టర్ మాస్టర్ సామాగ్రిని పరిశీలించారు. సిబ్బంది నుండి పలు వినతులు స్వీకరించిన అనంతరం సిపి మాట్లాడుతూ 2016 తరువాత నగర ఏ.ఆర్ కు యాన్యువల్ ఇన్ స్పెక్షన్ నిర్వహించడం జరిగిన ఆవశ్యకతను తెలిపారు, ఇన్ స్పెక్షన్ నిర్వహించడం మీకు, అధికారులకు ఎంతో ఆవశ్యకమన్నారు. తద్వారా ఉన్న సమస్యలను గుర్తించి తక్షణం పరిష్కరించవచ్చని అన్నారు , సిబ్బంది ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, ఏ సమస్య వచ్చినా తాను ఇచ్చిన ఫోన్ నంబరు 79950 95799 ద్వారా సంప్రదించవచ్చని, యెటువంటి సలహాలు ఉన్నా తెలియజేయమని తెలిపారు.

## హరేకృష్ణ వైకుంఠంలో కార్తీక దీపోత్సవం

ఆనందపురం, నవంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని గంభీరం ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిరం నిర్మాణ ప్రదేశంలో శుక్రవారం హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంకీర్తన, దామోదర హారతి, దామోదర అష్టకం, భక్తులచే నెయ్యి దీపాల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో భక్తులు పాల్గొని లయ భద్ధముగా దామోదర అష్టకము పాడుతూ నెయ్యి దీపాలతో భగవంతునికి హారతులు ఇచ్చి ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమములో హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్త దాస భక్తులకు కార్తీక మాసం ప్రాముఖ్యత గురించి భక్తులకు తెలియజేసారు.

## తిమ్మాపురంలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన



సాగర్‌నగర్, నవంబర్, 08, ప్రభాతవార్త

తిమ్మాపురం ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ 1వ జోన్ 4వ వార్డ్ పరిధిలోని తిమ్మాపురం లో కార్పొరేటర్ దౌలాపల్లి ఏడుకొండలరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా 4వ వార్డు కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. కమిషనర్ స్పందిస్తూ తిమ్మాపురం ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం. ముఖ్యంగా తాగునీటి సమస్య ఉందని అందుకు ఈ.ఎల్.ఎస్.ఆర్ నీటి ట్యాంకును, అలాగే వెలుగొట్టి బోర్లను ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్ రాజును ఆదేశించారు. ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు సరిగా లేనందున విద్యుత్ దీపాలు ఏర్పాటు పై చర్యలు తీసుకుంటున్నామని, ఇక్కడ పలు నివాసాలకు అక్రమ పైపులు పీధిలైనుల ద్వారా వాటిని వెంటనే సరిచేయాలని వ్యవస్థలను వేసేందుకు పరిశీలిస్తామని తెలిపారు. తిమ్మాపురం ప్రాంతంలో నిరుపయోగంగా శిధిలావస్థలో ఉన్న పురాతన తుఫాన్ రక్షక భవనాలు నాలుగు ఉన్నాయని వాటిని పరిశీలించి కార్పొరేటర్ విన్నపం మేరకు తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు. తిమ్మాపురం పరిసర ప్రాంతాలలోపలుచోట్ల భూ ఆక్రమణలు జరుగుతున్నాయని వాటిపై నిఘా ఏర్పాటు చేసి ఆక్రమణలు జరగకుండా చూడాలని సిటీ రామకృష్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీర్ సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి వివేకానంద సంస్థ తరపున సంతాప సభ

జగదాంబ, నవంబర్, 08, ప్రభాతవార్త



వివేకానంద సంస్థ సభ్యులు పి ఎం సత్యనారాయణ వివేకానంద సభ్యులు ఆత్మమూర్తులు పొలకొండ లక్ష్మమ్మ, రుక్మిణి ఆండాళ్లు ఇటీవలే స్వర్గస్తులయ్యారు .వారికి వివేకానంద సంస్థ తరపున సంతాప సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి ,ముఖ్యఅతిథిగా యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీ వత్సవ పాల్గొని, శ్రీధేశోనులు సత్యనారాయణకి వివేకానంద సంస్థ సభ్యుల మాతృమూర్తులకు, వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారు, సంస్థ సభ్యులు ఎవరు స్వర్గస్తులైన సభ్యుల సంతాప సభ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వారి పేరు మీద అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. స్వర్గస్థులైన వారికి కాశీ పుణ్యక్షేత్రంలో పిండ శాంతి పూజలు ప్రదానాలు చేసి వారి ఆత్మకు శాంతిని చేకూరుస్తున్నారు. తెలియజేశారు కార్యక్రమంలో జి రాము పీఎం సతీష్ మిత్రులు వివేకానంద సభ్యులు పాల్గొన్నారు

## అటవీశాఖ అధికారులకు పట్టుబడ్డ స్మగ్లర్లు



చింతూరు, నవంబర్, 08, ప్రభాతవార్త

ఒరిస్సా లోని మల్కనగిరి జిల్లా మోతు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పునుగుండ రిజర్వు ఫారెస్టు నుంచి శుక్రవారం తెల్లవారుజా మున సుమారు 40టన్నుల క్వాడ్స్‌ను అక్రమంగా తరలిస్తుండగా అటవీశాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. చింతూరు మండల కేంద్రానికి కేవలం 9కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒరిస్సా లోని మోతు రేంజ్ నుంచి క్వాడ్స్‌ను తరలించడానికి చింతూరుకు చెందిన స్మగ్లర్ వ్యూహరచన చేశారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన రెండు టిప్పర్లను అద్దెకు తెచ్చుకొని జేసిబి అవసరం కావడంతో చింతూరు మెజారు మధ్య రహదారి పనులు నిర్వహిస్తున్న గుర్తేదారు సంస్థకు చెందిన జేసిబి ని స్మగ్లర్ చింతూరుకు చెందిన ఒక వ్యక్తిద్వారా కిరాయి మాట్లాడుకున్నారు.

## గీతంలో సి.వి.రామన్ 136వ జయంతి

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి వి రామన్ 136వ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో గల సర్ సివి రామన్ విగ్రహం వద్ద గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నోబెల్ బహుమతి గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు జరపాలని పిలుపునిచ్చారు. భారతీయ శాస్త్ర వేత్తలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అలాగే ఇతర దేశాలకు వెళ్లి తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో నోబెల్ బహుమతి అందుకునే స్థాయిలో పరిశోధనలు జరపాలని సూచించారు. గీతంలో మూర్తి పేరిట పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, గీతం మూర్తి ప్రయోగ శాల విశిష్ట ప్రొఫెసర్ టాటా, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

శనివారం 9 నవంబర్ 2024









## "స్వచ్ఛ సంకల్పం" పోస్టర్ విడుదల చేసిన సినీ హీరో విక్టరీ వెంకటేష్

గంజాయి... మాదకద్రవ్యాల నివారణకు అందరూ భాగస్వామ్యం కావాలి

- మిగతా 8లో..



## 23 నుంచి విశాఖపట్నంలో సోలార్ ఎక్స్పో

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

వివరాలు 8లో..

జివిఎంసి స్థాయి సంఘంలో

పలు అభివృద్ధి పనులకు

# ఆమోదం

నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త**

జివిఎంసి పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 71 అంశాలను పొందుపరిచారని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 11 అంశాలు వాయిదా వేయడమైనదని, మిగిలిన 60 అంశాలు ఆమోదం పొందాయన్నారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన సుమారు రూ.17.50 కోట్లు అభివృద్ధి పనులకు, మిగిలిన అంశాలు రెవెన్యూ, ఉద్యోగుల సర్వీసులకు సంబంధించి అంశాలు

- తరువాయి 8లో..



## భారీగా డిఎస్పీల బదిలీలు

విశాఖ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా చిట్టిబాబు
హార్బర్ కు కాళిదాసు.. సిటీ క్రైమ్ కు లక్ష్మణరావు

8లో..



## వైఎస్ఆర్‌సిపి జాతీయ నేత విజయసాయిరెడ్డిని ఘనంగా సత్కరించిన "వీసం"

- మిగతా 8లో..

తాగునీటికి, మురుగు శుద్ధికి

# రూ.వెయ్యి కోట్లు

నాలుగు వార్డుల్లో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు
భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**మధురవాడ, నవంబర్, 08, ప్రభాతవార్త**

మధురవాడ భవిష్యత్ అవసరాల కోసం రూ.1,050 కోట్ల వ్యయంతో తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి ప్రాజెక్టు చేపట్టనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడితో కలిసి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. రూ.550 కోట్లతో ప్రజలకు 24 గంటలూ మంచినీరు అందించే

తరువాయి 8లో..



## ఇసుక కోసం వచ్చి నలుగురు గల్లంతు.. రెండు మృతదేహాలు లభ్యం

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి - ఒకే కుటుంబం లో తండ్రి కొడుకు అల్లుడు మృతి

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేలు మిరియాల శిరీష దేవి, వరుపుల సత్యప్రభ

వివరాలు 8లో..

సైబర్ నేరాల పట్ల..

## అప్రమత్తంగా ఉండాలి

- చోరీ కేసుల్లో పోయిన నగదు కన్నా సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు కోల్పోతున్నారు
- అనకాపల్లి, అల్లూరి జిల్లాల పోలీస్ అధికారుల శిక్షణ
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




**అనకాపల్లి, నవంబర్, 08, ప్రభాతవార్త**

ప్రజలకు కంటిలో నలుసు లా మారిన సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయడం, వ్యక్తి హననం, కులమత వర్గ విభేదాలు సృష్టించే వ్యక్తులు తస్మాత్ ఇకపై జాగ్రత్తగా ఉండాలని, సాంకేతిక నైపుణ్యంతో అటువంటి నేరాలను పాల్పడే నిందితులను వదిలిపెట్టమని అన్నార.

తరువాయి 8లో..




## స్ట్రెస్ మేనేజ్‌మెంట్, యాంటీ డ్రగ్‌పై అవగాహన

- మిగతా 8లో..



## మాకవరపాలెం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబి తనిఖీలు

లంచం తీసుకుంటూ పట్టుబడిన వీఆర్వో లక్ష్మణ్

8 లో..



అట్టహాసంగా ప్రారంభమైన

## రాష్ట్రస్థాయి హాకీ క్రీడలు..

హోరాహోరీగా తలపడ్డ జట్లు.. క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు డీఈవో అప్పారావు నాయుడు..

**నక్కపల్లి, నవంబర్, 08, ప్రభాతవార్త**

విద్యార్థిదశనుండే విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావునాయుడు అన్నారు. శుక్రవారం నక్కపల్లిలో మూడురోజులు జరిగే అండర్ 14 బాలబాలికల హాకీ

- తరువాయి 8లో..





## శ్రీ ప్రకాష్‌లో కిడ్స్ డే ఉత్సవాలు

**విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త**

శ్రీ ప్రకాష్‌లో కిడ్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా డా.కొచ్చెర్ల షాలినీ పాల్గొని మాట్లాడుతూ పిల్లల్లో 5సంవత్సరాలు లోపు వయస్సు మానసిక వికాసానికి అత్యంత కీలకమని వివరించారు. ఏకగ్రత స్థాయి సృజన, ఆ దశలో బాగా అభివృద్ధి చెందుతుందనీ తల్లిదండ్రులు పిల్లల్లో సృజనను వెలికి తీసేందుకు అనునిత్యం మాట్లాడుతూ పదాలు నేర్పిస్తూ భావ ప్రకటనను బాషా జ్ఞానాన్ని పెంపొందింపజేయాలని సూచించారు. తమంతట తామే విషయాలను అవగతం చేసుకునేలా ప్రోత్సహించాలని చక్కని సమతుల్య ఆహారం, మంచి నిద్ర ,వ్యాయామం బాల్యదశ లో మానసిక వికాసానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఎమ్ ఎస్ నివేదిత కోల్కర్ తన అద్భుత కద ద్వారా ఒత్తిడి అవహేళన, భయం కారణంగా పిల్లలు తమ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతారని వారంతట వారు ఉత్సకతతో నేర్చుకునేలా చక్కని పరిస్థితులలను అవసరాన్ని కల్పిస్తే దేనిన్నైనా సాధించగలరని చెప్పే సందేశాత్మక విషయాన్ని చెప్పారు. ధ్వని అనుకరణతో, ముఖ కవిళికలు, భావ ప్రకటనలతో కధనురక్తి కట్టించి ప్రేక్షకులను , చిన్నారులను అలరించారు.








## ఆర్గనైజ్డ్ సైబర్ క్రైం కేసులో మరో నలుగురు నిందితులు అరెస్ట్

- మిగతా 8లో..



## అటవీశాఖ అధికారులకు పట్టుబడ్డ స్మగ్లర్లు

- మిగతా 6లో..

### పిడిఎస్ బియ్యం చోరీకి పాల్పడిన నిందుతులు

# ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు....

### వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

### విశాఖ జిల్లా పౌర సరఫరాల శాఖ విభాగం అధికారి బి.భాస్కర్



గాజువాక, నవంబర్, 08, ప్రభాతవార్త

జాతీయ ప్రజా పంపిణీ సంస్థ కు చెందిన పి డి ఎస్ రైస్ ను అక్రమంగా కల్గిన,లేదా తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని విశాఖ జిల్లా పౌర సరఫరాల శాఖ విభాగం అధికారి బి. భాస్కర్ హెచ్చరించారు. సర్కిల్ -3 (అర్బన్ )గాజువాక నడుపూరు వద్ద నున్న రేషన్ షాప్ (0388338)లో సుమారు 11వేల 470 కేజీలు పిడిఎస్ బియ్యం చోరీ కి గురయ్యాయి. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయాన్ని తెలుసుకున్న రేషన్ షాప్ డీలర్ ఉన్నత అధికారులకు,ఫిర్యాదు చేయడంతో పెదగంట్యాడ న్యూపోర్ట్ పోలిస్టేషన్ లో గురువారం కేసు నమోదు అయ్యింది. అయితే ఈ విషయాన్ని ప్రజలకు తెలియకుండా దాచిపెట్టడంతో స్థానికులు డి ఎస్ ఓ భాస్కర్ కు శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు పై స్పందించిన డిఎస్ఓ భాస్కర్ ఇప్పటికే ఈ విషయం జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టి కి,సంబందించిన పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు ఇవ్వవలసిన బియ్యాన్ని ప్రత్యామ్నాయం మార్గం ద్వారా అందజేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని అన్నారు. పి డి ఎస్ బియ్యం బస్తాలను చోరీ చేసి అక్రమంగా తరలించిన వారిని త్వరలోనే గుర్తిస్తామని అందుకు పోలీసులు నిఘా పెట్టారని వారిపై చర్యలు తప్పవని అన్నారు. కాగా గత నెల అక్టోబర్ 22తేదీ తరవాత 0388338 నెం గల నడుపూరు వద్ద నున్న రేషన్ షాప్ కు 11వేల 470 కేజీ ల పిడిఎస్ బియ్యం నిర్వాహకురాలకు అందజేసినట్లు సర్కిల్ 3 (అర్బన్ )రెవెన్యూ రికార్డులో నమోదు అయ్యివుంది. ఆ బియ్యం అక్టోబర్ 31వరకు రేషన్ డిపో లో స్టాక్ ఉందా,లేదా అని,లబ్ధిదారులకు చేరేవరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయవలసి ఉంది. అయితే ఆ బియ్యం లబ్ధిదారులకు నవంబర్ 1వ తేదీ నుంచి అందజేయవలసి ఉండగా నేటి వరకు పంపిణీ జరగలేదు. కారణం పిడిఎస్ బియ్యం చోరీకి గురై నట్లు రేషన్ షాప్ డీలర్ తెలుపుతుంది. అయితే ఇంత బారీ మొత్తంలో చోరీ కాబడిన బియ్యం లో ఆర్ ఐ,ఎ ఎస్ ఓ,రేషన్ షాప్ డీలర్ హస్తం ఉందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త పంపిణీ చేస్తున్న ఇంత విలువైన,పేద ప్రజలకు ఉపయోగపడే ఈ బియ్యాన్ని తగిన రక్షణలో ఉంచవలసిన రేషన్ షాప్ డీలర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో పలు అనుమానాలకు తోవిస్తుంది. లబ్ధిదారులకు చేరే వరకు పిడిఎస్ బియ్యాన్ని తగిన రక్షణలో ఉంచవలసిన బాధ్యత రేషన్ షాప్ నిర్వాహకురాలిదే,కానీ ఆ దిశగా వ్యవహరించకపోవడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడి గుట్టు చప్పుడు కాకుండా మిల్లర్లకు తరలించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే పెదగంట్యాడ కేంద్రంగా కొన్నేళ్లుగా రేషన్ మాఫియా కోరలు చాచుతున్న...కట్టడి చేయవలసిన అధికారులు కొమ్ము కోస్తు నాలుగు రాళ్లు వినేకేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి. అయితే దీనిపై 0388338 నెం గల రేషన్ షాప్ డీలర్ బి విజయను వివరణ కోరగా.....సుమారు 171బస్తాల పిడిఎస్ బియ్యం చోరీ కి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఈ వ్యవహారం పై జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టి పెట్టాలని, చోరీ కి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు,లబ్ధిదారులు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే నిర్వహాకురాలు ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధి,జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ బంధువు కావడం కొసమెరుపు.

# సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

### - పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించిన సీపీ శంఖబ్రత





విశాఖ క్రైం, నవంబర్, 08, ప్రభాతవార్త

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి ర్యాంకులు సీపీ శంఖబ్రత కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు..అందులో భాగంగా శుక్రవారం నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 3 సివిల్ కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా, 2 ఆర్ముడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు ఆర్ముడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుళ్లుగా,2 హెడ్ కానిస్టేబుళ్లు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా, 1 ఆర్ముడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ముడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు . ఈ మేరకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఎనిమిది మంది సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు కమిషనర్ సమావేశమందిరం కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను అందజేశారు

## కైలాసగిరిని ప్లాస్టిక్ రహిత పర్యాట కేంద్రంగా మారుద్దాం

### 5వ తారీఖులోగా అద్దె బకాయిలు చెల్లించాలి

### జాయింట్ కమీషనర్ , కార్యదర్శి కొమ్మి రమేష్



విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

విశాఖ నగరానికే తలమానికమైన కైలాసగిరిని ప్లాస్టిక్ రహితముగా మార్చి పరిశుభ్రంతో పాటుగా పచ్చదనం పెంపొందించేందుకు అందరి సహకారం ఎంతైనా అవసరమని వి.ఎం.ఆర్.డి.ఏ జాయింట్ కమీషనర్ , కార్యదర్శి కొమ్మి రమేష్ అన్నారు. శుక్రవారం వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో కైలాసగిరి వ్యాపారస్తులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత వాహనాలను పార్కింగ్ ప్లేస్ లో మాత్రమే నిలుపాలి తద్వారా సందర్శకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టిపరిస్థితుల్లో తమకు కేటాయించిన పరిధిలో మాత్రమే తమ వ్యాపారాలను నిర్వహించుకోవాలని, వ్యాపారులకు ప్రతినెల 5వ తారీఖులోగా అద్దెలను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ DFO శివానీ, EE SVSN రాజు, ఉద్యానవనసంరక్షక ఇంజనీర్లు మోహనరావు, శంకర్రావు, పరిపాలన అధికారి వెంకటేశ్వర రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ టయోటా ప్రారంభం



విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

టయోటా కంపెనీ ని ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో తమ నూతన కార్యాలయాన్ని లక్ష్మీ టయోటాను శు క్రవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హెడ్ సాచు- సేల్స్, సర్వీస్ %c% యూజ్డ్ కార్స్ ప్రాజెక్ట్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ వేలాయధన్, జనరల్ మేనేజర్ మహారాజ్ ముఖర్జీ, మేనేజర్ నిఖిల్ బాబలాడీ, సీనియర్ ఆఫీసర్- చమన్ శర్మ ఈ నూతన కార్యాలయాన్ని ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ టయోటా డైరెక్టర్లు పాములపాటి రవీంద్రబాబు, పాములపాటి రాజేష్, ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు, విశాఖ నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# భారీగా డిఎస్పీల బదిలీలు

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం భారీగా బదిలీలను చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేసారు. వీరిలో నార్త్ కోస్టల్ సెక్యూరిటీ లో ఉన్న కాళిదాసును హార్బర్ కు, విజయనగరం ఎస్బీఐ లో ఉన్న లిల్లిబాబును విశాఖ నగర స్పెషల్ బ్రాంచ్ కు, ఇంటెలిజెన్స్ లో ఉన్న లక్ష్మణ రావును విశాఖ క్రైమ్స్ కు బదిలీచేసారు

## స్ట్రెస్ మేనేజ్‌మెంట్, యాంటీ డ్రగ్‌పై అవగాహన

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్ మరియు యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం ఈ రోజు అనగా 08-11-2024 జరిగింది. ప్రఖ్యాత సైకియాట్రిస్ట్ విచ్చేసి ఒత్తిడిని నిర్వహించడం మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులకు మానసిక క్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు సమాచారం ఎంపిక చేయడానికి శక్తినిచ్చింది. “”మత్తుపదార్థాల దుర్వినియోగం ఒక నిశ్శబ్ద కిల్లర్, జీవితాలను మరియు సమాజాలను నాశనం చేస్తుంది. డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వ్యసనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక వినాశనం మరియు మరణానికి కూడా దారి తీస్తుంది. మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క పరిణామాలు చాలా దూరం ఉంటాయి, ఇది వ్యక్తిని మాత్రమే కాకుండా వారి ప్రియమైన వారిని కూడా ప్రభావితం చేస్తుంది. వారికి మరియు మొత్తం సమాజానికి సమాచారం ఇవ్వడం మరియు బాధ్యతాయుతమైన ఎంపికలు చేయడం ద్వారా, మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క వినాశకరమైన ప్రభావాల నుండి మనల్ని మరియు మన చుట్టూ ఉన్నవారిని మనం రక్షించుకోవచ్చు. డాక్టర్ గారు వివరణ ఇచ్చారు ఈ కార్యక్రమము ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ గారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ గారు మరియు అధ్యాపకులు కనకమహాలక్ష్మి గారు సంగీత మిత్ర కిరణ్, అనిల్ కుమార్ గారు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్గనైజ్డ్ సైబర్ క్రైం కేసులో మరో నలుగురు నిందితులు అరెస్ట్

విశాఖ క్రైం, నవంబర్, 08, ప్రభాతవార్త

ఇటీవలే ఆన్‌లైన్ ఆర్గనైజ్డ్ క్రైం కేసును విశాఖ పోలీసులు ఇటీవలే చేజించి ప్రధాన నిందితులను అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ కేసులో శుక్రవారం మరో నలుగురిని నిందుతులను అరెస్ట్ చేసినట్లు విశాఖపట్నం నగర సిపి శంఖబ్రత బాగ్చీ తెలిపారు. గిరిష్ అండ్ గ్యాంగ్ నడిపిన ఈ దందాలో కొన్ని వేల మంది ఆర్థికంగా నష్టపోయారు..13 రాష్ట్రలలో వీరిపై కేసులు నమోదయ్యాయన్నారు. ఒపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ పరికరాళ్ళ సహాయంతో వీరి వద్ద నుండి ఫోన్ వస్తుంది. బాధితుడు ఫోన్ ఎత్తగానే సుప్రీంకోర్టు నుండి అరెస్ట్ వారెంట్ ఇష్యు ఐందని అరెస్ట్ చెయ్యకుండా వుండాలంటే డబ్బులు ఇవ్వాలని మోసాలకు పాల్పడినట్టు టాస్కోర్స్ గుర్తించిందని తెలిపారు. ఈ స్కామ్ లకు టెలికాలర్స్ గా వున్నా 11 మంది అమ్మాయిలు కూడా అరెస్ట్ ఐన విషయం తెలిసిందే. టెలిగ్రాం, ఇతర సోషల్ మీడీయాల ద్వారా ఈ మోసాలకు తెర లేపారని.. అందుకే ఎవ్వరైనా అపరిచితులతో సోషల్ మీడీయా వేదికగా వివరాలు పొందుపరచవద్దని, మోసానికి గురి కావద్దని తెలిపారు.

# అందరి సమన్వయంతో పార్టీ బలోపేతం

### స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పోరాడతాం

### వైఎస్సార్‌సిపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్

### విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరిని సమన్వయం చేసుకుంటూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యుడు వి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన తర్వాత అయన విశాఖలో మాజీ మంత్రి , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ అధ్యక్షతన ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియెజకవర్గ సమన్వయకర్తలతో గురువారం లాసెన్& బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వై వి సుబ్బారెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేశారని దాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. గతంలో పాలన చేసిన అనుభవంతో ఉత్తరాంధ్ర లో పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ వారితో మమేకమయ్యేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. అందుకు అందరూ సహ కరించాలని కోరారు. ముఖ్యంగా స్టీల్‌ప్లాంట్ అంశం లో చంద్రబాబుచేతులేత్తేశారని వైఎస్సార్ సీపీ మాత్రం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తుందనీ స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులు సమన్వయకర్తలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇలా అందరిని సమన్వయం చేసుకుంటూ 2027 చివరిలో జరిగే విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు. గతంలో పార్టీ కార్యకర్తలను విస్మరించిన మాట వాస్తవమే అని,...ఇప్పుడు వారికి పూర్తి ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి నుంచి కార్యకర్తలు అభివృద్ధికి పాటు పడతామని చెప్పారు. సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ నగర మేయర్ గోలగాని హరివెంకటకుమారి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జెసుభద్ర ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఎమ్మెల్సీ లు వరుదు కళ్యాణి, రవిబాబు, మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, కన్నబాబు రాజు కంబాల జోగులు, పెట్ల గణేష్, అదీప్‌రాజు, చింతలపూడి వెంకటరామయ్య కె భాగ్యలక్ష్మీ శోభ హైమావతి పి వరలక్ష్మీ, సమన్వయ కర్తలు కే కె రాజు మలసాల భరత్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల రవికుమార్ ఉరుకూటి అప్పారావు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం సందర్శన కొమ్మాది ఎండాడలో గల వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయాన్ని వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ ఎంపీ విజయసాయిరెడ్డి తొలిసారిగా సందర్శించారు పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిరెడ్డి ఆయనకు స్వాగతం పలికారు.

# తాగునీటికి, మురుగు శుద్ధికి రూ.వెయ్యి కోట్లు

ప్రాజెక్టు, అలాగే రూ.500 కోట్లతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. విశాఖ అభివృద్ధిలో మధురవాడది సింహభాగమని చెబుతూ ప్రణాళికబద్ధమైన ఆలోచన లేకపోతే ఈ ప్రాంతం ముంబయిలోని ధారావీ మురికివాడలా తయారయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. 5, 6, 7, 8 వార్డుల్లో 255 అభివృద్ధి పనులకు రూ.69.20 కోట్లు, మంచినీటి పనులకు మరో రూ.31.90 కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భీమిలిలో 500 ఎకరాలను వి.ఎం.ఆర్.డి.ఎ. ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరిస్తోందని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక భీమిలి, మధురవాడ ప్రాంతం హైదరాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ స్థాయిలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. 2014-2019 కాలంలో రూ.4,500 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో హాజరవుతున్నట్టుగానే ఇక మీదట నగరంలో కూడా ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో పాల్గొంటానని చెప్పారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, రోడ్లు వంటి ప్రజా సమస్యలను తెలుసుకోవటానికి తనిఖీలు చేపడతానని ప్రకటించారు. భీమిలిలో ప్రధానమైన మూడు రోడ్లను విస్తరించనున్నామని తెలియజేశారు.

### 5 వ వార్డులో రూ.10 కోట్ల పనులకు శంకుస్థాపన

జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలో సాయిరాం నగర్ కాలనీ, బోడమెట్టపాలెం, నగరంపాలెం ప్రాంతాల్లో రూ.10.61 కోట్ల అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశాను. వీటిలో మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైయిన్లు, పార్కుల్లో మౌలిక సదుపాయాలు, ప్రహరీ గోడలు, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితరాలు ఉన్నాయి. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, కూటమి నాయకులు వాండ్రాసి అప్పలరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, దాసరి శ్రీనివాస్, నాగోతి సత్యన్నారాయణ, కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## జివిఎంసి స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ఉన్నాయని వాటిని చర్చించిన పిదప సభ్యులు ఆమోదం తెలిపారని చైర్ పర్సన్ తెలిపారు.ఈ సమావేశంలో జివిఎంసి కార్యదర్శి బి.వి.రమణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, 6వ జోనల్ కమీషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీధర్, శేఖర్, కనకరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల.. అప్రమత్తంగా ఉండాలి

సోషల్ మీడియా పోస్టులు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల చేధనకు ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం, గుండాల జంక్షన్, అనకాపల్లి లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. శిక్షణ తరగతులకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోలీసు అధికారులు ఐటి కోర్ సిబ్బంది హాజరు అయ్యారు. సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కంప్యూటరు నైపుణ్యం, మెలుకువ లతో సైబర్ మోసాలను సులువుగా చేధించవచ్చునని తెలిపారు. ‘సైబర్ నేరాల దర్యాప్తు’ కు చేపట్టాల్సిన మెళుకవులు, సాధించాల్సిన నైపుణ్యం కు ఈ శిక్షణ కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. సైబర్ మోసాల కేసులను మరియు సోషల్ మీడియా కేసులు దర్యాప్తుకు సంబంధించి ప్రత్యేకమైన టూల్స్ ద్వారా ఖచ్చితమైన సమాచారం, నేరానికి పాల్పడిన ప్రదేశం గుర్తించవచ్చు అన్నారు. దర్యాప్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడం ద్వారా అధికారులు సైబర్ నేరాల కేసులను కనిపెట్టవచ్చన్నారు. సైబర్ నేరాల జరిగిన వెంటనే ఫిర్యాదులు ఇచ్చినట్లయితే అటువంటి వారి నగదును పోకుండా రక్షించవచ్చన్నారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు కోటి 20 లక్షల రూపాయలు పట్టుకున్నట్లు సంబంధిత కోర్టులు ద్వారా త్వరలో బాధితులకు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. రానున్న రోజుల్లో చోరీలలో పోగొట్టుకున్న నగదు కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. అందుకు అధికారులు ఇటువంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా పటిష్టమైన దర్యాప్తు చేసి ప్రజల కు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు ప్రజలకు వివిధ రూపాల్లో జరిగే సైబర్ మోసాల గూర్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దర్యాప్తు అధికారులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని అందించేందుకు గాను సైబర్ నిపుణులు సాయి రామానుజ పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కావున, సైబర్ మోసాల, నేరాల కేసులను దర్యాప్తు చేసే అధికారులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పర్చుకుని, భవిష్యత్తులో పోలీసుశాఖ కు పెను సవాలుగా నిలిచే సైబర్ క్రైం కు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారాన్ని అందించ వద్దన్నారు. చాలామంది అత్యాశతో, అవగాహన లోపంతో సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు. సైబర్ నిపుణులు సాయి రామానుజ మాట్లాడుతూ సైబర్ నేరాలను, మోసాలను ఛేదించడం చాలా సులభమని, అందుకు అవసరమైన అవగాహన, వృత్తి నైపుణ్యం దర్యాప్తు అధికారులకు అవసరమన్నారు. కొన్ని మేళకువలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించ గలిగితే చాలా సైబర్ మోసాలను చేధించ వచ్చునన్నారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ వేదికగా జరుగుతున్న వేధింపులు, ఓ.టి.పి. ఫ్రాడ్స్, ఆర్థిక మోసాలు, మొబైల్ లోను యాప్స్ వంటి నేరాల్లో దర్యాప్తు ఏవిధంగా చేయాలి, సాక్ష్యాలను ఏవిధంగా సేకరించాలి, నిందితులను ఏవిధంగా గుర్తించాలన్న విషయాలను పోలీసు అధికారులకు చక్కగా వివరించారు. సైబర్ కేసుల దర్యాప్తులో వ్యవహరించాల్సిన తీరును, ఐపి అడ్రసులు, నిందితులను గుర్తించుకుటకు మెళుకవలను తెలియజేసి, కేసుల దర్యాప్తులో తన సహకారాన్ని అందిస్తానన్నారు. అనంతరం సైబర్ నిపుణులు సాయి రామానుజ ని జిల్లా ఎస్పీ అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఐటి కోర్ ఎస్పై బి.సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన పలువురు సిఐలు, ఎస్సైలు,ఇతర

# విమాన హైజాగులపై నేవీ మరింత దృష్టి



విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

ఈ మధ్యకాలంలో విమానాల్లో బాంబు ఉందంటూ వస్తున్న బెదిరింపులతో ప్రయాణికులకు ఇబ్బందులు గురయ్యారు. దీంతో నేవీ మరింత దృష్టి సాధించింది. ఐఎన్ఎస్ డేగా సమన్వయంతో కలిసి ఇటువంటి కార్యక్రమాలపై మరింత దృష్టి సాధించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రయత్నిస్తున్నారు. ఐ ఎన్ ఎస్ డేగా సమన్వయంతో నిర్వహించబడిన ఈ వ్యాయామం, విమానాశ్రయం యొక్క ఆకస్మిక ప్రణాళిక యొక్క ప్రభావాన్ని అంచనా వేయడం, ప్రయాణీకుల భద్రతను కాపాడడం వాస్తవ హైజాక్ పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు ఇంటర్-ఏజెన్సీ సమన్వయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిస్పందనలు డేగా, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ), ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల మధ్య ఏదైనా ఆకస్మిక పరిస్థితులను నిర్వహించడానికి తగిన సంసిద్ధతను సమన్వయాన్ని ప్రదర్శించాయి.

## మాకవరపాలెం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబి తనిఖీలు.

### లంచం తీసుకుంటూ పటత్తుబడిన విఆర్వో లక్ష్మణ్

మాకవరపాలెం నవంబర్, 08, ప్రభాతవార్త

మాకవరపాలెం రెవెన్యూ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మ్యూటిషన్ నిమిత్తం రైతు నుంచి 15000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. మేరకు శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల బృందం మూకుమ్మడి దాడిలో లక్ష్మణరావు తన బావమరిది ద్వారా లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు ఏసీబీ డిఎస్పి రమ్య తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని భీమబోయినపాలెం గ్రామంలో రైతుకు చెందిన 7ఎకరాల భూమికి మ్యూటిషన్ చేయడానికి గాను వీఆర్వో లక్ష్మణరావు 15000 లంచం అడిగినట్లు డిఎస్పి తెలిపారు. తన సొంత భూమికి రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేసేందుకు ఎందుకు లంచం ఇవ్వాలంటూ ఏసీబీ కార్యాలయం సంప్రదించినట్లు డిఎస్పి తెలిపారు. ఏసీబీకి చిక్కిన విఆర్ఓ లక్ష్మణరావు గతంలో పలు ఆరోపణ ఎదుర్కొంటున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిలో భాగంగా ఈరోజు రూ, 15వేలు లంచం తీసుకుంటుండగా నేరుగా పట్టుకోవడం జరిగిందన్నారు. మండలంలోని భీమ బోయినపాలెం రెవిన్యూ ఇన్చార్జి విఆర్వో బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణరావు శుక్రవారం ఉదయం తన బావమరిది తాడి కిరణ్ కుమార్ సహాయంతో రైతు నుంచి లంచం తీసుకొని తుండగా అధికారులకు పట్టుపడ్డాడు. కాగా భీమబోయినపాలానికి చెందిన ఆర్,దేవుడు కుమారులైన శంకరం,అప్పలనాయుడు ఇద్దరికీ సమానంగా 7ఎకరాల భూమి రెండు భాగాలుగా మ్యూటేషన్ చేచేయడానికి లక్ష్మణరావును ఆశ్రయించారు. దీంతో ఆన్లైన్ ప్రక్రియతో పాసు పుస్తకాల మంజూరుకు 15 వేలుఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. దీనిలో భాగంగా రైతులు ఏసీబీ అధికారులను సంప్రదించడం జరిగింది. గతంలో విఆర్ఓ లక్ష్మణరావు పై పలు ఆరోపణల నేపథ్యంలో ఈరోజు ఏసీబీ అధికారులకు తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి వీఆర్వోను నేరుగా పట్టుకోవడం జరిగింది. అవినీతి నిరోధక శాఖ నుంచి డి.ఎస్.పి నాగేశ్వరరావు ఇతర సిబ్బందిపాల్గొన్నారు.

# కిలాడి వేణురెడ్డి అరెస్ట్

విశాఖ క్రైం, నవంబర్, 08, ప్రభాతవార్త

పాత కేసులో నిందితుడ్ని ఎం.వి.పి పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు...రమణ అనే వ్యక్తి 2019 వ సంవత్సరంలో ఉద్యోగ నిమిత్తం విశాఖ నగరంలో నివాసం ఉండేవాడు. ఆ సమయంలో తాను పనిచేసే ఆఫీసు లో కే.జాయ్ జమీమా తో పరిచయం ఏర్పడింది. తరువాత ఆమె స్నేహితుడైన వేణు రెడ్డిని కూడా పరిచయం చేసింది. వారిద్దరూ తన రెండు సెల్ ఫోన్లు దొంగలించారని, వాటిలో ఉన్న తన వ్యక్తిగత సమాచారం తొలగించటానికి, వారికి తెలిసిన వ్యక్తుల ద్వారా డబ్బులు వసూలు చేశారు. జాయ్ జమీమా అతని స్నేహితుడు వేణు రెడ్డి కలిసి నగరంలోని బుల్లయ్య కాలేజి వెనుక వైపు ఒక అద్దె ఇంట్లో తనను బలవంతముగా నిర్భంధించి, మత్తు పదార్థాలు తీసుకోమని బలవంత పెట్టేవారని, జాయ్ జమీమా గొంతు నులిమి చంపడానికి ప్రయత్నించిందని, తన బ్యాంకు డెబిట్ కార్డు కూడా దొంగలించారనీ, తాను వారి నుంచి బయటపడే ప్రయత్నాలను అడ్డుకున్నారని , నిరంతరం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తూ తన వద్ద నుండి రూ. 1.5 లక్షల నుండి 02 లక్షల వరకూ ఆర్థిక దోపిడీకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు జమీయాను అరెస్ట్ చేసి విచారించగా రాష్ట్రంలో అనేక జిల్లాలో ఆమెపై కేసులు నమదవ్వడాన్ని గుర్తించారు. నిందితురాలు జాయ్ జమీమా ఇదివరలో కూడా కొంతమందిని నమ్మించి మోసం చేసి వాళ్ళ వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసారనే సమాచారం మేరకు భీమిలి పోలీస్ స్టేషన్లో కంచరపాలెం పోలీస్ స్టేషన్, ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్లో నిందితురాలిని రిమాండుకు తరలించిన విషయం విధితమే. ఈ కేసులో ఏ2 నిందితుడు వేణు రెడ్డి. సదరు జాయ్ జమీమాతో చేతులు కలిపి వివిధ నేరాలలో ఆమెతో పాటు పాల్గొన్న ఆమె సహచరులు అందరి పైన చర్యలు తీసుకొనేందుకు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## వైఎస్ఆర్‌సిపి జాతీయ నేత విజయసాయిరెడ్డిని ఘనంగా సత్కరించిన “వీసం”

నక్కపల్లి, నవంబర్, 08, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ విజయ సాయి రెడ్డి ని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ శుక్రవారం విశాఖపట్నంలోని మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణ విజయసాయిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు విజయసాయిరెడ్డి పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున గలం విప్పేటట్లు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు ఇప్పటి నుంచి పార్టీ నాయకత్వాన్ని సమయత్వం చేయాలని ఆయన రామకృష్ణకు తెలిపినట్లు తెలిసింది.! పాయకరావుపేట నియోజకవర్గంలో రానున్న కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వవైపు వచ్చినట్లు పనిచేయాల్సిన అవసరం అందరికీ ఉందని ఆ విధంగా ముందడుగులు వేయాలని రామకృష్ణంతో సాయి రెడ్డి మాట్లాడారు. రామకృష్ణ తో పాటు ఆయనను కలిసిన వారిలో ఎంపీటీసీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్ ఉన్నారు.

## ఇసుక కోసం వచ్చి నలుగురు గల్లంతు.. రెండు మృతదేహాలు లభ్యం



రంపచోడవరం నవంబర్, 08, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా అడ్డతీగల మండలం తిమ్మాపురం సమీప వాగులో సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక కోసం వచ్చిన నలుగురు వాగులో దిగి గల్లంతు అయ్యారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు, అల్లుడు ఉండడం ఆ ప్రాంతం అంతా తీవ్ర విషాదం నింపింది. వీరంతా సొంత ఇంటికి ఇసుక కోసం ట్రాక్టర్ తో వచ్చి ఇసుక తీస్తుండగా ఒకరు కాలు జారి పడిపోయారు. ఒకరి కోసం మరొకరు దిగి నలుగురు మునిగిపోయారు. స్థానికులు సహాయంతో ఒకరి మృతదేహం లభ్యం కాగా ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది వచ్చి ముమ్మర గాలింపు చేయగా మరొక మృతదేహం లభ్యమయింది. వీరంతా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తూర్పు లక్ష్మీ పురం గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. నలుగురు ఇసుక కోసం వచ్చి గల్లంతు కాగా వారిలో ముగ్గురు ఒకే కుటుంబీకులు కావడంతో లక్ష్మీపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద ప్రాంతానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేరుకొని గల్లంతయిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తామని అన్నారు. పోలీసులు దొరికిన రెండు మృతదేహాలను అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు గాలింపుపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ముమ్మర గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ అడ్డతీగల ఎస్.ఐ వినోద్ అద్వరంలో కేసు దర్యాప్తు సాగుతుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి హాకీ క్రీడలు...

(మొదటి పేజీ నుంచి)

రాష్ట్ర సాయి పోటీలు శుక్రవారం హెట్రో క్రీడా ప్రాంగణంతోపాటు స్థానిక బాలుర హైస్కూల్ ప్రాంగణాల్లో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ క్రీడలను జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు తో పాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ ఏనుగుపల్లి రత్నం, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో అప్పారావు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకుని ధ్యాన్ చంద్ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.క్రీడలకు పేదరికం అడ్డుకాదన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. తాను చదువుకునే రోజులలో చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఎన్నో పతకాలను సాధించానని స్ఫూర్తి దాయకమైన మాటలను మాట్లాడారు.అనంతరం ఎస్.జి.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు మాట్లాడుతూ నక్కపల్లిలో హాకీ టోర్నమెంట్ రెండవసారి నక్కపల్లిలో నిర్వహించడం అభినందన దనీయమన్నారు. ప్రారంభించిన పోటీల్లో ఇరుజట్లు హోరా హోరీగా తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, బి.జె.పి. మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను, మండల అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజు, మండల విద్యాశాఖాధికారులు నరేష్, నూకరాజు, ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్, జిల్లా ఫిజికల్ డైరెక్టర్ ల ప్రతినిధి వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు బి.ఎస్.హాకీ క్లబ్ వ్యవస్థాపకులు సూరిబాబు, కార్యదర్శి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచి విశాఖపట్నంలో సోలార్ ఎక్స్పో

విశాఖపట్నం, నవంబర్, 08, ప్రభాతవార్త

సోలార్ ఎక్స్పో పోస్టర్ ను ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆవిష్కరించారు. పిఎం సూర్యఘర్ కార్యక్రమానికి మద్దతుగా రూఫ్ టాప్ సోలార్ పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో RE-NXT పేరిట ‘సోలార్ రెన్యువబుల్ ఎనర్జీ ఎక్స్పో 2024’ ను విశాఖపట్నం ఆంధ్రాయూనివర్సిటీ గ్రౌండ్స్ లో నవంబర్ 22 వ తేదీ నుంచి మూడు రోజులపాటు భారీగా నిర్వహించనున్నారు. ఏపీఈపీడీసీఎల్, నెడ్ కేప్ సహకారంతో నిర్వహించనున్న ఎక్స్పో లో వివిధ రకాల సోలార్ సంస్థలు, రుణసహాయాన్ని అందించే బ్యాంకులు, స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నాయి. ఎక్స్పో ను సందర్శించేందుకు ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎండీ పృథ్వీతేజ్ తో పాటు ఆంధ్రప్రదేశ్ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.హేమకుమార్, ఉపాధ్యక్షులు పి.నాగరాజు, కార్యదర్శి సిహెచ్. రామమోహన్ రావు, కోశాధికారి సిహెచ్.జయబాబు తదితరులు పాల్గొన్నారు.

## “స్వచ్ఛ సంకల్పం” పోస్టర్ విడుదల చేసిన సినీ హీరో విక్టరీ వెంకటేష్

### గంజాయి... మాదకద్రవ్యాల నివారణకు అందరూ భాగస్వామ్యం కావాలి:

పాడేరు, నవంబర్, 08, ప్రభాతవార్త

సినీ హీరో విక్టరీ వెంకటేష్ అల్లూరి సీతారామరాజు పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించే మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో “స్వచ్ఛ సంకల్పం” పోస్టర్ ను అరకు వ్యాలీలో విడుదల చేసారు. ఈ సందర్భంగా సినీ హీరో వెంకటేష్ మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాల నివారణకు, ప్రజలకు వాటి వల్ల కలిగే దుష్ట ప్రయోజనాలు నుండి రక్షించుటకు అల్లూరి సీతారామరాజు పోలీస్ శాఖ తీసుకున్న చర్యలను హీరో వెంకటేష్ కొనియాడారు. అలాగే యువత మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజలు గంజాయి జోలికి పోవద్దని జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని అయన సూచించారు.బంగార భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఇటువంటి కార్యక్రమాలు పోలీసులు వారు ఇంకా చేయాలని వాటికి తనవంతు సహాయ సహకారాలు అన్ని వేళలు అందిస్తానని హీరో వెంకటేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికార్లు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

అనకాపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త




జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. స్థానిక దొడ్డి రామానాయుడు భవన్‌లో సిపిఎం పార్టీ అనకాపల్లి మండల మహాసభ బొప్పే ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో లోకనాథం మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్రం అయినప్పటికీ కనీస మౌలిక వసతులు లేవని అన్నారు. అలాగే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులో ధరలు వుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చి నాలుగున్నర నెలలు అవుతుంది. మండలంలో రోడ్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని, అనకాపల్లి-చోడవరం రోడ్డు, అనకాపల్లిలో ఇంటర్నల్ రోడ్లు వెంటనే నిర్మించాలని అన్నారు. జిల్లా కేంద్రం అయినప్పటికీ ఎన్టీఆర్ హాస్పిటల్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేవని, సీరియస్ పేషెంట్లకు విశాఖ కే జిహెచ్‌కి రిఫర్ చేసేస్తున్నారని అన్నారు. మెడికల్ కాలేజ్ అనకాపల్లిలో ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ రాజకీయ కారణాలతో వేరే ప్రాంతానికి తరలించడం వలన వైద్యం సక్రమంగా అందడం లేదని, వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని అన్నారు. అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని, మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. అనకాపల్లి వల్లూరులో ప్రభుత్వం సేకరించిన 3వేల ఎకరాల్లో లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, బి.ఉమా మహేశ్వరరావు, కే.తేలయ్యబాబు, కనకాల అప్పులరాజు, భీశెట్టి అప్పారావు, జి.సుభాషిణి, నూక అప్పారావు, ఎర్రం శెట్టి ఏసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**104 వైద్య సేవలను పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలి**

ఎలమంచిలి, నవంబర్ 8,ప్రభాతవార్త



104 ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలో తాసిల్దార్ కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని కుటుంబాలను పోషించడం చాలా కష్టంగా అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం రూ.50 వేల ఖర్చుతో నిర్వహించి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని, 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జీవో 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన బకాయలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, 104 ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఎంఎంయూ స్టాఫ్ రవిబాబు, రాజాబాబు, మణికంఠ పాల్గొన్నారు.

## నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త



పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాసా కాంటెస్ట్ ప్రోగ్రాం లో పాల్గొన్న విద్యార్థులకు ఎలమంచిలి మండల ఎంఈఓ మీనాక్షి ఎన్.ఎస్.ఎస్. స్పేస్. సెటిల్మెంట్ కాంటెస్ట్ (నాసా) విద్యార్థులకు టీ షర్టు, బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఏ.జీ.ఎం. సురేష్, ఆర్. ఐ. రమణ, ఏ .సి. ఓ. పట్నాయక్, పాఠశాలల ప్రిన్సిపాల్ హృసికేష్ దాస్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, నాసా ఇన్చార్జ్ మహేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ఏవో ప్రకాష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న ఛలో ఆర్డివోకు తరలిరండి

అనకాపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 11న నిర్వహిస్తున్న ఛలో ఆర్డీవో కార్యాలయం కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ అన్నారు. ఉమ్మలాడ గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడినట్లుగా చందగా ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 అడ్డం పెట్టుకొని వెల్ఫేర్ బోర్డు పేరుతో నిర్మాణ యాజమానులు ప్రభుత్వ సంస్థలు నుండి కోట్ల రూపాయలు వసూలు చేసుకుని జగన్ సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు తప్ప కార్మికులకు ఒక రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని నేడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన నేతలు అధికారంలోకి రాగానే అవన్నీ మరిచి పోయా రన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో జరగనున్న రాష్ట్ర శాసనసభ సమావేశాలలో సంక్షేమ బోర్డు పునరుద్ధరించి ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా బోర్డు ద్వారా కార్మిక స్కీంలు ప్రయోజనాలు అమలు చేయాలని, బోర్డు నుండి గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను, రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నుంచి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ బోర్డుకి రావలసిన వాటాను తెలంగాణ ప్రభు త్వం నుండి రప్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా నాయకులు మద్దాల రాము, శ్రీ దుర్గాదేవి తాపీ పనివార్ల సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, నాయకులు ఎం.రాము, కాండ్రేగుల రామ అప్పారావు, మొల్లేటి వాసు, సూరిశెట్టి సైదు నాయుడు, మద్దాల సీతారాం, భానుజీ, ఆడారి సురేష్, చిన్న అప్పారావు, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అందరూ కృషి చేయాలి : దొడ్డి శ్రీనివాసరావు

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త



మునగపాక మండల తెలుగుదేశం పార్టీ సమావేశం శుక్రవారం కోపరేటివ్ ఆవరణలో దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు గతం కంటే అధిక సంఖ్యలో చేయాలని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి సమావేశం అని అన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ మండలంలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో, అధికార బదిలీలు విషయంలో, తెలుగుదేశం పార్టీ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులకు సముచిత స్థానం కల్పించడానికి ఈ చర్యలు దోహదపడతాయని అం దుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కి మండల తెలుగుదేశం పార్టీ కమిటీ నాయకులు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకి పూర్తి సహాయ సహకారాలు అందించి మునగపాక మండల అభివృద్ధికి అందరూ భాగస్వామ్యం కావాలని మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో నాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో ఆమోదాన్ని తెలియజేశారు. ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం సభ్యత నమోదు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన పనులను పలుకు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆడారి మంజు, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, కొర్రపాటి వీర రాజశేఖర్, డొక్కా నాగభూషణం, కాండ్రేగుల నాయుడు, కర్రి రామ నాగేశ్వరరావు, మల్ల నరసింగరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో అమరావతిని జయప్రదం చేయండి : కృష్ణ స్వరూప్

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ అమలుకు వ్యతిరేకంగా డిసెంబర్ 19న ఛలో అమరావతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమానికి తరలి రావాలని దళిత బహుజన పార్టీ డిబిపి జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. శుక్రవారం పాయకరావుపేటలోని పరివర్తన నిలయంలో జరిగిన కార్యక్రమంలో ఛలో అమరావతికి సంబంధించిన గోడపత్రికను కృష్ణ స్వరూప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వర్గీకరణ క్రిమిలేయర్ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి ఎన్డీఏ రాష్ట్ర సర్కార్ వివరిస్తుందని ఆరోపణలు చేసారు. దళితులను రాజ్యాధికారంను సాధించకుండా సామాజికంగా అణిచి వేయడానికి మనువాద దోపిడీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేసారన్నారు. దళితులను విద్యా, ఉద్యోగ, జీవన రంగాల్లో అవకాశాలను రానీయకుండా దెబ్బతీసి భవిష్యత్తు లేకుండా చేయడానికి పాలకులు సిద్ధం అయ్యారని ఆందోళన వ్యక్తం చేసారు.రాజ్యాంగం కల్పించిన దళితుల రిజర్వేషన్లు, పలు సంక్షేమ పథకాలను రద్దు చేయడానికే క్రిమిలేయర్ విధానం ను తీసికొచ్చారని విమర్శ చేసారు. మన హక్కుల రక్షణ కోసం దోపిడీ పాలకుల పైన పోరాటం చేయకపోతే బానిసత్వం తప్పదన్నారు. పార్టీ రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బోడపాటి రమణ బాబు, అనకాపల్లి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త



నియోజకవర్గం రాంబిల్లి మండలంలో వెల్చూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయికి 10 సం.లు కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



గంజాయి కేసులో ముద్దాయికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా ను విధిస్తూ చోడవరం పదవ అడిషనల్ సెషన్స్ జడ్జి కె.రత్నకుమార్ తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడైన గాడి శ్రీనుపై ఈ తీర్పు వెల్లడించారని తెలిపారు. తేది.17.01.2015న ఉదయం 07.30 గంటల చీడికాడ పోలీస్ వారికీ రాబడిన సమాచారం మేరకు ఎస్సై డి.విశ్వనాథం తన సిబ్బందితో ఉదయం 8గంటలకు చీడికాడ మండలం, చుక్కపల్లి గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు అనుమానస్పద వ్యక్తులు రెండు మోటార్ సైకిల్స్ పై వస్తున్న వారిని తనిఖీ చేయగా అందులో రెండు మూటల్లో 30 కేజీల గంజాయి ఉండగా చీడికాడ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసారని అన్నారు. సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

## వెంకట్రావు బాగున్నావా.. నీకు మంచి భవిష్యత్తు ఉంది : విజయసాయిరెడ్డి

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



వెంకట్రావు బాగున్నవా? నీకు మంచి భవిష్యత్తు ఉందంటూ ఆప్యాయతగా పలకరించి మాట్లాడిన వ్యక్తి రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి కో-ఆర్డినేటర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి.! పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ పార్టీ నాయకులు చెంగల వెంకటరావు విశాఖలోని ఆయనను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసిన సందర్భంలో పలకరిస్తూ పాయకరావుపేట నియోజవర్గానికి సంబంధించిన పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటరావుతో మాట్లాడిన విజయసాయిరెడ్డి రానున్న కాలంలో మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టిన ఉన్నారని, అందులో భాగంగా ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడే విధంగా పనిచేసేటట్లు చూడాలని చెప్పినట్లు తెలిసింది.! ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్‌గా రెండోసారి నియమితులైన సందర్భంగా విజయసాయిరెడ్డిని చెంగల వెంకటరావు సత్కరించారు.

## కాలినడకన శబరిమలకు అయ్యప్ప భక్తులు

కసింకోట, నవంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామం నేరుగా కాలినడక అయ్యప్ప భక్తులు అయ్యప్ప నామస్మరణతో శుక్రవారం వెళ్లారు. విశాఖపట్నం మురళి నగర్ ప్రాంతానికి చెందిన శ్రీ మణికంఠ సేవా సంఘం ఆధ్వర్యంలో 70 మంది అయ్యప్ప భక్తులు మాలాధారణ చేశారని తెలిపారు. ఈ దీక్షలో భాగంగా గురువారం విశాఖపట్నం నుండి బిల్లంగి శ్రీనివాసరావు, వై వెంకట్రావ్, ఎస్ హరికుమార్, కె.తులసి రమేష్ లో 16వ జాతీయ రహదారి గూండా కాలినడకన శబరిమల దర్శనానికి బయలుదేరారు. వీరికి దారి పొడవునా అయ్యప్ప భక్తులు స్వాగతం పలికి తమ భక్తిని చాటుకున్నారు. కాగా వీరు రోజుకి సుమారు 40 కిలోమీటర్లు నడక సాగించి ఏదో ఒక దేవాలయంలో ఆశ్రయం పొందుతున్నట్టు అయ్యప్ప భక్తులు చెప్పారు. 40 రోజులపాటు కాలినడకన ఈ యాత్ర కొనసాగుతుందని వారు చెప్పారు, దీక్ష పూర్తి అయిన తర్వాత పంబ వద్ద ఇడిముడి కార్యక్రమం చేసుకుంటామని తాము శబరిమల వెళ్లేసరికి సంఘంలో ఉన్న మిగిలిన అయ్యప్ప భక్తులు అంతా కలుసుకొని మొక్కులు చెల్లించుకొని దీక్ష విర్మిస్తామనివారు చెప్పారు.

## ఉద్యానవన పంటలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి.. రైతులకు అవగాహన

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



జీడి, మామిడి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్‌పై నక్కపల్లి, పాయకరావుపేట ఉద్యాన శాఖ అధికారి శ్రీను ఆధ్వర్యంలో మండలంలోని దోనివాని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం ఆ శాఖ సీఈఓ గింజాల అప్పారావు సారథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో అప్పారావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం జీడి, మామిడి రైతులకు పంట నష్టం జరిగితే నష్టపరిహారం చెల్లించే విధంగా క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవడం వలన రైతుకు మంచి లాభం చేకూరుతుందని తెలిపారు. ఒక రైతు ఎకరాకి 1540 రూపాయలు చెల్లించినట్లయితే జిడి,మామిడి పంట నష్టం జరిగినట్లయితే రైతులకి 30,800 రుపాయలు అందించడం జరుగుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యానవన రైతులు ఈ నెల 15వ తేది లోపు క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని సుచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి, సచివాలయ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న హార్టికల్చర్ సిబ్బంది, జీడి మామిడి ఉత్పత్తిదారుల రైతు సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన సినిమాకు క్లాప్ కొట్టి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పీలా

కశింకోట, నవంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని నరసింగబిల్లి గ్రామంలో నూతన చలనచిత్రానికి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ముహూర్తానికి క్లాప్ కొట్టి ప్రారంభించారు. తపస్వి ఆర్ట్ క్రియేషన్ బ్యానర్‌లో పల్లా శ్యామల, చాందినీలు ప్రొడక్షన్ నెంబర్ 1 ప్రారంభించారు. ఈ చలన చిత్రనికి పల్లా అనిల్ కుమార్ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. గ్రామంలోని నూకాంబికా అమ్మవారి ఆలయంలో చిత్ర ప్రారంభ సన్నివేశం చిత్రీకరించారు. ఈ చలనచిత్రంలో హీరో హీరోయిన్లుగా పల్లా నాగు, ఆద్యారెడ్డి నటిస్తున్నారు. వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఈ సంస్థ విజయ వంతంగా మరెన్నో చిత్రాలు నిర్మించాలని పీలా వారిని ఆశీర్వదించారు. ఇంకా అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికానా బాబురావు, తెలుగుదేశం నాయకులు వేగి గోపికృష్ణ, కాయల మురళి, పంచదార సూరిబాబు, పళ్ళ దుర్గారావు, కోన సత్యనారాయణ, నర్సంగపల్లి సర్పంచ్ కోన అరుణ నాగేశ్వరావు తదితరులు ముహూర్తపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హాకీ రాష్ట్రస్థాయి క్రీడలలో వెంకటేశ్వర స్వామి అవతారంలో హాకీ క్రీడాకారుడు

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నక్కపల్లిలో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల్లో ఒక క్రీడాకారుడు వెంకటేశ్వర స్వామి అవతారం ఎత్తి క్రీడాకారులకు దర్శనమిచ్చారు. ఎస్.రాయవరం మండలం పెద్దగుమ్మలూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న ధూళి మనోజ్ నక్కపల్లిలో జరుగుతున్న బాలుర, బాలికల రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్లో కనిపించడంతో ఒక్కసారిగా విద్యార్థులు ఆశ్చర్యానికి గురయ్యారు పెదగుమ్ములూరు ఈ రూపంతో మనోజ్ హాకీ క్రీడల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు అభినందించారు.

## కొంగ సింగిలో ధ్వజస్తంభ స్థాపన

గొలుగొండ, నవంబర్ 8, ప్రభాతవార్త



కొంగ సింగి గ్రామంలో శివాలయం వద్ద ధ్వజ స్తంభ స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ చెల్లూరు సత్యనారాయణ, సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో శుక్రవారం ధ్వజస్తం భాన్ని స్థాపించారు. సత్యనారాయణ స్వయంకృషితో ఏర్పాటు చేసిన ఈ మహత్తర కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలు తమ వంతు సహకారం అందిం చడంతో శివాలయం ఎదుట ధ్వజస్తంభ ఏర్పాటు జరిగిందని తెలిపారు. వేదమంత్రాలతో గ్రామస్తులం దరి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభ స్థాపనను ఘనంగా జరిపించారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసి భక్తులకు వడ్డించారు. సర్పంచ్ ఎలమంచిలి నూక రత్నం, వరహాల మూర్తి, మాజీ ఎంపీటీసీ లగుడు శ్రీనివాసరావు, కసవరాజు సూర్య ప్రకాష్, సకిరెడ్డి మణిబాబు, జనసేన నాయకులు చెల్లూరు మరిడేశ్వరరావు, కసవరాజు సత్యనారాయణ, కసవరాజు వెంకటరమణ బాబు, కసవరాజు సత్యనారాయణ, కసవరాజు బాబురావు, కుసిరెడ్డి మల్లేశ్వరరావు, గ్రామ ప్రజలు,పెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## కొత్తపల్లి, ఉగ్గినపాలెం గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు

కసింకోట, నవంబర్ 8, ప్రభాతవార్త



మండలంలో కొత్తపల్లి, ఉగ్గిన పాలెం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. రీ సర్వే, గ్రామ సమస్యల పరిష్కార నిమిత్తం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి దరఖాస్తులు రెవెన్యూ అధికారులు స్వీకరించారు. ఈ రెండు గ్రామాల నుండి సుమారు 500 దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మీ గునయ్య నాయుడు, పరవాడపాలెం సర్పంచ్ బలిజ ముసలి నాయుడు రెవెన్యూ అధికారులు డీటీ భాస్కర్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉపాధ్యాయుడు రామారావు ఎంపిక

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయుడు రామారావు ఎంపికయ్యారు విశాఖపట్నం పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్స్ నందు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారిచే నిర్వహించబడిన జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలనందు 50 సంవత్సరాల వయసులో కేటగిరీలో ఐదు కిలోమీటర్లు నడక నందు ప్రథమ స్థానం, 400 మీటర్స్ రన్నింగ్ నందు ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు ఎస్. రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆంగ్లభాష ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బొజ్జా రామారావు డిసెంబర్ నెల 14 ,15 తేదీలలో గుంటూరు జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.రామారావు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మండలానికి చెందిన ఉపాధ్యాయుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు రామారావును పిఆర్‌టియు మండల అధ్యక్షులు భద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సమన్వయకర్త సత్యనారాయణలు అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.క్రీడలు శారీరక మానసిక ఆనందాన్ని ప్రసాదిస్తాయని అందరూ క్రీడలు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.

## నేడు మున్సిపాలిటీ పరిధిలో కొన్ని వార్డులకు మంచినీటి కుళాయిలు సరఫరా అంతరాయం

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సరఫరా చేసే సోమదేవుపల్లి హెడ్ వర్క్స్ నుండి మంచినీటిని సరఫరా చేయు ఆర్డబ్ల్యూఎస్ పంపింగ్ లైన్ వద్ద మరమత్ గురికావడంతో మున్సిపాలిటీ పరిధిలో కొన్ని వార్డులకు మంచినీటి సరఫరా నిలువు వేయబడునని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. వార్డు నెంబరు నాలుగు నుండి 8, 11, నుండి 14,17,18,24,25, వార్డులకు పాత వీధి, తులసీ నగర్, కాకి వాని వీధి, కుమ్మరి వీధి, భవన ఋషి ఏరియా, కోర్టు ఏరియా, నాగేంద్ర కాలనీ, కోర్టు పేట, కొత్తపేట, భవనం వీధి, రాంనగర్, ఏఎస్ఆర్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, ప్రాంతములకు మంచినీటి సరఫరా జరగదని తెలిపారు. ఈ ప్రాంతాలకు వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీటి సరఫరా చేయబడినని తెలిపారు. పట్టణపుర ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త



నియోజవర్గం అచ్యుతాపురం మండలం దిబ్బ పాలెం సర్పంచ్ దిగు మూర్తి లక్ష్మి, రెండో వార్డ్ మెంబర్ గుర్రం సూరిబాబు, 10వ వార్డు మెంబర్ పినపల్లె లక్ష్మి, వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. రామదాసు ఆధ్వర్యంలో వీరికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎక్స్ ఎంపీటీసీ తుమ్మల రాజు జనసేన పార్టీ అధ్యక్షులు లాలం తాతారావు వార్డు మెంబరు రమేష్ జనసేన పార్టీ నాయకులు లాలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

**సాగునీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలి : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త



జిల్లాలో యాభై మంది పైబడి జనాభాగల ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో డుమా, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖలవారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలనన్నారు. అన్ని శాఖల అధికారులకు వచ్చే సమావేశానికి పూర్తి చేయాల్సిన లక్ష్యాలను నిర్దేశించవలసినదిగా జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. లక్ష్యాలు పూర్తిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలో జరిగే అన్ని అభివృద్ధి పనులను మండల అభివృద్ధి అధికారి పర్యవేక్షించాలని, పూర్తిచేయుటకు భాధ్యత తీసుకోవాలని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను నవంబరు 15వతేదీ నాటికి నూరుశాతం ప్రారంభించాలని, 31వ తేదీనాటికి 75శాతం పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 50 మందికి పైబడి జనాభాగల ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డుసౌకర్యం కల్పించుటకు పనులు గుర్తించి పూర్తిచేయాలని తెలిపారు. రోడ్లు భవనాల శాఖకు గుంతలు పూడ్చే పనులకు సంబంధించి జిల్లాకు మంజూరయిన 534 లక్షల రూపాయలు విలువచేసే 74 పనులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలోనే ప్రారంభించారని, రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి జిల్లాలో కోటి ఇరవై రెండు లక్షల మందికి పని కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు తొంబైనాలుగు లక్షల అరవై అయిదు వేల మందికి పని కల్పిండం జరిగిందని, మిగిలిన లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి నూరు రోజుల పనిదినాలు కల్పించవలసిన లక్ష్యంలో పది శాతం మాత్రమే లక్ష్యం చేరుకోవడంపై అసంతృప్తి వ్యక్తంచేసారు. ప్రతి కుటుంబానికి నూరు రోజుల పనిదినాలు కల్పించాలని, ఇంటి నిర్మాణానికి తొంబై పనిదినాలు లక్ష్యం కూడా పూర్తిచేయాలని, ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నాటికి లక్ష గృహాలు పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించారని, జిల్లాకు 6067 గృహాలు లక్ష్యం నిర్ణయించారని, ఇప్పటివరకు 1692 గృహాలు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 4375 గృహలను డిశంబరు 31నాటికి శతశాతం పూర్తిచేయాలని, అందుకు గాను ప్రణాళిక ప్రకారం ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సిహెచ్.ఎస్. ఆర్.ఎన్.వి. రమేష్, డుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్.పూర్ణిమాదేవి, మండల అభివృద్ధి అదికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## చేపల వలలో చిక్కిన కొండచిలువ

**సురక్షిత అటవీ ప్రాంతంలో విడుదల చేసిన అటవీ శాఖ అధికారులు**

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త



మునిసిపాలిటీ పరిధిలో కొత్త ఎర్రవరం వద్ద కాలవలో చేపలు పడుతుండగా వలలో చిక్కిన కొండచిలువ. స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా సెక్షన్ ఆఫీసర్ బివి రమణ తన సిబ్బందితో కొండ చిలువను పట్టుకొని ప్రాంతంలో సురక్షితంగా వదిలి వేశారు. ఆర్ గోవిందు స్థానికులు పాల్గొన్నారు.

## నాతవరం ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

నర్సీపట్నం, నవంబర్ 8,ప్రభాతవార్త




విద్యార్థినీలను దూషిస్తున్న నాతవరం ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ను తక్షణమే సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సీపట్నం డివైఎస్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల చేత మరుగుదొడ్లు కడిగించడం అన్యాయ మన్నారు. అలానే పురుగులు ఉన్న అన్నాన్ని విద్యార్థులు పెట్టడం దారుణమని చెప్పారు. ఏ విద్యార్థి అయినా పరిస్థితులు బాగోలేదని ఎదిరిస్తే వాళ్ళను కొట్టి నోరు మూయించే పరిస్థితి ఉందన్నారు. కావున తక్షణమే వార్డెన్ ను మార్చాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా పోతురాజు



డుంబ్రిగూడ రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త

సిపిఎం మండల ప్రధాన కార్యదర్శిగా ఎస్‌బి పోతురాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల కేంద్రంలో జరిగిన 8వ మహాసభలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కే సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అప్పల నరస జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. అందులో మండల ప్రధాన కార్యదర్శిగా ఎస్‌బి పోతురాజును రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా టి సూర్యనారాయణ, పి.సురేష్ కుమార్, పి సత్యనారాయణ, పి మత్తు, వి సింహాచలం, జి మహేశ్వరావు, ఎం రామచందర్, కే రామకృష్ణ, ఎస్ గురుమిసింగ్, బి కోటి బాబు, పి అచ్చుమ్మను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మండలంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## 40 దేవాలయాలకు పూజా సామాగ్రి పంపిణీ



రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా 40 దేవాలయాలకు పూజా సామాగ్రిని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వలంటీర్, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు శుక్రవారం పంపిణీ చేశారు. గొబ్బిల మడుగు గ్రామంలో పూజా సామాగ్రిని సూరిబాబు అందించారు. ప్రతీ ఆలయంలో దీప, దూప, నైవేద్యాలతో నిత్య పూజలు జరగాలని తమ ట్రస్ట్ కృషి చేస్తుందని సూరిబాబు వివరించారు. ఈకార్యక్రమంలో తాము సూరిబాబు చిల్లా శ్రీనివాస్, సోర్లం శ్రీను, బోరగా రామకృష్ణ, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి వేడుకలు.. వాలీబాల్ టోర్నమెంటు ప్రారంభం

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు శుక్రవారం గడు ఓకుర్తి పంచాయితీ దోనెలపాలెంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన ఉత్సవ సమితి అధ్యక్షులు తాము సూరిబాబు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలను వేశారు. అనంతరం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును సర్పంచ్ సవిరాల చంద్రుడు, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ జయంతిని పురస్కరించుకుని మూడురోజులు పాటు జరిగే మండల స్థాయి టోర్నమెంటులో విజేతలకు బహుమతులను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిర్సా ముండా ఉత్సవ సమితి అధ్యక్షులు తాము సూరిబాబు, సర్పంచ్ సవిరాల చంద్రుడు, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మైలబోయిన వెంకటరమణ, సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, ఈకా చిన్నాలు దొర, కానెం బాబ్జి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పథకాల పనులు వేగవంతం



రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త

మండలంలో 10 గ్రామాల్లో త్రాగునీటి పథకాల పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు రూరల్ వాటర్ సప్లైస్ ఏ.ఇ సీతారాంనాయక్ అన్నారు. అమినాబాద్ గ్రామంలో రూ.32.80 లక్షలు, అమినాబాద్ కాలనీ గ్రామంలో రూ.28.50 లక్షలు, చెరుకుంపాలెం రూ.36.90 లక్షలు, వెలగలపాలెం రూ.28.80 లక్షలు, కరుదేవపాలెం రూ.30.90 లక్షలు, బూసులపాలెం రూ.22.70 లక్షలు, గడుఓకుర్తి రూ.16.50 లక్షలు, చిన్నయ్యపాలెం రూ.34.50 లక్షలు, కొమరాపురం రూ.29.70 లక్షలు, వాతంగి రూ.28.90 లక్షలు అంచనా వ్యయంతో పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. తాగునీటి పైపులైన్లు పనులు బడదనాంపల్లి, బట్టావారివీధి గ్రామాల్లో జరుగుతున్నట్లు సీతారాం నాయక్ అన్నారు.

## ఆదివాసి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం చేయకపోతే, ఛలో అసెంబ్లీ

పాడేరు, నవంబర్8, ప్రభాతవార్త




ఆదివాసీలకు నూరు శాతం రిజర్వేషన్ కల్పించాలి.. ఆదివాసి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం అమలుచేయాలని దీనిపై అసెంబ్లీలో చట్టం చేయాలనీ.. గిరిజన స్పెషల్ డిఎస్సితో ఏజెన్సీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ 'ఛలో ఐటిడీఏ' ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి ఐటిడీఏ వరకు భారీ ర్యాలీగా వెళ్లి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. దీంతో ఛలో ఐటిడీఏ విజయవంతం అయింది. ఛలో ఐటిడీఏ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల దేవ్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణలు మాట్లాడుతూ గిరిజన స్పెషల్ డిఎస్సితో ఏజెన్సీ ప్రాంతాల్లో ఖాళీ టీచర్ పోస్టు భర్తీ చేయాలని, ఆదివాసి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం చేయకపోతే ఛలో అసెంబ్లీ చేపడతామని వారు హెచ్చరించారు. అలాగే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16347 టీచర్ పోస్టులు భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని షెడ్యూల్ ఏరియాలో నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ను 2020లో సుప్రీమ్ కోర్టు రద్దు చేసిన తర్వాత ప్రభుత్వం పునరుద్ధరణ చేయకుండనే జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆదివాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ద్వారా ఏజెన్సీలో గిరిజన సంక్షేమ, ప్రభుత్వ, జిల్లా పరిషత్‌లో పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీలు భర్తీకి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసే ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. నూరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ద్వారానే ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ల పోస్టు భర్తీ చేయాలని గురుకులం (బ్యాక్‌లాగ్) నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం జనరల్ డిఎస్సీలో గురుకులం పోస్టులను కూడ విలీనం చేసింది. గిరిజన గురుకులాలకిని ఉన్న స్వయం ప్రతిపత్తిని కూడా లెక్కచేయకుండా వికలత్వంగా ప్రభుత్వం పిజిటి 58 పోస్టులు, టిజిటి 446 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం దారుణం. గిరిజన గురుకులంలో జోనల్ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తారు. కాని జనరల్ డిఎస్సీ మాత్రం జిల్లా యూనిట్గా నోటిఫికేషన్ జారీ చేసియున్నారన్నారు. నవంబర్ 11న ప్రభుత్వం నిర్వహించే అసెంబ్లీ సమావేశం లో ఏజెన్సీ ప్రాంతాలో స్థానిక ఆదివాసులకు నూరు శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కోసం షెడ్యూల్ ఏరియా ఉద్యోగ,ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని బాలదేవ్,రాధాకృష్ణ కోరారు. అన్ని ప్రజాసంఘాలతో చర్చిస్తున్నాం ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఛలో అసెంబ్లీ ..బంద్ కూడా చేయడానికి వెనకాడబోమని వారు హెచ్చరించారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ధర్మన పడాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పాంగి జీవన్ కృష్ణ, కార్తీక్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష ,కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణ, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వంతాల నాగేశ్వరరావు, ఏబివైఫ్ నాయకులు లక్ష్మణ్ రావు, చంటి, ఆదివాసి మహిళా సంఘం నాయకురాలు హైమావతి, గిరిజన మహిళా సంఘం లత, ఏఐటీయూసీ నాయకులు అమర్, రాజుబాబు, గిరిజన సంఘం జిల్లా నాయకులు కృష్ణారావు, లక్కు, ఆదివాసి సేన నాయకులు రాజుబాబు, జన విజ్ఞాన వేదిక నాయకులు జంపరంగి ఆనంద్, మాతృభాష విద్యావాలంటర్ల అధ్యక్ష కార్యదర్శులు కోర్ర శ్రీను, మర్రి చిట్టిబాబు, నిరుద్యోగులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీశ్రీశ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో అన్న సమారాధన

పాడేరు,నవంబర్8,ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అన్నదాన కార్యక్రమానికి పాడేరు కాంట్రాక్టర్ ప్రభాకర్ రావు సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ చేతులు మీదగా ప్రారంభించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, దన్నేటి పలాసి రాము, కొణతాల సతీష్ ,లకే రత్నబాయి, మెకానిక్ రమణ, కారం దేముడు, తమర్భ కుమార్, వర్తన సోమేశ్ కుమార్, అప్పలరాజు, ఎం ఎస్. టైలర్ తిరుపతి, సాంబమూర్తి, అలాగే మహిళా సేవకులు వర్తన అమరావతి, కొట్టగుల్లి పద్మ, విశాలమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వివోఏలు వినూత్న నిరసన

అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త




వివోఏలకు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, వివోఏల ఆరు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, లాంగ్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అరకులోయలో వివోఏలు వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా అరకులోయలో దుకాణాల వద్దకు వెళ్లి బిక్షాటన చేపట్టారు. వివోఏలు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే వివోఏ లకు మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కులర్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఇటీవల గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మంత్రి మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కులర్ ఆధారంగా మూడు సంవత్సరాలు పూర్తయిన వివోఏ లను మార్చుకోవచ్చని ప్రకటన చేశారన్నారు. ఈ ప్రకటనతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల వి వో ఏ లను తొలగిస్తున్నట్లు వారు చెప్పారు. టిడిపి పార్టీ హామీ మేరకు ఈ సర్కిలర్ ను రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని, లాంగ్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



## మీకోసంకు 142 అర్జీలు

పాడేరు, నవంబర్8,ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 142 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ. కె.పద్మలత సంయుక్తంగా అర్జీదారుల నుండి 142 వినతులను స్వకరించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి అధికారులు చొరవ చూపించాలన్నారు. నిర్ణీత కాల పరిమితిలో ఫిర్యాదులను పరిష్కారం చూపాలన్నారు. పాడేరు మండలం తోటల మామిడి గ్రామస్తులు పొంగి నాగేశ్వరరావు, పాంగి కృష్ణారావు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ చీడిపుట్టు గ్రామం ఎం.పి.పి పాఠశాలకు పక్కా భవనం, కిచెన్ షెడ్డు, మరుగు దొడ్లు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. పెదబయలు మండలం జర్సింగి గ్రామానికి చెందిన జె.కృష్ణారావు, అల్లం, వెల్లులి పేస్ట్ తయారీ యూనిట్ మంజూరు చేయాలని దరఖాస్తును అందజేసారు. చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ రేగళ్లు గ్రామస్తుడు మర్రి శ్రీను చెక్ డ్యాం మరమ్మతులు చేపట్టి సాగునీటి సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. డుంబ్రిగుడ మండలం కొర్రాయి సర్పంచ్ పూజారి కొములు కొర్రాయి ప్రదాన రహదారిలో వంతెన నిర్మాణానికి 2021 శంకుస్థాపన చేసారని నేటికి పనులు ప్రారంభించలేదని వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. పెదబయలు మండలం కిముదుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు వంటారి చంటిబాబు మూడు చక్రాల స్కూటీ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కూనిశెట్టి చిన తాతయ్య వినతి పత్రంలో పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు జి.డేవిడ్ రాజు, కె.వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, ఎల్‌డిఎం మాతునాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి ఉప సంచాలకులు ఎల్.రజని, ఐసిడిఎస్ పి.డి. సూర్యలక్ష్మి, ఎస్.డి.సి భవాని, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత పాల్గొన్నారు.

## సచివాలయ హెల్త్ సెక్రటరీల సమస్యలు పరిష్కరించండి.. జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో సచివాలయం హెల్త్ సెక్రటరీల సమావేశం సీఐటీయూ నాయకులు ఎల్ సుందర్రావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సచివాలయ హెల్త్ సెక్రటరీ సమస్యలను ఎవరు పట్టించుకోవడంలేదని ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కావడం లేదని వ్యక్తం చేశారు. ముఖ్య సచివాలయం హెల్త్ సెక్రటరీలు సచివాలయంలోనే ఫేషియల్ అటెండెన్స్ వెయ్యాలని నిబంధన వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,, వైద్య ఆరోగ్యశాఖ విదులే వేరే శాఖకు సంబంధించిన అదనపు విధులను కూడా చేయాలని సచివాలయం సిబ్బంది చెబుతున్నారని విధి నిర్వహణలో పాల్గొనలో తెలియని పరిస్థితి ఉందని, వైజాగ్ శాఖలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు యూనిఫామ్ ఎలమంచి ఇస్తుండగా అదే సాకులు ఎదురుచూస్తూ నిర్వహిస్తున్న సచివాలయం హెల్త్ సెక్రటరీలకు మాత్రం యూనిఫాంలు ఇవ్వకపోవడం దారుణమైన విషయమని వెంటనే ఇవ్వాలని, హెల్త్ సెక్రటరీ లకు ప్రమోషన్ కల్పించాలని, 6 సీనియర్ లిస్టులో జరుగుతున్న అవకతవతాల విషయమై పలుమార్లు అధికారులకు తెలియపరిచిన నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని కావున తక్షణమే ఈ సమస్యలపై దృష్టి సారించకపోతే హెల్త్ సెక్రటరీ అందరు కూడా నిరసన కార్యక్రమాలు చేయవలసి ఉంటుందని దానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు తెలియజేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎల్ సుందర్రావు మాట్లాడుతూ అల్లూరి జిల్లా హెల్త్ సెక్రటరీ లేక సమస్యలను వెంటనే అధికారులు పరిష్కారం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే రానున్న రోజుల్లో ఉద్యమం చేయాల్సి వస్తుందని స్థానిక అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పత్రిక ముఖ్యంగా డిమాండ్ చేశారు. నూతన కార్యవర్గంగా అల్లూరి జిల్లా హెల్త్ సెక్రటరీల గౌరవ అధ్యక్షులుగా శెట్టి నాగరాజు సిఐటియు, అధ్యక్షురాలుగా ఎంవివిఎస్ కుమారి, ప్రధాన కార్యదర్శిగా తులబోతి, కోశాధికారిగా అంబికా, ఉపాధ్యక్షురాలుగా కృష్ణవేణి సహాయ కార్యదర్శిగా అనిత రాణి, 11 మండలాల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొన్నారు.

## ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన వివోలు

డుంబ్రిగుడరూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త



మూడేళ్ల కాల పరిమితిని విరమించుకోవాలని స్థానిక మండల కేంద్రంలో ఐకెపిలో పని చేస్తున్న వీఏవోలు చేపట్టిన రిలే దీక్షలు మూడో రోజు శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అందుబాటులో లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి విజయ్ కు వినతిపత్రం అందజేశారు. వీరి ఆందోళనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీలో పాల్గొని సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కరరావు, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు వి జమున, కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రతినిధి పి చిన్నస్వామి, ఆ పార్టీ నాయకులు, మండలంలోని వివోలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీచర్ రాకపోతే ఐటీడీఏ ముందు గ్రామస్తులతో వంటావార్పు..ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

పాడేరు,నవంబర్8,ప్రభాతవార్త




పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీ జూడూరు గ్రామస్తులతో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తూ రోడ్డుపై బైఠాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పాలికి లక్కు మాట్లాడుతూ మీకోసంలో దరఖాస్తు పెట్టి మూడు నెలలు కావస్తున్నా ఒక ఆదిమ జాతి గ్రామానికి ఉపాధ్యాయుని నియమించకపోవడం సిగ్గుచేటు అది కాక అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో జిల్లాకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోనే ఉపాధ్యాయులను పంపించ లేకపోతే మారుమూల గ్రామంలో ఉపాధ్యాయులను ఎలా పంపిస్తారు? ఇది పూర్తిగా జిల్లా విద్యాశాఖ అధికారి లోపంలోని భావిస్తున్నాం. తక్షణమే జూడూరు గ్రామానికి టీచర్ని నియమించాలని డీఈఓకి అలాగే ఐటిడిఎపిఓకి వినతి పత్రం అందించడం జరిగింది. స్పందించిన ఐటీడీఏ పీవో సోమవారం కల్లా టీచర్ని ఆ గ్రామానికి పంపించాలని పాఠశాలలో విధులు నిర్వహిస్తు పత్రికలో వేయాలని లేకుంటే ఆయన్ని సస్పెండ్ చేస్తానని చెప్పడం జరిగింది. ఈ రోజు వరకు పనిచేయని జీతం కట్ చేస్తానని మరొక ఉపాధ్యాయుని ఆ ప్లేస్లో నియమిస్తానని హామీ ఇచ్చారు. ఆ గ్రామానికి టీచర్ రాకపోతే ఐటిడిఎపిఓకి ఫోన్ చేయమని హామీ ఇవ్వడం జరిగింది. దానితో ఐటీడీఏ ముందు జరిగిన ధర్నాలు విరమించుకోవడం జరిగింది. లేనియదల సోమవారం లోపు టీచర్ను నియమించకపోతే గ్రామస్తులు పిల్లల తో ఐటీడీఏ ముందు వంటావార్పు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధానంగా కార్యదర్శి బాల్ దేవ్ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నారావు, దూరు బుజ్జన్న బొంజు బాబు, ఈశ్వరరావు, సిరిసపల్లి శ్రీను జోదూరు గ్రామస్తులు బాబురావు రాజు కామేశ్వరరావు, కోమటిరావు రవి, అలాగే చిన్న పిల్లలు 28 మంది మొత్తం 60 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## 26న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నా జయప్రదం చేయండి : సిఐటియు

అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త



పాడేరు కలెక్టర్ కార్యాలయం వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న పెద్ద ఎత్తున జరగ నున్న ప్రదర్శన, మహా ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు అరకులోయలో శుక్రవారం గిరిజన సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ రంగం, పెయింటర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్దించాలని, కనీస వేతనం 26000 కార్మికులకు చెల్లించాలని, గిరిజన రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. జీవో నెం.3 పునర్దించాలని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించ చరాదని తదితర డిమాండ్లతో ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు గిరిజన రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అడవివరం అభివృద్ధి పనులు అంచనాలకు కమిషనర్ ఆదేశాలు

### 77 లక్షల అంచనా వేయడంతో పనులకు శ్రీకారం



సింహాచలం ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ 98వ వార్డులో అడవివరం అభివృద్ధి పనులు అంచనాలకు కమిషనర్ ఆదేశాల జారి జేశారు. స్థాయిసంఘం సభ్యుల సమావేశంలో 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం అభ్యర్థన మేరకు సుమారు 77.10 లక్షలవివిధ అంచనా వ్యయంతో పనులకు అంచనాలు తయారు చేయమని జి.వి.ఎం.సి కమిషనర్ ఆదేశాలు చేశారని వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం తెలిపారు. ఇందులో భాగంగా ప్రజల తక్షణ అవసరాల కోరకు తోలిపావంచా నుండి అడవివరం వరకు రిటైనింగ్ వాల్ ,చెక్క వల్స్ మరియు అప్రోచులు ,మరియు గాంధీనగర్లో సి.సిరొడ్డు సుమారు 40 లక్షలు అంచనాల వ్యయంతో నిర్మించుటకు 2022-2023 ఎ.ఓ.అర్ ఆధారంగా వార్డు కార్పొరేటర్ ప్రతిపాదనలు పరిశీలించి స్థల పరిశీలనలు జరిపి అంచనాలు వేయడం జరిగింది. పై పనులు జరిపించుటకు టెండర్లు ఆహ్వానించి స్థాయి సంఘం ఆమోదం కోరకు ముందుంచడం జరిగిందని వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం తెలిపారు.




## కొత్త ఖాతా వల్లే అంగన్వాడీల బిల్లులు జాప్యం : సి.డి.పి.ఓ ఎల్.దేవమణి

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త

ఏడాదిగా అంగన్వాడీలకు అందని బిల్లులుపై బైటాయింపు అంటూ వార్తలో వెలువడిన సమస్యపై రాజవొమ్మంగి ఐసీడీఎస్ సీడిపిఓ ఎల్.దేవమణి కారణాలను వెల్లడిస్తూ విచారణ ఇచ్చారు. గత ఏడాది డిసెంబరు నుండి ఈఏడాది జూన్ నెల వరకూ బడ్జెట్ రూ.5, 42, 455లు హెడ్ ఆఫ్ అకౌంట్ కొత్త కావడం, సి.ఎఫ్.ఎం. ఎస్. సాంకేతిక సమస్య, తాను జాబ్ కోర్స్ శిక్షణకు వెళ్లడం వల్ల బడ్జెట్ వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. ఈవిషయాన్ని వర్కర్స్ తెలిపామని సీడిపిఓ పేర్కొన్నారు. ఈఏడాది జూలై నుండి ఆగస్టు నెల వరకూ వచ్చిన బిల్లులు అంగన్వాడీ వర్కర్స్ వారి బ్యాంకు ఖాతాలో జమ చేసామని అన్నారు. బిల్లులు పెండింగ్ పై జిల్లా సంచాలకులు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

## ఆరోగ్య సమాజానికే శ్రమదానం

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



ఆరోగ్య సమాజం కోసం ప్రతీ శుక్రవారం చేపట్టే శ్రమదాన కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు కోరారు. శుక్రవారం రాజవొమ్మంగి అంగన్వాడీ కేంద్రం-2, అమ్మిరేకుల గ్రామ అంగన్వాడీ కేంద్రాలు వద్ద శ్రమదాన కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొన్నారు. చెత్త లేకుండా ప్రతీ గృహం వద్ద చేస్తే కొన్ని వ్యాధులు దరిచేరవని ఎంపీడీఓ అన్నారు. అమ్మిరేకుల గ్రామంలో గ్రామ సందర్శన చేసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతీ శుక్రవారం ప్రతీ గృహంలో నిత్యావసరాలకు వినియోగించే నీటి పాత్రలను శుభ్రంగా కడిగి అరబెట్టాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి డొక్కులు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి వాటివల్ల మలేరియా, ఇతర వ్యాధులు వస్తాయని అన్నారు. పరిసరాలు పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు, బాలశివప్రసాద్, అంగన్వాడీ వర్కర్స్, ఆశవర్కర్స్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అంగన్వాడి కార్యాలయాన్ని సందర్శించి పిల్లలు హాజరు, గర్భిణీ మహిళలు ఇచ్చే పోషకాహారం వివరాలు, మెనూ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రీ స్కూల్ నిర్వహణలో చిన్నారులు పఠనాశక్తిని ఎంపీడీఓ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్ర నిర్వహణపై వర్కర్ వసంతకుమారిని అభినందించారు. తమ పరిధిలో ఉన్న అందరికీ మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ సూచించారు.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు అరకు క్రీడ పాఠశాల విద్యార్థుల ఎంపిక



అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త

గుజరాత్ నడియాడ్ జంక్షన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 10వ తేదీ నుండి జరగనున్న 68వ ఎస్‌జిఎఫ్ ఆర్చరీ జాతీయ స్థాయి పోటీలకు ముగ్గురు అరకు క్రీడా పాఠశాల విద్యార్థులు ఎంపికేసినట్లు క్రీడా పాఠశాల ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి, కోచ్ లకే సూరిబాబు తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు అరకు క్రీడా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు చెప్పారు. కాగా జోగిం పేట డాక్టర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఈనెల 3, 4, 5 తేదీలలో జరిగిన 68వ ఎస్‌జిఎఫ్ ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీలలో అండర్-14, అండర్-17 విభాగాలలో అరకు క్రీడా పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. వారిలో ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. అండర్ 14 ఇండియన్ రౌండ్స్ విభాగంలో 6 తరగతి చదువుతున్న వి లలిత్ సాయి తేజ బ్రాంచ్ మెడల్ సాధించాడని, అలాగే 10వ తరగతి చదువుతున్న ఎస్ జై ప్రసాద్ అండర్ 17 ఇండియన్ గ్రౌండ్లో బ్రాంచ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. అంతే కాకుండా అండర్ 17 రౌండ్ రీ కార్వ్ విభాగంలో డి.గౌతమ్ బుద్ధ దేవ్ బ్రాంచ్ మెడల్ సాధించినట్లు తెలియజేశారు. ఇదిలా ఉండగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్, కోచ్, సిబ్బంది అభినందించారు.

## విడివికే ఉత్పత్తుల హబ్‌లు ఏర్పాటు చేయండి

### వీడివికే భవనాలు12 మరమ్మతులు చేపట్టండి : ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశం

పాడేరు, నవంబర్8,ప్రభాతవార్త



వన్ దన్ వికాస్ కేంద్రాలు భవనాలకు మరమ్మత్తులు చేపట్టి 12 వీడి వీకే హబ్‌లు ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం ప్రాజెక్టు అధికారి క్యాంప్ కార్యాలయంలో ఐటీడీఏ అధికారులు, వెలుగు అధికారులతో వీడికే ఉత్పత్తులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతపండు, పసుపు, కొండ చీపుర్లు, కాఫీ, అడ్డాకులు తయారీ లను వీడివికే కేంద్రాల ద్వారా విక్రయాలు చేపట్టాలని ఆదేశించారు. పాడేరు డివిజన్లో ఏర్పాటు చేసిన వీడివికే లలో గిరిజన ఉత్పత్తులను ప్రారంభించాలని పేర్కొన్నారు. ముందుగా పది విడివికే భవనాలను మనమత్తులు చేసి విడివికే హబ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మంజూరు చేసిన 106 వన్ దన్ వికాస్ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అడ్డాకుల తయారీ హబ్‌లు5, చీపుర్ల హబ్‌లు 2, చింతపండు హబ్‌లు 2, కాఫీ పౌడర్ తయారీ హబ్‌లు 3 ఏర్పాటు చేయాలని చెప్పారు. వందన్ వికాస్ కేంద్రాలను అభివృద్ధి చేసి గిరిజన మహిళలకు ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఏ పిడి వి.మురళి, వెలుగు ఏపీఎంలు వి.ఎస్.ప్రసాద్, సిబ్బంది శంకర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోటీకి సిద్ధమవుతున్న దత్తాత్రేయ

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండి పెండెంట్ అభ్యర్థిగా రాజవొమ్మంగి గ్రామానికి చెందిన నోరి దత్తాత్రేయ పోటీకి సిద్ధమవుతున్నారు. సామాజిక కార్యకర్త, న్యాయవాదిగా దత్తాత్రేయ అందరికీ సుపరిచితులు. సమాజంలో పట్టబద్రుల నిరుద్యోగ సమస్యల మీద పూర్తి అవగాహన కలిగియున్న దత్తాత్రేయ పోటీపై రంపచోడవరం నియోజకవర్గంలో ఆశక్తికరంగా మారింది.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేక్ పీర్ టీం రెండు రోజులు పర్యటన



పాడేరు, నవంబర్8, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేక్ పీర్ టీం రెండు రోజులు పర్యటనలో భాగంగా శుక్రవారం కళాశాల ను సందర్శించి కళాశాలలో ఉన్న క్యాంటీన్‌ను కంప్యూటర్ సైన్స్ విభాగమును కళాశాల ఆఫీసును ఎన్ఎస్ఎస్‌లో ఉన్న రెగ్యులర్ కార్యక్రమాలు స్పెషల్ క్యాంపులో గూర్చి అడిగి తెలుసుకున్నారు. కళాశాల జిమ్మును పరిశీలించి ఫిజికల్ డైరెక్టర్‌కు పలు సూచనలు చేశారు. తరువాత కళాశాలలో ఉన్న గార్డెన్‌ను పరిశీలించారు. మెడిసిన్ ప్లాంటేషన్ను వర్మి కంపోస్ట్‌ను నైపుణ్యాభివృద్ధి ల్యాబ్‌ను జవహర్ నాలెడ్జ్ సెంటర్‌ను పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థులతో మరియు పూర్వ విద్యా ర్థులు, తల్లిదండ్రులతో సమావేశపరిచి కళాశాలలో ఉన్న సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ రెండు రోజులు పర్యటనలో భాగంగా ఈ బృందం పరిశీలించిన విషయాలను ఒక రిపోర్టు రూపంలో కళాశాల అధ్యక్షులకు మరియు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావుకి అందజేశారు. తరువాత కళాశాల సిబ్బందితో ముగింపు సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలుసూచనలు చేశారు. సిబ్బందితో ఒక గ్రూపు ఫోటో దిగారు. కళాశాల ఆవరణలో పండ్లు మొక్కలు నాటారు. విద్యార్థిని విద్యార్థులు కరతాల ధ్వనులతో పూలతో వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి, ఎల్ఓఏ సీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్.రసూల్ కళాశాల సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీకేవీధి నూతన సిఐగా వరప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



గూడెంకొత్తవీధి నవంబర్ 8, ప్రభాతవార్త

జీకేవీది మండల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పి.వర ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో విజయవాడ సైబర్ క్రైమ్ సిఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై జీకేవిధి వచ్చారు. ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన అప్పలనాయుడు విజయనగరం ప్రాంతానికి రెండు నెలల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో జీకేవీది సిఐగా వరప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.



## సోకిలేరు వాగులో జారిపడి యువకుడు మృతి

మోతుగూడెం,నవంబరు8, ప్రభాతవార్త

చింతూరు సర్కిల్ మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నా సొకులేరు వ్యూ పాయింట్ వద్ద శుక్రవారం సాయంత్రం వాగులొ స్నానానికై దిగిన గద్దం సత్యం వరుణ్(20) అనే యువకుడు కాలుజారి లోతట్టు ప్రదేశంలో మునిగి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మోతుగూడెం సబ్ ఇన్ స్పెక్టర్ కే.శివనారాయణ సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని మృతదేహన్ని బయటకు తీసారు. మృతుడు రాజోలు గ్రామానికి చెందిన యువకుడని నలుగురు స్నేహితులతో కలిసి వచ్చరని సోకిలేరు వాగులో స్నానం చెస్తుండగా కాలజారి పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి తదుపరి విచారణకై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వాముగెడ్డ కొత్తూరులో నీటి కొళాయిలను ప్రారంభం

గూడెంకొత్తవీధి నవంబర్ 8 ప్రభాతవార్త



మండలంలో చౌడుపల్లి పంచాయితీ వాముగెడ్డకొత్తూరు గ్రామంలో 7 లక్షల 50 వేల అంచన వ్యయంతో జలజీవన్ మెషిన్ ద్వారా నిర్మించిన నీటి కొళాయిలను శుక్రవారం స్థానిక పంచాయితీ సూపర్ సర్పంచ్ సింహాచలం, ఉప సర్పంచ్ బబు, జనసేన మండలాధ్యక్షుడు బుజ్జిబాబు, కూటమి నాయకులు ప్రారంభించారు. నీటి కుళాయిలను జాగ్రత్తగా వాడుకోవాలని అవసరమైన మోతాదులోనే నీటిని వినియోగించాలని గ్రామస్తులకు నాయకులు సూచించారు. గ్రామంలో నీటి సమస్యలతో ఎన్నో ఏళ్లుగా బాధపడ్డామని మా గ్రామంలో నీటి కష్టాలను గుర్తించి అధికారులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కుళాయిలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని గ్రామస్తులు అన్నారు. సూపర్ సర్పంచ్ కూటమి నాయకులను అభినందిస్తూ శాలువతో సత్కరించారు. కూటమి నాయకులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోచెల రాజారావు, గ్రామ యువకులు సాగిన శేఖర్, వంతల హరీష్ బాబు, గబలంగి సత్యనారాయణ, బొరుబోజి సింహాచలం,సాగిన రాజుబాబు,కరక అప్పలస్వామి,మహిళలు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా శ్రీఅభయ ఆంజనేయస్వామి,

## శ్రీ రాధాకృష్ణ మందిర విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవం

### ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య

పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.మాడుగుల మండలం వేమరాజు కోడాపల్లిలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీ రాధాకృష్ణ మందిర విగ్రహ ప్రతిష్ఠతలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.వంపూరు గంగులయ్య మాటాడుతూ సర్వవేళనందు సర్వజనులను అంతర్ బహిర్ శత్రువులనుండి సదా రక్షించే శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి యొక్క రక్ష గిరిజన ప్రజానీకం మీద ఉండాలని కోరడం జరిగిందన్నారు. అలాగే పాడేరు మండలం బడిమల పంచాయితీ బడిమల గ్రామంలో శ్రీ రాధాకృష్ణ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఘనంగా ఆహ్వానించిన గ్రామస్తులు భక్తజనులచే నూతనముగా సర్వాంగసుందరంగా నిర్మింపబడిన మందిరం శ్రీ రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్టా మహొత్యవానికి ఆహ్వానించిన గ్రామస్తులులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు. వేద మంత్రాలతో ఆలయ అర్చకులు వేదపండితులు అనేక పూజలు నిర్వహించి ఈ గిరిజన ప్రాంతంలో వెలుగులు సిరి సంపదలు వేద జల్లేల ఆ రాధ కృష్ణుడు చల్లని దీవెనలు, ఉండాలని మనస్పూర్తిగా ఆ రాధకృష్ణులకు కోరడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి.భీమన్న, ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్, తల్లే.త్రిమూర్తులు మాసాద నూకరాజు, మండల నాయకులు, రమేష్ నాయుడు, ఈశ్వర్ నాయుడు, పాడేరు మండల నాయకులు మజ్జి సంతోష్, గ్రామస్తులు మాదుల నూకరాజు, పి.నాగరాజు, ఉల్లి వజ్రం, బట్టి అంగాదర్, అనేక మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిణామాలపై ఐటీడీఏ పీవో ఆగ్రహం

చింతూరు, నవంబర్ 8, ప్రభాతవార్త



చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ప్రమాణాలు పడిపోతున్న అంశంపై చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన ఆయన, మరోసారి ఇటువంటి పరిణామాలు చోటు చేసుకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఇంగ్లీష్ టీచర్ (ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపల్) ఎలిజెబెత్‌ను విచారణ చేశారు. విద్యా ప్రమాణాలు పెంచేలా, తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

## రాష్ట్ర ట్రైకర్ మెంబర్‌ని సత్కరించిన కూటమి నాయకులు

గూడెంకొత్తవీధి నవంబర్ 8, ప్రభాతవార్త



మండల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ట్రైకర్ సభ్యులు కూడ కృష్ణారావుని జీకేవీధి మండల కూటమి నాయకులు కోరారు. శుక్రవారం మండలంలో విచ్చేసిన రాష్ట్ర ట్రైకర్ సభ్యులు కూడ కృష్ణారావును భాజపా మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు,జనసేన మండల ఉపాధ్యక్షుడు సిద్దార్ధ్ మార్క్,ఎంపీటీసీ రిమెల రాజేశ్వరి ఆధ్వర్యంలో పేదెబ్బ సీనియర్ నాయకులు ముక్కలి మహేష్, కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడీతో అందించే అవకాశాలను లబ్ధిదారులు అందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ట్రైకర్ సభ్యులు మండల అభివృద్ధికి సహకరిస్తానని సబ్సిడీతో అందించాల్సిన పథకాలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు జైతి ప్రభాకర్ రావు,టీఎన్ఎస్ఎఫ్ నాయకురాలు ముక్కలి కళ్యాణి, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బుజ్జిబాబు, బాజపా నాయకులు కాకూరి శేఖర్,కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే వాసవి జిల్లా గవర్నర్ నియామకం ఆపాలి

### ఏకగ్రీవ నియామకంపై వాసవి సేవకుల తిరుగుబాటు

అనకాపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పదవి నియామకం, ప్రమాణ స్వీకారం తక్షణమే వాయిదా వేయాలని వాసవి సేవకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని వైఎంవీఏ హాలులో శుక్రవారం వాసవి సేవకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం తదితర ప్రాంతాల నుంచి వివిధ వాసవి సేవా క్లబ్‌ల సేవకులు హాజరై బాహాటంగా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనకాపల్లి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ గవర్నర్ శ్రీనాథ్ వెంకట మాధవ్ (మధు) మాట్లాడుతూ క్లబ్ అధ్యక్షపదవి ఎంపిక ఏకగ్రీవం చేయడం పై రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామని కోర్టు వాయిదా కూడా ఈ వారంలో ఉన్నందున ప్రమాణ స్వీకారం వాయిదా వేయాలని కోరారు. అలాగే వాసవి క్లబ్ గవర్నర్ పదవి ఎన్నికలో ఎన్నికల అధికారి శ్రీనాథ్ శ్రీను నిర్లక్ష్యంగా వ్యవహరించి నాకు రావసిన గవర్నర్ పదవి ఇతరులకు కట్టబెడుతున్నారని అన్నారు. వాసవి ప్రస్తుతం ఉన్న గవర్నర్ కూడా బాధ్యతలను గాలికొదిలేసి నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ వాసవి బైలా అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. నర్సీపట్నం వాసవి వనితకు వందనం క్లబ్ ఇన్చార్జి దేవతా అరుణా మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు పొందిన వాసవి క్లబ్ ఈ విధంగా తయారు కావడం బాధాకరమని అన్నారు. ప్రతి సంవత్సరం రీజియన్ల ప్రకారం అధ్యక్షులను ఎన్నుకునే వాళ్ళమని, ఇప్పటి వరకు వైస్ గవర్నర్ చేసిన వ్యక్తే గవర్నర్ కావడం జరిగిందని, ఈ ఏడాది ఎంపికలో అవకతవకలు జరిగిన మాట వాస్తవమని, ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు విధానంలో గవర్నర్ నియామకం చేస్తే వూరుకునేది లేదని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత అధికారులు స్పందించి తగు న్యాయం చేసి జిల్లా గవర్నర్ గా చోడవరం ప్రాంతానికి చెందిన శ్రీనాథ్ మధును ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలని కోరారు. చోడవరం వాసవి కపుల్స్ క్లబ్ డీఓ కందుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగేళ్లుగా వివిధ హొదాల్లోని, గత ఏడాది వైస్ గవర్నర్ గా మధు విధులు నిర్వహించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఆనవాయితీ ప్రకారం మధును జిల్లా గవర్నర్ గా నియమిస్తూ ప్రస్తుత క్లబ్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించాలని లేని పక్షంలో వాసవి జిల్లా గవర్నర్ పదవికి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. మాడుగుల వాసవి క్లబ్ ఐపీసీ శ్రీనాథ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మధు మంచి సేవకుడని, మూడేళ్లుగా కష్టపడిన వ్యక్తిని కాదని ఎన్నికల అధికారులు, నిర్వాహకులు ఎందుకు వేరొకరికి అవకాశం ఇచ్చారో క్లబ్ సభ్యులకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం వాసవి ఆయుష్మాన్ క్లబ్ ఐపీసీ ఉడా రాము మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాదిరిగానే అనకాపల్లి వాసవి క్లబ్లో కూడా గత ఏడాది వైస్ గవర్నర్ ఈ ఏడాది అధ్యక్షుడుగా నియామకం జరుగుతుందని, ఈ ఏడాది దానిని ఎందుకు ఇక్కడ ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని, రూల్ ఎక్కడైనా ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఐపీసీలు సీఎస్ కుమార్, వుడా త్రినాథరావు, టీ. సుబ్రహ్మణ్యం గుప్తా, వీ మల్లేశ్వరరావు, ఎన్ఎంవీ ప్రసాద్, జీఆర్ఎల్ నారాయణ, పీ అయ్యప్ప, పీ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తీరుపై మండిపడ్డ మండల సభ్యులు

### తీరు మారకపోతే జిల్లాస్థాయిలో అధికారులను సంప్రదిస్తాం -నక్కపల్లి మండల పరిషత్ సమావేశంలో గళం వినిపించిన ప్రజాప్రతినిధులు

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



ఎన్ని సమావేశాలు జరిగిన ఎన్ని సమస్యలు మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకువచ్చిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు పరిష్కారం లేకుండా కాలం గడుపుతున్నారంటూ మండల స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు తీరుపై ఎంపిటిసిలు, సర్పంచులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇదే పద్ధతి కొనసాగితే జిల్లా స్థాయి అధికారులకు నేరుగా కలిసి పరిస్థితులు వివరిస్తామని హెచ్చరించారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శుక్రవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశం సమావేశ మందిరంలో నిర్వహించారు. ముందుగా గత మండల పరిషత్ సమావేశంలో చర్చించిన అంశాలు పరిష్కారానికి వచ్చిన విషయాలు సభ్యులకు శాఖల వారీగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు చదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా చర్చ ప్రారంభమైంది వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పూర్తిస్థాయిలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు న్యాయం జరగలేదని ఎంపిటిసి బచ్చల రాజు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు తో పాటు పలువురు వ్యవసాయ శాఖ సిబ్బందిని నిలదీశారు.



వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ తుఫాను సందర్భంగా నష్టపోయిన పంటలు వివరాలు సేకరించేటప్పుడు వారు సంప్రదించకపోవడం వల్ల నష్టం జరిగిందే తప్ప వ్యవసాయ సిబ్బంది ఏ మాత్రం కూడా నిర్లక్ష్యం వ్యవహరించలేదని తెలిపారు. వరి పంట వేసేటప్పుడు ఎప్పుడు వేసే రకాలు కాకుండా రకాన్ని మారుస్తూ వేయడం వలన ఉపయోగం ఉంటుందని ఉమా ప్రసాద్ సూచించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఆకేటి గోవిందరావు, కుంచె మధులు మాట్లాడుతూ నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి చుట్టూ చెత్తాచెదారం గా ఉందని, ఎవరు పట్టించుకోవడంలేదని ఆసుపత్రిలో సూపర్నెంట్ ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని, ఇదే కాకుండా కమిటీ నియామకం జరగకుండా ఆసుపత్రిలో వ్యవహరించడం మంచిది కాదని, వైద్యం కోసం వచ్చిన రోగులను భయభ్రాంతులకు గురిచేసి అనకాపల్లి తరలించేటట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆసుపత్రి వైద్య సిబ్బంది ఒకలా వ్యవహరిస్తే అక్కడ పనిచేసే సిబ్బంది మాట తీరు బాగోలేదని, ఇలా వ్యవహరించడం వలన వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఈ పద్ధతి మార్చుకోవాలని వారి పనితీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సూపర్నెంట్ విషయాలు పై సక్రమైన సమాధానం ఇవ్వకపోవడంతో భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలని ఉపాధ్యక్షులు నానాజీ సూచించారు. పెద్ద తీనార్ల పంచాయతీ పరిధిలో అక్రమ లే-ఔట్ లో విషయమై ఆ ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు రెవెన్యూ అధికారులను పంచాయతీ అధికారులను నిలదీశారు. ఒక ప్రజాప్రతినిధిగా సమస్యను రాతపూర్వకంగా తెలియజేసినప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరించడం దారుణమని, దీనిపై కోర్టుకు వెళ్తానని సభలో తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు కోరారు. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న సదరం క్యాంప్ విషయంలో పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని వీసం నానాజీ సూపర్డెంట్ కు కోరారు. దీపావళి సందర్భంగా అన్ని అనుమతులు ఉండి ఏర్పాటు చేసిన కేకర్స్ షాప్ పై గుర్తింపు లేని పాత్రికేయులు దురుసుగా వ్యవహరించడం దారుణమని ఇటువంటి వారిపై పోలీస్ శాఖ దృష్టి పెట్టాలని వేంపాడు ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు కోరారు. ఇదిలా ఉండగా న్యాయం పూడి రెవెన్యూ పరిధిలో కొన్ని అడ్డంకులు పెట్టి పాస్ పుస్తకాలు నిలుపుదల చేశారని తక్షణమే అడ్డంకులు తొలగించాలని ఎంపిటిసి సభ్యులు ఆకేటి గోవిందరావు, సర్పంచ్ రెడ్డి వరహాలు సభలో గళం విప్పగా స్పందించిన ఉప తాసిల్దార్ అన్నాజీ రావు తాసిల్దార్ దృష్టిలో పెట్టి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చిన్న తీనార్ల సచివాలయంలో సిబ్బంది లేకపోవడం వల్ల పనులు నిలిచిపోతున్నాయని సర్పంచి ఎరుపల్లి ముసలయ్య కోరారు. తక్షణమే జిల్లా అధికారులకు తెలియజేస్తామని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సమాధానం ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ తోపాటు అంగన్వాడి ఉపాధి హామీ పథకం ఐకెపి తదితర విభాగాలకు సంబంధించి పెద్ద ఎత్తున చర్చించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఈఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు తో పాటు ఎంఈఓ లు నరేష్, నూకరాజు, ఐకెపి ఏపీఎం శ్రీనివాసరావు ,ఎనర్జీఎస్ ఏపీవో భాగ్యలక్ష్మి తో పాటు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక కోసం వచ్చి నలుగురు గల్లంతు.. రెండు మృతదేహాలు లభ్యం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి -ఒకే కుటుంబంలో తండ్రి కొడుకు అల్లుడు మృతి -మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేలు మిరియాల శిరీష దేవి, వరుపుల సత్యప్రభ

రంపచోడవరం, నవంబరు 8, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా అడ్డతీగల మండలం తిమ్మాపురం సమీప వాగులో సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక కోసం వచ్చిన నలుగురు వాగులో దిగి గల్లంతు అయ్యారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు, అల్లుడు ఉండడం ఆ ప్రాంతం అంతా తీవ్ర విషాదం నింపింది. వీరంతా సొంత ఇంటికి ఇసుక కోసం ట్రాక్టర్‌తో వచ్చి ఇసుక తీస్తుండగా ఒకరు కాలు జారి పడిపోయారు. ఒకరి కోసం మరొకరు దిగి నలుగురు మునిగిపోయారు. స్థానికులు సహాయంతో ఒకరి మృతదేహం లభ్యం కాగా ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది వచ్చి ముమ్మర గాలింపు చేయగా మరొక మృతదేహం లభ్యమయింది. వీరంతా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తూర్పు లక్ష్మీ పురం గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. నలుగురు ఇసుక కోసం వచ్చి గల్లంతు కాగా వారిలో ముగ్గురు ఒకే కుటుంబీకులు కావడంతో లక్ష్మీపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద ప్రాంతానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేరుకొని గల్లంతయిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చూస్తామని అన్నారు. పోలీసులు దొరికిన రెండు మృతదేహాలను అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు గాలింపుపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ముమ్మర గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ అడ్డతీగల ఎస్.ఐ వినోద్ అద్వరంలో కేసు దర్యాప్తు సాగుతుంది.

## గ్రామాలలో జోరుగా బెల్టు షాపులు

ఏటపాక, నవంబర్ 8, ప్రభాతవార్త

గ్రామాలలో బెల్టు షాపులు జోరుగా సాగుతున్నాయి. మండలంలో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో ఇరవై నాలుగు గంటలు బెల్ట్ షాప్‌లు నడుస్తున్న కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. త్రాగడానికి నీళ్ల కొరత అయిన ఉండవచ్చు గాని త్రాగడానికి మద్యం కొరత మాత్రం ఉండదు. అడుక్కో బెల్ట్ దుకాణం ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతోంది.మద్యం అమ్మకాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా నడుస్తున్నాయి. కొందరు ఇళ్లలో నిల్వచేసి మద్యం అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతీ గ్రామంలో ఐదు నుంచి పది బెల్టు దుకాణాలున్నాయని, బెల్టుషాపుల దారులకు వైన్స్ యజమానులే వాహనాల్లో మద్యం సరఫరా చేస్తున్నారని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వైన్స్ నిర్వాహకులు అక్రమంగా మద్యం గ్రామాలకు సరఫరా చేస్తున్నారని, దుకాణదారులపై దాడులు జరగకుండా మేమే చూసుకుంటాము అని భరోసా కూడా ఇస్తున్నారు అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం అమ్మకాల పై దాడులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయని, క్షేత్ర స్థాయిలో అధికారులు దాడులు చేపట్టడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి .బెల్టు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు అన్న విమర్శలు కూడా వచ్చాయి. అక్రమ మద్యం అమ్మకాలు జరపడం వల్ల యువత మద్యానికి బానిసలు గా మారి వారి బంగారు జీవితాలను చెడుమార్గాలలో నడిపించుకుంటున్నారు అని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.. ఇళ్ల మధ్యనే బెల్టుదుకాణాలు పెట్టటం వల్ల చిన్నారులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు, ట్రాలీ ఆటోల్లో రాత్రిపూట, పగటి పూట ఎవరికీ కన్పించకుండా బస్తాల్లో గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. మద్యం షాపులోనే కాకుండా మారుమూల గ్రామలలో సైతం అందుబాటులో ఉండేలా బెల్టు దుకాణ దారులు తెరిచి ఉంచుతున్నారు. ఇకనైనా అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టాలని గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సెంటెన్స్ స్కూల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం

నర్సీపట్నం, నవంబర్ 8,ప్రభాతవార్త



నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లి సెంటెన్స్ స్కూల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, 25 సంవత్సరాలు సక్సెస్ ఫుల్గా పూర్తి చేసుకున్న స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. 25 ఏళ్ల క్రితం 53 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ఎన్నో విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించిందని ఆయన ప్రశంసించారు. స్కూల్ టీచర్లు ఎంత కమిట్మెం ట్తో విద్యాబోధన చేస్తునారో, అదే కమిట్మెంట్తో తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ఇంట్లో మొబైల్ వాడకం నిర్దిష్ట సమయానికి మాత్రమే పరిమితం చేయాలని సూచించారు. మొబైల్, టీవీ ఉపయోగం విజ్ఞానానికి తోడ్పడినా, వాటి వల్ల ఇతర దుష్ప్రభావాలు కూడా ఉంటాయని హితవు పలికారు. పిల్లలను ఎప్పుడూ ఎదుటివారితో పోల్చవద్దని, ప్రతి ఒక్క విద్యార్థికి ఏదో ఒక నైపుణ్యం ఉండి ఉంటుంది, ఆ నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని చెప్పారు. చాలా కాలం తరువాత తన తల్లితో కలిసి ఒకే వేదికపై పాల్గొనడం చాలా సంతోషం కలిగించిందని విజయ్ తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలనే సూత్రాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ అగష్యాన్ మేరీ, ప్రిన్సిపల్ ఎమ్ రజిల, వైస్ ప్రిన్సిపల్ విజ్జి, 10వ వార్డ్ కౌన్సిలర్ రాజులనాయుడు, 12వ వార్డ్ టీడీపీ ప్రెసిడెంట్ దేవాడ త్రినాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు చదరంగంపై శిక్షణ

ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త





పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చదరంగం క్రీడపై మూడు రోజుల ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించారు. చదరంగంపై అవగాహన ఉన్న విద్యార్థులకు మెలకువలను, క్రొత్త రకం టెక్నాలజీని రూరల్ విద్యార్థులకు తెలియజేయడం కోసం చదరంగంపై నిష్ణాతులైన శ్రవంత్ విద్యార్థులకు మెలకుల నేర్పారు. జిల్లా చదరంగం అసోసియేషన్ అనకాపల్లి అసోసియేషన్ నిష్ణాతులైన కోచ్ ద్వారా డిగ్రీ కళాశాల ఆవరణలో మూడు రోజులు పాటు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వై పోలిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## 15న బలిఘట్టంలో త్రిశూల పర్వతంపై కృత్తిక అఖండ జ్యోతి మహొత్సవం

నర్సీపట్నం, నవంబర్ 8,ప్రభాతవార్త





నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత బ్రహ్మలింగేశ్వరస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 15న బలిఘట్టం త్రిశూల పర్వతంపై కృత్తిక అఖండ జ్యోతి మహొత్సవంను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. గవిరెడ్డి వెంకట రమణ మాట్లాడుతూ బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న త్రిశూల పర్వతంపై ఈ అఖండ జ్యోతి ఏర్పాటుకు కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. పర్వత శిఖరమున కృత్తిక అఖండ దీపోత్సవం కార్యక్రమం అరుణాచలంలోని పర్వత శిఖరం వెలిగించే మాదిరిగానే ఇక్కడ త్రిశుల పర్వత శిఖరంపై ఈ నెల 15వ తేదీ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులందరూ భాగస్వాములు కావాలని, తమకు తోచిన విధంగా వివిధ రూపాల్లో తమ సహాయ సహకా రాలు అందించాలన్నారు. అఖండ జ్యోతి కార్యక్రమాన్ని వీక్షించేలా త్రిశూల పర్వత పరిసర ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తొలి ప్రయత్నం విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## మొదటి రోజు హెూరాహెూరీగా దూసుకుపోయిన టీము

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నక్కపల్లిలో రాష్ట్ర స్థాయి హాకీ పోటీల మొదటి రోజు గిరిజట్లు, హెూరాహెూరీగా తలపడ్డాయి. తొలిరోజు బాలురు విభాగంలో ఐదు జట్లు ఆడగా ఈస్ట్ గోదావరి -కర్నూల్ తలపడగ ఈస్ట్ 4-0తో విజయం సాధించగా ప్రకాశం -విజయనగరం తలపడగ 1-1 తేడాతో టైగ ఆట ముగిసింది. గుంటూరు -శ్రీకాకుళం తలపడగ 1-0 తేడాతో గుంటూరు విజయం సాధించారు. కృష్ణ -నెల్లూరు తలపడగ 1-0తేడాతో నెల్లూరు విజయం సాధించగా అనంతపురం -వెస్ట్ గోదావరి తలపడగ 1-2తేడాతో అనంతపురం విజయాన్ని సొంతం చేసుకున్నారు. బాలికల విభాగంలో నెల్లూరు -కృష్ణ తలపడగ 0-2తేడాతో కృష్ణ విజయం సాధించగా ఈస్ట్ గోదావరి -శ్రీకాకుళం తలపడగా 1-0 తేడాతో ఈస్ట్ గోదావరి విజయం సాధించింది. విజయ నగరం-కర్నూల్ తలపడగా 0-0 తేడాతో టైగా ముగిసింది. చిత్తూరు -ప్రకాశం తలపడగ 0-0 తేడాతో టైగా ముగించారు. వెస్ట్ గోదావరి -గుంటూరు తలపడగ 0-0తేడాతో టైగా ముగించి మొదటి రోజు ఆటను పూర్తి చేశారు.

## ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

నర్సీపట్నం, నవంబర్ 8,ప్రభాతవార్త



ఈకేవైసీ కోసం డబ్బులు వసూలు చేస్తున్న ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సబ్యులు అడిగర్ల రాజు, ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సీపట్నం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ఉచిత గ్యాస్ దీపం పథకంకు ఈకేవైసీ చేయాలని ప్రభుత్వ వారి అదేశించారన్నారు. లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఈకేవైసీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకటించారన్నారు. అయితే నర్సీపట్నం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలను ఉల్లింగిస్తూ కార్యాలయం వద్ద ఈకేవైసీ చేస్తూ ఒక్కొక్కరి నుండి రూ.50 వసూలుకు పాల్పడుతున్నారన్నారు. అలాగే సకాలంలో గ్యాస్ పంపిణీ చేయకపోగా ఫిర్యాదులకు స్పందించడం లేదన్నారు. శివారు గ్రామాలకు ఇళ్లకు గ్యాస్ పంపిణి చేయకపోగా డెలివరీ బాయ్లకు చెల్లించాల్సిన కమీషన్ కూడా లబ్దిదారుల నుండి 30 నుండి 50రూపాయలు అక్రమ వసూలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కావున తక్షణమే అదికార్లు స్పందించి ఇండియన్ గ్యాస్ అక్రమ వసూళ్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గంజాయిరహిత సమాజం కోసం అందరు పాటుపడాలి : ఎపిఆర్ విద్యార్దులతో సిడిపివో విజయగౌరి

చింతూరు నవంబర్ 8 ప్రభాతవార్త



గంజాయి రహిత సమాజం కోసం అందరు కృషిచేయాలని చింతూరు సిడిపివో విజయగౌరి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామస్ధాయి నుండి,ప్రతి విద్యా సంస్ధలలో గంజాయి లేని సమాజం కోసం అందరు పాటుపడేలా అందరికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆ చర్యలకు ఐసిడియస్ కృషిచేస్తుంది.చింతూరు ఐటిడిఏ పరిధిలో చిన్నారుల మరణాలు సంభవిస్తుండటంతో ప్రతి మారుమూల గ్రామములోని 0నుండి1 వయస్సు ప్రతి చంటి బిడ్డ ఉన్న ఇంటిని ఐసిడియస్ క్షేత్ర సిబ్బంది,వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది పరీక్షించటంతో పాటు ఎటువంటి అనారోగ్య సమస్య ఉన్న తక్షణం ఆసుపత్రికి తరలించేలా చర్యలు ఉండాలని ఆదేశాలు ఉన్నాయి.ఆ మేరకు ఐసిడియస్ ఆధ్వ ర్యంలో తమ సిబ్బందిని ప్రతి పసిబిడ్డ ఉన్న ఇంటికి వెళ్ళి పరీక్షిస్తున్నారని సిడిపివో విజయగౌరి తెలిపారు. చింతూరు ఐసిడియస్ పరిధిలోని అన్ని గ్రామాల పరిధిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఏడుగురాళ్ళపల్లి,పేగ తదితర ప్రాంతాలో ఐసిడియస్ సూపర్‌వైజర్లు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. అల్లూరి జిల్లాలోని అనేక గ్రామాల్లో యువత గంజాయి కేసుల్లో ఇరుక్కోని జీవితాలు సర్వనాశం చేసుకోవటం సర్వసాధారణంగా మారిందని,గంజాయి మత్తు ఆరోగ్యం ఎలా దుష్ప్రభావం చేస్తూందో వివిరించారు.

## జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త

విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షొ సరిగమప సీజన్ 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని, ప్రారంభం నుంచీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆది వారం రాత్రి 8:30 నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసుని హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోందన్నారు.

## చురుగ్గా లీలాసుందర్యనగర్‌లో తెదేపా సభ్యత్వ నమోదు

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వం నమోదు కార్యక్రమం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు స్థానిక 12వ వార్డు లీలాసుందరయ్యనగర్‌లో గ్రామ అధ్యక్షులు, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ప్రతీ ఒక్కరితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించి సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షులు గాడి సత్యం, పందిరి నర్సింగ్, రేపాక భసవదేవుళ్ళు, రాపర్తి గణపతి, గురజాపు వాసు తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ సునీత

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణతో పాటు వార్డు నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్సాఆర్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిను శుక్రవారం సీతమ్మదార వద్ద ఉన్న తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## కూనవరం వెలుగు కార్యాలయంకు ఎపిఎంగా శ్యాంబాబు బాధ్యతలు

కూనవరం, నవంబర్ 8, ప్రభాతవార్త:



కూనవరంలో 'వెలుగు కార్యాలయంలో 'సేవలు నిల్ ' అనే కథనానికి ప్రత్యేక స్పందన లభించింది. దీనిపై క్షేత్రస్థాయిలో అధికార గణం స్పందించారు. కూనవరం వెలుగు ఎపిఎంగా కె.శ్యాంబాబుకు గురువారం బాధ్యతలను అప్పగించారు. ఆయన ఈ బాధ్యతలను స్వీకరించారు. అడ్డతీగల మండలంలో సిసిగా పనిచేసి పదోన్నతిపై ఇక్కడకు రావడం జరిగింది. ఇదిలా ఉండగా గత రెండు నెలల క్రితం ఎపిఎం బదిలీల అనంతరం ఇక్కడ ఎపిఎంగా ఎవర్ని నియమించకపోవడంతో జాతీయ దినపత్రిక వార్తలో వెలుగు కార్యాల యంలో సేవలు నిల్ అనే శీర్షికలో బుధవారం వార్తను ప్రచురించడం జరిగింది. దీనిపై స్పం దించిన అధికారులు వెంటనే ఎపిఎంను నియమించడం గమనర్హం. గత రెండు నెలలుగా పొదుపు సంఘాలకు నిలిచిపోయిన సేవలు ఇప్పుడు తిరిగి పునరుద్దరించడం జరుగుతోంది. ఈ పరిణామంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

కురుపాం, నవంబరు 8 ప్రభాతవార్త :

జిల్లా విద్యాశాఖాధికారి తిరుపతినాయుడు కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా సందర్శించారు. గురువారం పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించి పరిశీలించారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. తరువాత ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, డైరీలు, టీచింగ్ నోట్స్ పరిశీలించారు. సందర్శనలో డిఈఓ వెంట కురుపాం మండల విద్యాశాఖాధికారులు సత్యనారాయణ, రాధాకృష్ణమూర్తి, గుమ్మలక్ష్మీపురం ఎంఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎట్టకేలకు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ప్రహరీ ఏర్పాటు

శృంగవరపుకోట, నవంబరు 8 ప్రభాతవార్త :



మండలంలోని బొడ్డవరలో ఉన్న 132 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు అలాగే విద్యుత్ ఉద్యోగుల క్వార్టర్స్ కు ఎట్టకేలకు ప్రహరీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. 1957లో సుమారు 12 ఎకరాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేశారు సబ్‌స్టేషన్ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేసి దాదాపు 67 సంవత్సరాలు కావస్తోంది. అప్పటి నుంచి సబ్‌స్టేషన్ క్వార్టర్స్‌కు ప్రహరీని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఇన్నేళ్ళ తరువాత ఇప్పటికి సబ్‌స్టేషన్ క్వార్టర్స్‌కు మోక్షం కలిగింది. ట్రాన్స్‌కో డీఈ మారుతి ప్రసాద్ పర్యవేక్షణలో ప్రహరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

## రాష్ట్రంలో లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుంది



చీపురుపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు చీపురుపల్లి పట్టణం వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపిపి ప్రతినిధి మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, టౌన్ ప్రెసిడెంట్ పతివాడ రాజారావు మాట్లాడారు. సీనియర్ నాయకులు చీపురుపలి ఎమ్మెల్యే తెలుగుదేశంపార్టీ కిమిడి కళా వెంకట్రావు మా నాయకుడు వైస్సాఆర్ పార్టీ అద్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా ఎక్కడ లేని విధంగా ప్రజల మీద ప్రతిపక్ష నాయకుల మీద దాడులు హత్యకాండ, కొనసాగుతున్నాయన్నారు. ఆడవారు, పసిపిల్లలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని ఐదు నెలల్లో అత్యధిక 91 అత్యాచారాలు మహిళలు చిన్నపిల్లలు మీద ఎక్కువగా ఈ రాష్ట్రంలో జరిగాయని ఇది ప్రభుత్వం పాలనకు చేతగాని తననానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ పార్టీ నాయకులు ఎంపిపిడి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, టౌన్ ప్రెసిడెంట్ పతివాడ రాజారావు, వైఎస్సార్ పార్టీ నాయకులు కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, రేవళ్ల సత్తిబాబు, చింతాడ లక్ష్మణ, బవిరి రవిశంకర్, మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవంతీస్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకల్లో జెఎన్‌టియు వైస్ చాన్సలర్

గరివిడి, నవంబర్ 8 ప్రభాతవార్త



విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా అమృతస్థాయికి ఎదగాలని విజయనగరం జెఎన్‌టియు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి ఉద్బోధించారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ అమూల్యమైనదన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు పాటు పడాలని ఆమె పేర్కొన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సృజనాత్మక ఆలోచనలుకి పదును పెట్టాలన్నారు. సీనియర్ విద్యార్థులను జూనియర్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా గ్రామీణ ప్రాం విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన సాంకేతిక విద్య అందిస్తున్నామన్నారు. వేలాది మందికి క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు అవంతీస్ కళాశాల వేదికగా లభించాయని అందుకు అనేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ పెంపొందించేందుకు వందలాది శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా అవంతీస్ క్రానికల్ న్యూస్ పత్రికు ఆవిష్కరించారు. తొలుత సమావేశంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.విజయలక్ష్మి విప్రోలీడ్ కన్సల్టెంట్ టి.సురేష్‌కుమార్, బ్రహ్మకుమారి హేమలత ప్రసంగించారు. కార్యక్రమంలో అవంతీ విద్యా సంస్థల ప్రతినిధి ముత్తెంశెట్టి మహేష్, డైరెక్టర ఎ.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర బి.జాషువాజయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్‌డే వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరిత వాతావరణంలో ఆనందంగా సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆనంద డోలికల్లో ఓలలాడియంచాయి. విద్యార్థులు తమ హావభావాలతో ప్రదర్శించిన నృత్యాలు సభికులను మంత్ర ముగ్ధులను చేశాయి. విద్యార్థులు ఆలపించే గీతాలు శ్రోతలను తన్మయిత్వ పరిచాయి. తొలుత వైస్ చాన్సలర్ రాజ్యలక్ష్మి మాజీ మంత్రి ముత్తెంశెట్టి అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అతిథులకు అవంతి శ్రీనివాసరావు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.

## ఔషధ మొక్కలు విస్తీర్ణం పెంచాలి

### జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు

గరుగుబిల్లి, నవంబరు 8 ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాలయ ప్రాంతంలో కురుపాం మండలంలోని మొండెంఖల్లు, ఉదిడి పంచాయతీ పరిధిలోని 55 మంది మహిళా రైతులు మైలిక వైద్యులు, మహిళా సంఘ సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఔషధ మొక్కలు ఉపయోగాలు, ప్రకృతి వ్యవసాయంలో మహిళల పాత్రపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో అపారమైన సహజ వనరులు ఉన్నాయని అందులో ఔషధ మొక్కలు కూడా అధికంగా పెరగడం జరుగుతుందని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందువలన వీటి విస్తీర్ణం పెంచుకోవాలని కరోనా వంటి సమయంలో కూడా ఈ ఔషధ మొక్కలు వినియోగం ప్రతి ఒక్కరిలో ఉపయోగపడిందని ఈ రోజు నేర్చుకున్న అంశాలను ఆచరించాలని తగ్గిపోతున్న మానవ జీవన ఆయువు ప్రమాణపు రేటు పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సుఖసంతోషాలు కలిగి ఉంటారని, ఆరోగ్యం లేకపోతే ఎంత సంపద ఉన్న సున్నాగా భావించవచ్చని ప్రకృతి వ్యవసాయంలో మహిళల పాత్ర అమోఘమని మహిళలు వారి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నా, జీవితంలో అభివృద్ధి చెందాలన్నా సంతోషంగా ఉండాలన్నా ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నా అందుకు మహిళ పాత్ర ఖచ్చితంగా ఉంటుందని, వారు లేనిదే సాధ్యం కాదని ప్రభుత్వం, స్వచ్చంద సంస్థలు, మహిళలకు నైపుణ్యాలను పెంపుకునే దిశగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాలిక వైద్య నిపుణులు టి. శివ కేశవరావు మాట్లాడుతూ ప్రకృతిలో సకల జీవరాశులతో పాటు సకల వృక్ష సంపద నిలయంగా ఉండని వాటిని సద్వినియోగం మానవులు చేసుకుంటే ఏ విధమైన ఖర్చులు లేకుండా ఆనారోగ్యం గురికాకుండా ఆరోగ్యకరంగా ఉంటారని, తాత, ఉత్తాతలు, తల్లిదండ్రులు ఎలా ఆరోగ్యకరంగా ఉండేవాళ్ళు ఈ ఔషధ మొక్కలు వినియోగించుకుంటే ఆ విధమైన ఆరోగ్యం పొందడం జరుగుతుందని ఈ ఔషధ మొక్కలు ఇంటి ఆవరణలోనూ, ఇంటి పరిసర ప్రాంతంలోనూ, వాగు పరివాహక ప్రాంతంలోనూ, కొండ పరివాహ ప్రాంతంలో కూడా పెంచుకోవడానికి అనుకూలంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిఎస్ఎస్ స్కూల్ సిలబస్ జూనియర్ కన్సల్టెంట్ పి.శివాజీ, రైస్ ఫౌండెషన్ తిమెటిక్ కోఆర్డినేటర్ ఎ.శిరీష, క్లస్టర్ కోఆర్డినేటర్ ఎం.మణికుమార్, జట్టు ట్రస్టు కో డైరెక్టర్ ఎం.సూరంనాయుడు, సిబ్బంది, మాజీ సర్పంచ్ బి.మంజుల, మైలిక వైద్యులు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గొడౌన్‌ను పరిశీలించిన మాజీ డిప్యూటీ సీఎం పాముల



కురుపాం, నవంబరు 8 ప్రభాతవార్త

మండలంలో మొండెంఖల్లు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదానికి గురైన జిసిసి గొడౌన్ మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పరిశీలించారు. గురువారం జరిగిన ప్రమాదానికి గల కారణాలు స్థానిక సర్పంచ్ గౌరీశంకర్‌ని అడిగి తెలుసుకుని ఆస్తి నష్టం ఎంత జరిగిందని ఉన్నతాధికారులకు ఫోన్ చేసి తెలుసుకోవడం జరిగింది. అలాగే చుట్టుపక్కల ప్రజలకి ఎవరికైనా ఆస్తినష్టం జరిగిందా అని తెలుసుకుని వాళ్ళకి నష్ట పరిహారం ఇవ్వాలని ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. వెంటనే పాత భవనాన్ని కూల్చి నూతన భవనం నిర్మించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకర్, జడ్పీటీసీ సుజాత, ఎంపిపి శెట్టి పద్మావతి, ట్రైబల్ అడ్వైజరీ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఐ.రామకృష్ణారావు, వైస్ ఎంపిపి ఆరిక రంగారావు, ఎంపిటిసి సంఘ ప్రధాన కార్యదర్శి, నాయకులు ఇందిరకుమార్, రేవు సత్తిబాబు, గుజ్జివాయి సర్పంచ్ హిమారిక నాగేశ్వరరావు, సర్పంచ్ అద్దాలు మన్మధరావు తదితరులు పాల్గొన్నారు

## పెనుబర్తి గ్రామంలో మినీ గోకులం ఏర్పాటుకు భూమిపూజ



గుర్ల, నవంబరు 8 ప్రభాతవార్త

మండలంలోని పెనుబర్తి గ్రామంలో మినీ గోకులం ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో ఎన్ని ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో మినీ గోకులం ఏర్పాటుకు గుషిడి రాము రైతు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కొనియాడారు. చంద్రబాబునాయుడు హయాంలో అనిన వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రా పార్టీ అద్యక్షుడు గుషిడి సూర్యారావు, గుషిడి రాము, సుంకరి గౌరినాయుడు, అంబళ్ళ అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

## మీకు భయం ఏంటో పరిచయం చేస్తాం : మంత్రి

సాలూరు, నవంబరు 8 ప్రభాతవార్త



వైసిపి సోషల్ మీడియాలో టీడీపీ వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తుంటే జగనో మ్రహన్‌రెడ్డి ప్రోత్సహించడం అలాగే ఆయనేదో నీతి మంతుడిలా కలరింగ్ వ్వడం ఎలా ఉందంటే పనికిమాలినాడు పరమాననం వండతే తెల్లరేదాక చల్లారలేదనన్నట్లుగా ఉందని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శుక్రవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నీ పత్రికలోని సొంత చెల్లి, అమ్మని కామెంట్ చేస్తే ఏం మాట్లాడని వాడివి మీ సోషల్ మీడియా వెదవలు అసత్య ప్రచారాలు చేస్తుంటే వెకిలిగా నవ్వడం జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదినేత చంద్రబాబుని 53రోజుల్లో జైల్లో ఉంచడం అలాగే టీడీపీ నాయకులను అరెస్టులు చేయించి పైశాచిక ఆనందం పొందిన సైకో అని ఫైర్ అఆయ్యరు. అంతేకాకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న వారిపై తప్పకుండా అరెస్టులు ఉంటాయని అలాగే చంద్రబాబు ప్రభుత్వంలో భయం ఎలా ఉంటుందో వారికి రుచి చూపెడతామని మంత్రి హెచ్చరించారు. ఈ సమావేశంలో నెమ్మాది చిట్టి, పరమేష్, వేణు, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతంపై మంత్రితో చర్చ

మక్కువ, నవంబరు 8 ప్రభాతవార్త

రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని మక్కువ మండల జనసేన నాయకులు పెంట తిరుపతిరావు, పార్వతీపురం, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాడమోహనరావుతో పాటు కలిశారు. ఈ ఒసదర్భంగా పార్టీ బలోపేతం కోసం ఏ విధంగా కృషి చేయాలన్న విషయాలపై చర్చించారు. మక్కువ మండలంలో గల గిరిజన గ్రామాల ప్రజల హెడ్ క్వార్టర్‌కి వెళ్ళి రేషన్ తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు కాబట్టి హెల్మంట్ గ్రామాలకు రేషన్ డిపోలు ఏర్పాటు చేయాలని ఇరువురు మంత్రిని కోరారు.

## అక్రమ రవాణా పశువుల సీజ్



దత్తిరాజేరు, నవంబరు 8 ప్రభాతవార్త

దత్తిరాజేరు మూడు బొలేరో వ్యాన్ ద్వారా అక్రమంగా తరలిస్తున్న పశువులను ఎస్.బూర్జవలస పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. పార్వతీపురం నుంచి విజయనగరం వెళుతున్న పశువులను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. పార్వతీపురం నుంచి విజయనగరం వెళుతున్న పశువులను స్టేషన్ వద్ద శుక్రవారం పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు స్టేషన్ ఎస్.ఐ రాజేష్ తెలిపారు.



## ధాన్యం కొనుగోలుపై శిక్షణ

బొబ్బిలి, నవంబరు 8 ప్రభాతవార్త

మండలంలో ధాన్యం కొనుగోలు భాద్యత సచివాలయ సిబ్బందికి అవిగాహన సదస్సు నిర్వహించారు. సిఎస్‌ఖడిటి సాయికృష్ణల అద్యక్షతన నిర్వహించారు. సచివాలయ సిబ్బంది. విలేజ్ అగ్రకల్చర్ అసిస్టెంట్లు,ధాన్యం కొనుగోలు కేంద్రం నకు సంబందించి టెక్నికల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పిఏసిఎస్ సిబ్బందికి కొనుగోలు కేంద్రాల యొక్కశిక్షణ ఇచ్చారు. విజయనగరం డిఎంఓ కార్యలయంలో సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆనంద్‌కుమార్ జన్మదినోత్సవ కార్యక్రమం

### రక్తదానం చేసిన 89 మంది యువకులు -సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం : సువ్వాడ వనజాక్షి

నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త



టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు, విజయనగరం ఎయిమ్ పాఠశాలల అధినేత, ఆనంద్ గ్రూప్ ఆఫ్ ఫర్మ్స్ చైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ జన్మదినోత్సవ కార్యక్రమాలు శుక్రవారం నెల్లిమర్లలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ అభిమానులు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రామతీర్థం జంక్షన్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని టిడిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనంద్‌కుమార్ సామాజిక సేవకుడు అని కొనియాడారు. ఆనంద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 89 మంది యువకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. విజయనగరానికి చెందిన ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంకు, రోటరీ బ్లడ్ బ్యాంకు, లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు హాజరై రక్త సేకరణ చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సువ్వాడ వనజాక్షి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. భారీకేక్‌ను కట్‌చేసి సంబరాలుచేశారు. తర్వాత నెల్లిమర్లలోని కుసుమంచి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,రొట్టెలు వనజాక్షి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనజాక్షితో పాటు పార్టీ మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, పార్టీ నాయకులు గురాన అసిరినాయుడు, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), కోటపాటి తిరుపతిరావు, రెడ్డి వేణు, పంచాది సూరినాయుడు, పంచాది కిరణ్, ఉండ్రాళ్ల అప్పలరాజు, కాళ్ల రాజశేఖర్, నల్లం శ్రీనివాసరావు, దన్నాన రామ్మూర్తి, కొక్కిరి మణికంత, గేదెల మహేష్, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, మహిళా నాయకురాళ్లు కింతాడ కళావతి, చైర్‌పర్సన్ బంగారు సరోజిని తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకుడు దన్నాన రామ్మూర్తి ఆధ్వర్యంలో గొట్లాం ఆశ్రమంలో 120 మందిచిన్నారులకు శుక్రవారం ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. వనజాక్షి చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో దన్నాన అప్పయ్యమ్మ, రెడ్డి విజయ్, బూసరి సురేష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా ఒక వ్యక్తి మృతి



శృంగవరపుకోట, నవంబరు 8 ప్రభాతవార్త

అనుమానస్పదంగా ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన జామి మండలం విజినిగిరి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గనివాడ అప్పలనాయుడు (35) హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే రెండు రోజుల క్రితం నాగుల చవితి పండుగ సందర్భంగా అచ్చంనాయుడు గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మక్ కింద అచ్చంనాయుడు మృతి చెంది పండి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సిఐ రవికుమార్, జామి ఎస.ఐ వీర జనార్ధన్ సంఘటన స్థలానికి చేరుకుని అచ్చంనాయుడు మృతదేహాన్ని పరిశీలించారు. జిల్లా నుంచి క్లూస్ టీం, బాంబు స్క్వాడ్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. మృతుడి అచ్చంనాయుడు ఒంటిపై గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు అచ్చంనాయుడు సోదరి కొండమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ల్యాండ్ గ్యాంబ్లింగ్ చట్టం అందరికీ వర్తించాలి

చీపురుపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త



1982 ల్యాండ్ క్యాంబ్లింగ్ చట్టం ప్రకారం భూములను అణ్యాక్రాంతంగా అక్రమించిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాజీ విప్ గద్దేబాబూరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు చీపురుపల్లి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల ముగిసిన క్యాబినెట్ మిటింగ్‌లో ల్యాండ్ క్యాంబ్లింగ్ యాక్ట్ పునరుద్దరించి అమల్లోరి తీసుకువచ్చారన్నారు. ఈ చట్ట ప్రకారం ఎవరైనా భూములను అక్రమించుకుంటే వారికి జీవితకాలం 14 వేల పాటు జైలు శిక్ష విధించవచ్చునన్నారు. ఎంతటి వారైనా ఎవరైనా సరే ఈ చట్ట ప్రకారం భూ అక్రమణకు పాల్పడితే శిక్షణకు అర్హులని ఆయన అన్నారు. చివరికి ప్రభుత్వం కూడా భూములను అక్రమించుకోకుండా ఈ చట్టం వర్తింపజేయాలన్నారు. గతంలో జిరాయితీలుగా ప్రభుత్వం అమ్మ చూపిన భూములే మళ్ళీ ప్రభుత్వ భూములుగా, చెరువులుగా రికార్డు చూపించడం సూచన ఏమన్నారు. చట్ట ప్రకారం భూ అక్రమణకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించాలన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మార్చి నాటికి ఏరియా ఆసుపత్రి భవనాలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, నవంబరు 8 ప్రభాతవార్త



వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి గజపతి నగరంలోని 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన భవనాలు అందుబాటులోనికి రానున్నాయని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గజపతినగరానికి మంజూరైన 100 పడకదల ఆసుపత్రి కోసం నిర్మిస్తున్న భవనాలు నిధులు మంజూరు కాని కారణంగా నిలిచి పోయాయని తెలిపారు. ఆ పనులు పున: ప్రారంభం కోసం ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిస్థితిని వివరించానని, ఈ మేరకు నిధులు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు. దీంతో భవన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని సంబంధిత గుత్తేదారునిన్ని ఆదేశించామని అన్నారు. ఈ పనులు మార్చి నెల ఆఖరునాటికి పూర్తవుతాయని అన్నారు. బవనాల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న వైద్యులకు మరింత మెరుగైన వైద్యం, వైద్య సదుపాయాలు అందించేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ 100 పడకల ఆసుపత్రికి కావాల్సిన వైద్యులు పూర్తిస్థాయిలో ఉన్నారని, వైద్యుల కొరత లేదని అన్నారు. గజపతనగరం నియోజక వర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు ఈ ఆసుపత్రి ద్వారా అందిస్తామని అన్నారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో వ్యవసాయ రంగ ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నానని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ స్థలాలు కొరత తీవ్రంగా ఉందని అన్నారు. దీంతో పరిశ్రమలకు స్థలాలు కేటాయించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీవల తన అమెరికా పర్యటన ద్వారా పలు పారిశ్రామిక వేత్తలను కలిసి పరిశ్రమలు ఏర్పాటుకు పలు సంస్థలు ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. విజయనగరం, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పైలెట్ ప్రోజెక్టుగా 400 స్క్వేర్ యార్డ్స్‌లో షేడెడ్ నెట్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గంట్యాడ శ్రీదేవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, కొంబపల్లి భాస్కరనాయుడు, రాంజీరాజు, పెది ంటి మోహన్, వైకుంఠం ప్రదీఫ్‌కమార్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం

మక్కువ, నవంబరు 8 ప్రభాతవార్త



ములక్కాయ వలస గ్రామంలో పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రారంభ మహోత్సవం నిర్వహించారు. రుత్విక్‌లు గాడిపల్లి రమణమూర్తి శర్మ, ఆలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి సామూహికంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దిగుబడులు నిర్ధారించేందుకు పంటకోత ప్రయోగాలు



గరుగుబిల్లి, నవంబరు 8 ప్రభాతవార్త

జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి వరి పంట దిగుబడులు నిర్ధారించేందుకు పంట కోత ప్రయోగాలు చేపట్టడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.వీర్రాజు వెల్లడించారు. మండల పరిధిలోని గొట్టివలస, పెద్దూరు గ్రామాల్లో చేపట్టిన వరి పంటకోత ప్రయోగాలను శుక్రవారం మండల ఉపగణంక అధికారి కోటిపల్లి విజయరావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఓ వీర్రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఆయా మండలాల్లో ప్రణాళిక ప్రకారం అదికారులు వరి పంట దిగుబడి నిర్ధారించేందుకు పంకోత ప్రయోగాలు చేపట్టాల్సిన ఉందని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన వరి పంటకోత ప్రయోగాలకు సంబంధించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని విజయరావు తెలిపారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త



మండలంలో ఈ నెల 21వ తేదీన సాగు నీటి సంఘాల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇందుకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి శుక్రవారం ఇరిగేషన్ ఎఇఇ పిన్నింటి శ్రీనివాసరావు ఆద్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ నిబంధనలపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికను పూర్తి చేసేందుకు సమర్థవంతంగా పనిచేయాలని వారు సూచించారు. మండలంలో 14 సాగు నీటి సంఘాలకు ఈ నెల 21వ తేదీన ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఇ శ్రీనివాసరావుతో పాటు ఎంపీడీఓ కార్యాలయ ఎఓ పాల్గొన్నారు

## మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటుకు స్థల పరిశీలన

నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త



మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటుకు నెల్లిమర్ల నగర పంచాయితీలోని సర్వే నం.116లో 1.60 ఎకరాల భూమిని తహసీల్దార్ బి.సుదర్శనరావు, నగర పంచాయతీ కమీషనర్ కె.అప్పలరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ స్థలం ప్రైవేటు వ్యక్తులది కావడంతో ఆ భూమి యజమానులతో మాట్లాడి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధర చెల్లించి భూమిని తీసుకునేందుకు అధికారులు చర్యలుచేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం సూపర్‌వైజర్ ఫిలిప్, మండల సర్వేయర్ టి.దివ్య.మానస, విఆర్ఓలు, సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి

శృంగవరపుకోట, నవంబరు 8 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోళ్ళ లలికతుమారి తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని పుణ్యగిరి లేఅవుట్ పరిధిలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పొట్నూరు అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ ఎస్‌కోట మండలంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. సభ్యత్వ నమోదు చాలా సులభమైన ప్రక్రియ అని ఉనన చోటు నుంచే మొబైల్ ద్వారా వాట్సాప్ టెలిగ్రామ్ లేదా వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్ కొత్త సభ్యత్వాన్ని స్వీకరించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు

కురుపాం, నవంబరు 8 ప్రభాతవార్త



మండల కేంద్రంలో మండల కన్వీనర్ కలిశెట్టి వెంకట కొండయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి సుకేష్ చంద్రపండా, మాజీ ఎంపిపి జి.వి.రమణమూర్తి, మండల రైతు అధ్యక్షుడు కర్రి శ్రీనవాసరావు, యువజన నాయకులు చందక రామకృష్ణ ఒకటో వార్డు మెంబరు కొత్తకోట నగేష, జిల్లాపరిషత్ పాఠశాల చైర్మన్ సువ్వాన వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్ జెడ్ఆర్‌యుసిసి మెంబర్‌గా శ్రీనివాస్ రంగా రౌళో



కవిటి, నవంబర్ 8 ప్రభాతవార్త

కవిటి మండలం జాడుపూడి ఆర్ఎస్‌కు చెందిన టీడీపీ సీనియర్ నేత శ్రీనివాస్ రంగా రౌళోను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ జెడ్ఆర్‌యుసిసి మెంబర్‌గా రైల్వే అధికారులు ప్రకటించారు. ఒకే పార్టీని నమ్ముకుని కష్టకాలంలో తన సేవలను గుర్తించి పదవికి ఎంపిక పట్ల శ్రీనావాస్ రంగా హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా ఆయనకు పలువురు కూటమి నేతలు అభినందనలు తెలిపారు.

## యుఎల్ఎల్ఏఎస్‌పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

కంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త



కంచిలి మండల పరిషత్ కార్యాల సమావేశ మందిరంలో యుఎల్ఎల్ఏఎస్‌పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మండలంలో గల 15 సంవత్సరాల వయస్సు పైబడి ఉన్న ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నారని, ఈ రోజు శిక్షణ పొందిన వాలంటీర్ టీచర్లు, వెలుగు సీసీలు, విఓఏ అందరు కూడా మండలంలో గల 15 సంవత్సరాల వయస్సు పైబడి ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వి.తిరుమలరావు, ఎంపీడీఓ తెలియజేసి అనంతరం ఈ.రాంబాబు, పంచాయతీ కార్యదర్శి మరియు పి.జగదీష్, డిజిటల్ అసిస్టెంట్ అను ఎంఓటిలు, పీపీటిల ద్వారా శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రసాదరావు, ఏపిఎం, వెలుగు సీసీలు, విఓఏలు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో మంచి ఆరోగ్యం



కంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త

సేంద్రీయ ఎరువులతో ఆకుకూరలు పండిస్తే రైతులకు ఆదాయంతో పాటు మనుషులకు మంచి ఆరోగ్యం లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడ్డు తిరుపతిరావు అన్నారు. కంచిలి మండలం గోకర్ణపురం యూనిట్ పరిధిలో జలంత్రకోట పంచాయతీ చోట్రాయిపురం గ్రామంలో న్యూట్రి గార్డెన్ సీర కామరాజు ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు చల్ల లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఆకుకూరలు మరియు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని దీని వల్ల జరిగే ఉపయోగాలు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కూరగాయలు విత్తనాలు వేసే స్థలంను బాగా చదును చేసి బ్లాకులుగా విభజించి, దానిలో ఘన జీవామృతం వేసిఆకుకూరలైన తోటకూర, గోంగూర, పాలకూర, మెంతుకూర, కొత్తిమీర, ఆవాలుతో పాటు తీగజాతి రకాలైన వేర, ఆనప, బరబట్టి, కాకర, విత్తనాలతో పాటు బెండ, గోరుచిక్కుడు, వంకాయ, వంటి కూరగాయలు అలాగే ముల్లంగి, క్యారెట్ వంటి దుంప జాతీ విత్తనాలు వేయడం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కప్ప తేజావతి, బల్లెడ నారాయణరావు, కర్రి సుందరరావు, బడ్డి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు సింగిల్‌షో సరిగమప సీజన్ 16

అరసవిల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త

విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగిల్ షో సరిగమప సీజన్ 16- దినెక్ట్స్ సింగిల్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని ప్రారంభం నుంచి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8.30 గంటల నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్‌కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్‌పి శైలజ, కాసర్ల శ్యామ్‌తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతుందన్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండడంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్‌ను మరింత స్పెషల్ చేస్తుందని ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశ్యంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచిందన్నారు.

## కళాశాల పరిశీలన పూర్తి చేసిన నాక్ బృందం

ఆముదాలవలస, నవంబర్ 8 ప్రభాతవార్త



ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) బృందం సభ్యులు రెండు రోజుల పాటు చేపట్టి పరిశీలన ముగిసింది. బృందం సభ్యులు వైస్ ఛాన్సలర్ పి.శ్రీరామ్ కవాలి, (మహారాష్ట్ర), కన్వీనర్ రాకేష్‌రావు(గుజరాత్) మెంబర్ రాజలింగం నారాయణ (తమిళనాడు) సభ్యుల బృందం పరిశీలన చేపట్టింది. రెండు రోజుల పాటు పలు అంశాలపై ఆరా తీశారు. స్థానిక విద్యార్థుల అధ్యాపకుల విద్యార్థుల తల్లిదండ్రులు విశ్రాంత ఉద్యోగులు కళాశాల పాలన సభ్యుల నుంచి వివరాలు సేకరించింది. రెండవ రోజు కూడా అనేక విషయాలపై ఆరా తీశారు. కాలేజ్ నిర్వహణ, ఆటస్థలం నిర్వహణ, ప్రహరీ నిర్మాణం, బోధనతో పాటు అనేక విషయాలతో కూడిన సీల్డ్ కవర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.ఎస్.స్వామికి అందజేశారు. సాయంత్రం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.ఎస్.స్వామి మాట్లాడుతూ నాక్ బృందం పరిశీలన సంతృప్తినిచ్చిందని చెప్పారు. వారి పరిశీలనలో కళాశాలకు బి ప్లస్ పాయింట్లు వస్తాయని భావిస్తున్నామని చెప్పారు. వారు పరిశీలించిన నివేదికను ఆధారంగా చేసి రోజుల్లో సమాచారం అందిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్‌పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, నవంబర్ 8 ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాబడినట్లు ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్డీఎంఎఫ్ ద్వారా 19.01 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో నారాయణపురం ఆనకట్ట పరిధిలో గల ఆముదాలవలస మండలంలో మూడు పనులు, బూర్జ మండలంలో ఒక పని, పొందూరు మండలంలో ఒక పని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ ఉన్నారు.

## సత్యసాయి వటవృక్ష నూతన రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన

ఆముదాలవలస, నవంబర్ 8 ప్రభాతవార్త



ఆముదాలవలసమండలం వేణమ్మపేట - అక్కులపేట గ్రామంలో శ్రీసంధ్యా మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీసత్యసాయి వటవృక్షం చుట్టూ నూతనంగా నిర్మించనున్న రచ్చబండ నిర్మాణానికి సాయి కుటుంబ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, అలివేలు దంపతులు పూజలు నిర్వహించి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఆలయ పూజారిచే గణపతి పూజ, కలశస్థాపన పూజలు జరిపించారు. అనంతరం స్వామి వారి అష్టోత్తర శతనామావళి పూజ, భజనలు పాడి, హారతితో ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేపల్లి గోవిందు, సమితి కన్వీనర్ సీహెచ్.సూర్యారావు, జోనల్ కన్వీనర్ జనార్దనరావు, జాయింట్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ సాయికృష్ణ, జోనల్ యూత్ కోఆర్డినేటర్స్ పవన్, నదియా, సమితి సభ్యులు వెంకటరావు, సాయి, యూత్ కోఆర్డినేటర్ గోవింద్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న లారీ

కంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త



కంచిలి మండలం జాడుపూడి కోవెల ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ఎదురుగా ఉన్న సీసీ కెమెరా స్తంభానికి గుర్తి పట్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో వైజాగ్ నుంచి ఒరిస్సా పూరి జగన్నాధస్వామి దర్శనానికి వెళ్తున్న మధురెడ్డికి చెందిన కారులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు కారులో ఉన్న ఎయిర్ బెలూన్లు ఓపెన్ అవ్వడంతో ప్రాణాలతో బయట పడ్డారు. సంఘటనా స్థలానికి 1033 సిబ్బంది హుటాహుటిన వచ్చి సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారికి కనీసం తెలుగు మాట్లాడం రాకపోవడంతో స్థానిక అయ్యప్పస్వామి మాలధారణ చేసిన ధర్మా యాదవ్ వారితో తమిళంలో మాట్లాడి అంబులెన్స్‌లో సోంపేట వరకు వెళ్లి వైద్య సహాయం అందించడం జరిగింది.



## పాముకాటుకు యువకుడు మృతి

బూర్జ, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని తోటవాడ గ్రామానికి చెందిన కొత్తకోట హరీష్ (25) అనే యువకుడు శుక్రవారం వరిపొలంలో పాము కాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానికులు కథనం ప్రకారం ప్రతిరోజులాగానే కోత మిషన్ తీసుకుని పొలంలోకి వెళ్లి వరిచేను కోస్తుండగా నాగుపాము కాటు వేసింది. ఆ సంగతి తాను తెలుసుకోకపోవడంతో పనిలో నిమగ్నమయ్యారు. కొద్ది దూరం వెళ్లేసరికి కళ్లు తిరిగి పడిపోయి మిషన్ ముందుకు వెళ్లిపోవడంతో పక్క పొలంలో ఉన్న రైతులు ఆ దృశ్యాన్ని చూసి పరిగెత్తుకుని వెళ్లారు. నోటి నుంచి నురగలు రావడంతో వెంటనే 108 వాహనంలో పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించాడని వైద్యులు తెల్పడంతో మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు.

## బ్యాంక్ ఇన్సురెన్స్ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలి

కొత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త



భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విధానం వారి ఆదేశాల మేరకు కొత్తూరు భారతీయ స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో మండలంలోని నేరడి గ్రామంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం కొత్తూరు స్టేట్‌బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎస్‌బిఐ మేనేజర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ జన సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం, అవసరం, ఆవశ్యకతల గురించి హాజరైన సభ్యులకు తెలియజేశారు. బ్యాంక్‌ల్లో ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన (పిఎంఎస్‌బివై) ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై), అటల్ పెన్షన్‌లు ఎంతో అవసరమని బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ సభ్యులకు వివరించారు. వీటితో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ల సలహాలు, సూచనలు ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా ఆర్థిక మోసాల బారిన బయట పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమంలో కొత్తూరు ఎస్‌బిఐ మేనేజర్ విజయ్‌కుమార్, హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు పి.వెంకటేశ్వరరావు, డి.గోపాలరావు, పుట్రేపు హేమలతలతో పాటు గ్రామ ముఖ్య నేత రామరాజు, స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధిత విద్యార్థికి ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



కిడ్నీ వ్యాధి బారిన పడి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న ఐదవ తరగతి విద్యార్థికి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు వైద్య ఖర్చులు కోసం ఆర్థిక సాయం అందించారు. సంతబొమ్మాళి మండలం కాకరాపల్లి గ్రామానికి చెందిన ఎం.అజయ్‌కుమార్ అనే విద్యార్థి గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. ప్రస్తుతం ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం స్థానిక ఉపాధ్యాయులు ద్వారా తెలుసుకున్న ఉపాధ్యాయులు ఈ పేద విద్యార్థికి సాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఇలా సేకరించిన 70వేల రూపాయలు తీసుకుని శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి బాధిత విద్యార్థిని పరామర్శించి కుటుంబ సభ్యులకు అదించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హెచ్.శివప్రసాద్, కె.వెంకటరమణమూర్తి, కె.పాపారావు, డి.గణపతిరావు, పి.శంకరరావు, పి.ఫల్గుణరావు, ఎ.షన్ముఖరావు, ఎ.గోవిందరాజులు, కాకరాపల్లి పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శనరావు, రవి పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు



రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త

రాజాం నగర శివార్లలో గల పొగిరి, బొద్దాం పోవు రహదారులపై రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జైభీం ఆధ్వర్యంలో వాహన తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. మద్యం అక్రమంగా తరలించే వారిని పట్టుకోవడానికి, అదేవిధంగా అనధికారికంగా మద్యం తరలించి గొలుసు దుకాణాలను ఏర్పాటు నిరోధించడానికి ఈ తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వాహన చోదకులు 3 కంటే ఎక్కువ మద్యం సీసాలు కలిగి ఉంటే వారిని పట్టుకుని కేసు నమోదు చేస్తామని, అలాగే మద్యం తరలించే వాహనాలపై కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎక్సైజ్ ఎస్సై జి.మన్యాలు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా ఫిర్యాదులు పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, నవంబర్ 8 ప్రభాతవార్త:



అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (మీకోసం) కార్యక్రమంలో ప్రజల నుంచి 17 వినతులు స్వీకరించడం జరిగిది. ఆయా ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి స్వీకరించి వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించి వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మీ కోసం ద్వారా 17 ఫిర్యాదులు అందాయి. అందులో సివిల్ అంశాలపై 5, కుటుంబ కలహాలపై 2, పాత ఫిర్యాదులపై 2, మోసపూరితమైన అంశాలపై 1 ఇతరత్రా అంశాలపై 7 ఫిర్యాదులు వచ్చాయి.



## చైల్డ్‌లైన్ బృందం తనిఖీలు

ఇచ్ఛాపురం, నవంబర్ 8 ప్రభాతవార్త

వీధి బాల కార్మికులను గుర్తించేందుకు చైల్డ్‌లైన్ బృందం తనిఖీలు చేపట్టింది. మండలం మున్సిపాలిటీ పరిధిలో దుకాణాలు, వాణిజ్య సంస్థలు, ప్యాక్టరీలు, షోరూంలలో తనిఖీలు చేపట్టారు. 18 ఏళ్ల లోపు బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోంపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విజయ్‌కుమార్, చైల్డ్‌లైన్ అధికారి మీనాక్షి, సూపర్‌వైజర్ వైకుంఠరావు, బ్రెడ్స్ కోఆర్డినేటర్ స్వాతి, బుడుమూరు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింహద్వారం ప్రతిష్ట



ఇచ్ఛాపురం, నవంబర్ 8 ప్రభాతవార్త

బూర్జపాడు ఉమామహేశ్వర ఆలయం సింహద్వారాన్ని ప్రతిష్టించారు. శివంగి మోహనరావు, పుణ్యావతి దంపతులు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో సింహద్వారం నిర్మించారు. బూర్జపాడు, సున్నాపురం, అల్లటిపురం భజన బృందం 12 గంటల పాటు భజన కార్యక్రమం నిర్వహించింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## అధికారంలోకి రాగానే 400 మందిని తొలగించారు : వైకాపా టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త తిలక్

కోటబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వం అధకారంలోకి రావడం, కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే టెక్కలి నియోజకవర్గంలో ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సీఎఫ్‌లు, ఆశా వర్కర్లు, వంట ఏజెన్సీ పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది, గ్రామాల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు 400మందిని ఎలాంటి తప్పులు చేయకపోయినా అధికారులను బెదిరించి తొలగించారని టెక్కలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పేరాడ తిలక్ ఆరోపించారు. ఆయన శుక్రవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. అచ్చెన్నాయుడు అండదండలు చూసుకుని కార్యకర్తలు గ్రామస్థాయి అధికారులనుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రాష్ట్రంలో నియంత్ర పాలన సాగుతుందని ఎక్కడ చూసినా మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆయన పేర్కొన్నారు. మొదట సంవత్సరంలో ఒక సిలెండర్ ఇచ్చి వాటి ప్రచారం కోసం వేల కోట్లు ఖర్చు చేశారని, జగన్మోహన్‌రెడ్డి విశాఖ రాజధాని అని రిషికొండ వద్ద ప్రభుత్వం నిధులతో బిల్డింగ్ కడితే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని పదే పదే చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అమరావతిలో డ్రోన్ కెమెరాల కోసం వేల కోట్లు ఖర్చు చేసి ప్రజల డబ్బులు దుర్వినియోగం చేయలేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైకాపా నాయకులు సంపతిరావు హేమసుందరరాజు, నూక సత్యరాజు, బోయిన నాగేశ్వరరావు, దుక్క రామకృష్ణ, పేరాడ వెంకటరావు, నేతింటి సింహాచలం, బొడ్డు అప్పన్న, పొన్నాన మోహన్, శివారెడ్డి, గుంట సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రైతు పండించే ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది

శ్రీకాకుళం, నవంబర్ 8 ప్రభాతవార్త




జిల్లాలో ఈ నెల 17వ తేదీ నుంచి రైతుల పండించే ధాన్యాన్ని సేకరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసనసభ్యులతో కలిసి శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మూడు, నాలుగు నెలలు ఛాలెంజ్‌గా తీసుకుని ప్రతి ధాన్యం గింజ రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒరిస్సా నుంచి ధాన్యం రాకుండా నివారించాలని ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలుగా ధాన్యం సేకరణ సక్రమంగా జరగలేదన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలు ఎన్ని ఉండాలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం సేకరిస్తుందని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని చెప్పారు. ధాన్యం సేకరణ 17వ తేదీ నాటికి బ్యాంకులన్నీ గ్యారెంటీలు సిద్ధం చేసుకోవాలన్నారు. మిల్లర్లకు బకాయిలు ఉన్న వివరాలను మంత్రి పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌ను అడుగగా బకాయిలు ఉన్నాయని డిఎం వివరించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ ఈ నెల 17 నుంచి చేపడుతున్నట్లు చెప్పారు. రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ కస్టోడియన్ ఆఫీసర్లుగా సిఎస్‌డీటీలను నియమిస్తామన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావల్సిన సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు గొండు శంకర్, నడికుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు కె.సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, డి.వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యకిరణ్, అధికారులు పాల్గొన్నారు.

## మా సరుకులు మాకు ఇవ్వరా..? -ఆందోళనకు దిగిన ఆరో డిపో లబ్ధిదారులు

వీరఘట్టం, నవంబర్ 8 ప్రభాతవార్త



మాకు ప్రభుత్వం ద్వారా వచ్చే నిత్యావసర సరుకులు సకాలంలో సక్రమంగా అందించరా అంటూ మండల కేంద్రం వీరఘట్టంలోని ఆరో డిపోకు చెందిన లబ్ధిదారులు శుక్రవారం ఆందోళనకు దిగారు. గత నాలుగు నెలల నుంచి తమకు కేవలం బియ్యం మాత్రమే అందజేస్తున్నారని అయితే మిగిలిన పంచదార గాని, కందిపప్పు గాని ఇతర వస్తువులు గాని తమకు ఏమి సరఫరా చేయడం లేదని వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే డీలరు యధావిధిగా సరుకులను అందజేసేందుకు గెంబలివీధికి రాగా ఆ వీధి లబ్ధిదారులంతా ఒక్క బియ్యమే ఇవ్వడమేంటి మిగిలిన సరుకులు ఏమయ్యాంటూ నిలదీయడమే కాకుండా మొత్తం సరుకులు ఇచ్చేంత వరకు తామంతా సరుకులను విడిపించమంటూ ఖరాకండిగా చెప్పి ఇదే విషయాన్ని అధికారులకు వారంతా చేరవేశారు. దీనిపై తాము దృష్టి సారిస్తామని ప్రస్తుతం కందిపప్పుకు సంబంధించి తంబు అవ్వని కారణంగా డీలర్ అందించలేకపోతున్నారని వారు చెబుతూ మీకు అందవల్సిన సరుకులన్నీ సక్రమంగా అందేలా చేస్తామని వారు లబ్ధిదారులకు హామీ ఇవ్వడంతో వారంతా నిష్క్రమించారు.

## ముందుగా సమాచారం అందిస్తే నిఘా ఉంచుతాం

రేగిడి, నవంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని 39 గ్రామ పంచాయతీలలో గల 51 రెవెన్యూ గ్రామాలతో పాటు మరో 16 అనుసంధాన గ్రామాల్లో గల ప్రజలు ఏ ఒక్కరైనా తీర్ధయాత్రలకు వెళ్లిన తస్మాత్ జాగ్రత్తలు పాటించాలని ఎస్సై నీలావతి సూచించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ తమ ఇళ్లకు తాళం వేసి ఊరికి వెళ్లిన తీర్థయార్ధలకు వెళ్లినా తమ ఇళ్లల్లో ఉన్న బంగారు ఆభరణాలు నగదు ఇతరత్రా విలువైన వస్తువులు బ్యాంకు లాకర్‌లో భద్రపర్చుకోవాలని లేదా తమ వెంట తీసుకు వెళ్లాలని తెలిపారు. క్యాంపు వెళ్లేటప్పుడు రాత్రి పగలు నిత్యం దీపం వెలిగేలా బల్బు ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. క్యాంపు వెళ్లినవాళ్లు ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లయితే నిఘా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కోటబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురం సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలం జర్జంగి గ్రామానికి చెందిన బోనే అప్పన్న (28) మృతి చెందాడు. అప్పన్నతో పాటు మరో ఇద్దరు యువకులు ఉమ్మిలాడ బీచ్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా పోలాకి మండలం బార్జిపాడు, కోటబొమ్మాళి మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామాల మధ్యలో గల ఒక మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ బలంగా ఢీకొనడంతో అప్పన్న అక్కడకక్కడే మృతి చెందాడు. అప్పన్నకు భార్య లక్ష్మి కుమారుడు అభిరాం (4), కుమార్తె హారిక (3) తల్లిదండ్రులు జగ్గారావు, ఉత్తరమ్మలు ఉన్నారు. జగ్గారావు ఉత్తరమ్మలకు అప్పన్న మొదటి సంతానం, అప్పన్న లారీ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషణ చేస్తున్నాడని ఆయన మృతితో కుటుంబం రోడ్డున పడిందని కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్నారు. అయితే దీనిపై పోలీసులకు ఎటువంటి సమాచారం రాలేదని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## నాడు రాత్రి బస నేడు పల్లెబాట

### ఆరేళ్ల తర్వాత ఐటిడిఏ పిఓ కొత్త ఒరవడి

సీతంపేట, నవంబర్ 8 ప్రభాతవార్త



ఆరేళ్ల తర్వాత ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాత్రి బసలు, పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నారు. దీంతో విద్యార్థుల్లో మనోధైర్యం నింపుతూ గ్రామాల్లో భరోసా కల్పించడానికి వీలు కలుగుతుందనే ఉద్దేశంతో మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గురువారం రాత్రి సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస చేయగా శుక్రవారం ఉదయం వాబ గ్రామంలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే రాత్రి బస చేశారు. వాబ గ్రామంలో అధికారులతో కలియ తిరిగారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాశ్వత గృహాల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు, డీడీ అన్నదొర, ఎంపీడీఓ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి వినతి

కోటబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



జిల్లాలో పని చేస్తున్న 104 వాహన సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ అప్పలరాజుకు స్థానిక 104 సిబ్బంది ఆయన కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా ఎండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని, 104 సేవలను ప్రభుత్వమే పిహెచ్‌సీల ద్వారా నిర్వహించాలని కోరారు. డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ చోదకులను ఒప్పంద విధానంలోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది కోట రమణమూర్తి తదితరులు ఉన్నారు.



జలుమూరు మండలంలో చల్లవానిపేటలో నేరాలు, దొంగతనాలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం మరియు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన స్థానిక ఎస్సై అశోక్‌బాబు.
ప్రభాతవార్త-జలుమూరు

9-11pg10exHWQEBT.qxd:9-11pg10exHWQEBT.qxd 1/1/02 6:51 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా రెడీ




## దిగొచ్చిన పాకిస్థాన్ బోర్డు
## భారత్‌కు హైబ్రిడ్ మోడల్ ఓకె
## రూ.544 కోట్లతో ఐసిసి ప్లాన్ బి

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా ఆడే విషయంలో ఎట్టకేలకు సందిగ్ధం వీడింది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విధానంపై ఓ స్పష్టత వచ్చింది. టోర్నమెంట్‌లో టీమిండియా ఆడే మ్యాచ్‌లను హైబ్రిడ్ మోడల్ విధానంలో నిర్వహించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) అంగీకరించింది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో టీమిండియా ఆడే మ్యాచ్‌లను సర్దుబాట్లు చేసుకోవడానికి పిసిబి సిద్ధమవుతోంది. దీంతో టీమిండియా తమ అన్ని మ్యాచ్‌లను దుబాయ్ లేదా షార్జాలో ఆడేలా షెడ్యూల్‌లో మార్పులు చేసే ఆలోచన చేస్తోంది. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లేందుకు టీమిండియాకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ట్రోఫీలో పాల్గొవడం లేదనే సంకేతాలు వెళ్లాయి. అయితే టీమిండియాను పాకిస్థాన్ రప్పించేందుకు పిసిబి గట్టి ప్రయత్నాలు చేసినా అందుకు కేంద్రం అంగీకరించ లేదు. దీంతో ట్రోఫీ నిర్వహణ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేయాలని పిసిబి నిర్ణయం తీసుకుంది. ఇక ఇన్ని రోజులు భారత్ మ్యాచ్‌లపై స్పష్టత రాకపోవడం వల్ల ఐసిసి తుది షెడ్యూల్‌ను ఖరారు చేయకుండా పెండింగ్‌లో పెట్టింది. ఎట్టకేలకు ఈ మ్యాచ్‌లపై స్పష్టత రావడంతో ట్రోఫీ ఫైనల్ షెడ్యూల్ ఈ నెల 11న వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలలో ప్రారంభం కానుంది. హైబ్రిడ్ మోడల్ ఫైనలైజ్ అయినట్లయితే భారత్ ఆడే మ్యాచ్‌లు మినహా మిగతా టోర్నీ అంతా పాక్‌లోనే జరగనుంది. కాగా సరిహద్దు వివాదం కారణంగా టీమిండియా కొన్నేళ్లుగా పాకిస్థాన్ పర్యటించడం లేదు. ఈ రెండు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరగడం లేదు. భారత్, పాకిస్థాన్ జట్లు బయట జరుగుతున్న ఐసిసి ఈవెంట్లలో మాత్రమే పోటీ పడుతున్నాయి. ఇక గత ఏడాది ఆసియా కప్ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్య దేశంగా వ్యవహరించింది. భద్రత కారణాల దృష్ట్యా పాక్‌కు వెళ్లేందుకు టీమిండియా నిరాకరించింది. దీంతో దాన్ని హైబ్రిడ్ పద్ధతిన భారత్ మ్యాచ్‌లను నిర్వహించింది. ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఐసిసి ఇప్పటికే 65 మిలియన్ డాలర్లు (రూ.544 కోట్ల)తో ప్లాన్ బితో సిద్ధంగా ఉంది. ట్రోఫీ నిర్వహణ కోసం ఈ మొత్తాన్ని పాకిస్థాన్‌కు ఇప్పటికే ఐసిసి అందించినట్లు సమాచారం.

ఈవెంట్ కోసం పిసిబి అందుకున్న మొత్తం, టోర్నమెంట్ కోసం టీమిండియా పాక్‌కు వెళ్లకపోవడం వల్ల అయ్యే ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. అంటే పిసిబి అదనంగా మరింత నిధులు అందిస్తోంది. ఈ సొమ్ముతో పాక్ వెలుపల వేరే వేదికలో టీమిండియా, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఉపయోగించనుంది. అంటే భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లు హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయనేది ఇప్పటికే నిర్ధారణ అయింది. తొలుత హైబ్రిడ్ పద్ధతిన పాక్‌తో మ్యాచ్‌ల ఆడేందుకు భారత్ ముందుకువచ్చినా, అందుకు పీసీబీ వ్యతిరేకించింది. అయితే ఐసీసీ మాత్రం ప్రత్యామ్నాయంలో భాగంగా హైబ్రిడ్ పద్ధతిన భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు నిమిత్తమే ప్లాన్ బిని తెరముందుకు తెచ్చింది.




# ప్రపంచ రెండో ర్యాంకర్‌గా అర్జున్

## చెస్ టోర్నీలో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ రెండో విజయం

**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ నవంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ రెండో విజయానిన అందుకున్నాడు. సెర్బియా గ్రాండ్ మాస్టర్ అలెక్సీ సరానాతో చెన్నైలో జరిగిన మూడో రౌండ్ గేమ్‌లో నల్ల పావులతో ఆడిన అర్జున్ 37 ఎత్తుల్లో గెలిచాడు. ఎనిమిది మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 7 రౌండ్ల పాటు ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. మూడో రౌండ్ తర్వాత అర్జున్, ఇరాన్‌కు చెందిన అమీన్ తబాతబాయి 2.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. తాజా ఫలితంతో 21 ఏళ్ల అర్జున్ అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) లైవ్ ర్యాంకింగ్స్‌లో 2805.8 ఎలో రేటింగ్ పాయింట్లతో ప్రపంచ రెండో ర్యాంకర్‌గా అవతరించాడు. ఇప్పటి వరకూ రెండో ర్యాంక్‌లో ఉన్న అమెరికా గ్రాండ్ మాస్టర్ కరువానా 2805 పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయాడు. 2011లో విశ్వనాదన్ ఆనంద్ తర్వాత ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 2వ స్థానానికి చేరిన భారత్ ప్లేయర్‌గా అర్జున్ గుర్తింపు పొందాడు. లైవ్ రేటింగ్స్ అనేవి ప్రతీ టోర్నీలో రౌండ్ రౌండ్‌కూ మారుతుంటాయి. ప్రతీ నెలా 1వ తేదీన ఫిడే ప్రకటించే అధికారిక ర్యాంకింగ్స్‌నే ఆటగాళ్లు తుది ర్యాంక్‌గా పరిగణిస్తారు. గత నెలలో సెర్బియాలో జరిగిన యూరోపియన్ చెస్ క్లబ్ కప్ టోర్నీ 5వ రౌండ్ తర్వాత లైవ్ రేటింగ్స్‌లో అర్జున్ తొలిసారి 2800 పాయింట్లను అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన 16వ చెస్ ప్లేయర్‌గా అతను గుర్తింపు పొందాడు. అయితే అదే టోర్నీలోని 6వ రౌండ్, 7వ రౌండ్‌లో అర్జున్ తన తన గేమ్‌లను డ్రా చేసుకోవడంతో అతని లైవ్ రేటింగ్ 2800 లోపు వచ్చింది. ఈ నెల 1వ తేదీన ఫిడే అధికారికంగా వెలువరించిన ర్యాంకింగ్స్‌లో అర్జున్ 2799 రేటింగ్‌తో ప్రపంచ 4వ ర్యాంకర్‌గా ఉన్నాడు. చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నీలోని మిగిలిన 4 రౌండ్లలో అర్జున్ రాణిస్తే డిసెంబరు 1వ తేదీన విడుదలయ్యే తదుపరి ర్యాంకింగ్స్‌లో అధికారికంగా 2800 రేటింగ్ పాయింట్లతో 3 లేదా 2 వ ర్యాంక్‌లో నిలుస్తాడు.

# నిప్పులు చెరిగిన భారత్ బౌలర్లు

## 223 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్

**న్యూఢిల్లీ:** భారత్ బౌలర్ల ధాటికి ఆస్ట్రేలియా 223 పరుగులకు ఆలౌట్ అయింది. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా-ఎ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో భారత్-ఎ జట్టు బౌలర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. తొలి ఇన్నింగ్‌లో ఆస్ట్రేలియా 223 పరుగులకు ఆలౌట్ అయింది. 3 వికెట్ల నష్టానికి 52 పరుగులతో ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు శుక్రవారం ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా అదనంగా 171 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. దీంతో కంగారులకు మొదటి ఇన్నింగ్స్‌లో 62 పరుగుల ఆధిక్యం లభించింది.భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు పడగొట్టగా, ముఖేష్ కమార్ 3 వికెట్లు, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు దక్కించుకున్నారు. అంతకు ముందుకు భారత్-ఎ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ ధ్రువ్ జురెల్ 80 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించగా, మిగిలిన బ్యాటర్లంతా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నీసర్ 4 వికెట్లు, వెబ్‌స్టర్ 3 వికెట్లు సాధించారు.

# వన్డేలో పాకిస్థాన్ గెలుపు

## ఏడేళ్ల తర్వాత 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై పాకిస్థాన్ ఏడేళ్ల తర్వాత వన్డేలో ఎట్టకేలకు ఓ మ్యాచ్‌లో విజయం సాధించింది. 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. చివరి సారిగా 2017 జనవరి 15లో పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా టీమ్‌ను వారి సొంతగడ్డ మెల్‌బోర్న్‌లో జరిగిన వన్డేలో ఓడించింది. 2854 రోజుల తర్వాత పాక్ తిరిగి ఆసిస్‌ను వారి సొంతగడ్డపై ఓడించింది. ఆడిలైడ్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను 9 వికెట్ల తేడాతో పాకిస్థాన్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాక్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించి ఏకపక్ష విజయం సాధించింది. తొలుత బౌలింగ్‌లో హారీస్ రౌఫ్ (8-0-29-5)తోను, ఆ తర్వాత బ్యాటింగ్‌లో సైమ్ ఆయూబ్ 71 బంతుల్లో 82 పరుగులు, 5 ఫోర్లు, 6 సిక్సలతో చెలరేగిపోయారు. వీరికి తోడు మొహ్మద్ రిజ్వాన్ వికెట్‌కీపింగ్‌లో సత్తా చూపించాడు. రిజ్వాన్ ఈ మ్యాచ్‌లో ఏకంగా 6 క్యాచ్‌లు పట్టాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా హారీస్ రౌఫ్ 5/29, షాహీన్ అఫ్రిది 3/26, నసీం




షా 1/65, మొహమ్మద్ హస్నైన్ 1/27 ధాటికి 35 ఓవర్లలో 163 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 35 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం 164 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకిదిగిన పాకిస్థాన్ 26.3 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

# తమిళనాడు గోల్స్ సునామీ

## 43-0తో అండమాన్ జట్టుపై జయభేరి

**న్యూఢిల్లీ:** జాతీయ పురుషుల సీనియర్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఆతిథ్య తమిళనాడు జట్టు ఆటగాళ్లు ఊహించని రీతిలో విధ్వంసంతో చెలరేగారు. అండమాన్ నికోబార్‌జట్టుపై గోల్స్ సునామీని సృష్టించారు. చెన్నైలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో నాలుగు క్వార్టర్ల పాటు 60 నిముషాలు జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 43 గోల్స్ నమోదయ్యాయి. తమిళనాడు 43-0తో అండమాన్ నికోబార్ జట్టుపై జయభేరి మోగించింది. కెప్టెన్ కార్తీ సెల్వం 13 గోల్స్, సోమన్న 9 గోల్స్, సుంరపాండి 9 గోల్స్‌తో తుఫాన్ పరిస్థితిని కల్పించారు. మారీశ్వరన్ శక్తివేల్ 6 గోల్స్, పృథ్వీ 3 గోల్స్, సెల్వరాజ్ కనగరాజ్ 2 గోల్స్ సాధించారు. శ్యామ్ కుమార్ 1 గోల్ చేశాడు. కనీస ప్రతిఘనట చేయలేకపోయిన అండమాన్ నికోబార్ జట్టు కనీసం ఖాతా తెరువక పోవడమే విశేషం. ఇక మరో మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ ధాటికి ఆంధ్రప్రదేశ్ జట్టు చేతులెత్తేసింది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీనికి తోడు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్రమంగా తమ నిధులను మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లడం సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. సెన్సెక్స్ ఉదయం 79,611.90 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై, కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒడుదుడుకుల్లో కదలాడిన సూచి, ఇంట్రాడేలో 79,117.37 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 55.47 పాయింట్ల నష్టంతో 79,486.32 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.15 పాయింట్లు క్షీణించి 24,148 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.37గా ఉంది. ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి,




టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.63 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,696.10 డాలర్ల వద్ద కొనసాగింది.

# ఐపిఓకు ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ

**ముంబై, నవంబరు 8:** ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఐపీవోకు వస్తుంది. వాస్తవానికి ఇది పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్టీపీసీ లిమిటెడ్ సబ్సిడరీ సంస్థ కావటం గమనార్హం. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ ఐపీవో నవంబరు మూడవ వారంలో దేశీయ స్టాక్ మార్కెట్ల ముందుకు రాబోతోందని వెల్లడైంది. అజ్ఞాత వ్యక్తులు అందించిన సమాచారం ప్రకారం నవంబర్ 18న సోమవారం రోజున పెట్టుబడిదారుల సబ్‌స్క్రిప్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించబడనుంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.10,000 కోట్లను సమీకరించాలని చూస్తున్న ఐపీవో విక్రయిస్తున్న షేర్లు పూర్తిగా ఫ్రెష్ షేర్లని వెల్లడైంది. కంపెనీ షేర్లు ఏకకాలంలో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్ట్ అవుతాయి. ఈ యేడాది ఐపీవోలో రూ.10,000 కోట్ల కంటే ఎక్కువ మూలధనాన్ని సమీకరించిన మూడో అతిపెద్ద ఐపీవోగా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ అవతరించనుంది. ఇప్పటికే ఇన్వెస్టర్ల నుంచి ఈ ఐపీవోకు భారీ స్పందన లభిస్తుండగా కంపెనీ త్వరలోనే తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది మార్కెట్ల నుంచి భారీగా డబ్బు సమీకరించిన ఐపీవోల జాబితాలో రూ.27,856 కోట్లతో హ్యుందాయ్ మోటార్స్ తొలిస్థానంలో నిలవగా.. స్విగ్గీ లిమిటెడ్ రూ.11,327 కోట్లను సమీకరిస్తూ ప్రస్తుతం రెండవ స్థానాన్ని దక్కించుకుంది. 2022 ఏప్రిల్‌లో స్థాపించబడిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆగస్టు చివరినాటికి 3,071లీజూ సోలార్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇదే క్రమంలో విండ్ ఎనర్జీ కేటగిరీ కింద 100లీజూ కార్యాచరణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 14,696 మెగావాట్లు ఉండగా,ఇందులో 2,925మెగావాట్ల కార్యాచరణ ప్రాజెక్టులు, 11,771 మెగావాట్ల కాంట్రాక్ట్‌తో పాటు కొన్ని పూర్తయిన ప్రాజెక్టులు ఉన్నాయి. అయితే ఇన్వెస్టర్లు రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో కంపెనీలపై ఎంత దృష్టి సారించారనే విషయాన్ని గతనెల చివర్లో లిస్టింగ్ అయిన వారీ ఎనర్జీస్ కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే అర్థం అవుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




# ఎస్‌బిఐ లాభం రూ.18,331 కోట్లు

**ముంబై, నవంబరు 8:** మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.19,782 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే త్రైమాసికంలో రూ.16,099 కోట్లతో 23 శాతం వృద్ధి చెందింది. స్టాండలోన్ పద్ధతిన నికర లాభం రూ.14,330 కోట్ల నుంచి రూ.18,331 కోట్లకు పెరిగినట్లు తన రెగ్యులేటరీ ఫైల్‌లో విడుదలైంది. క్రితం త్రైమాసికంలో ఈ మొత్తం రూ.17,035 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర ఆదాయం రూ.1.12 లక్షల కోట్ల నుంచి రూ.1.20 లక్షల కోట్లకు పెరిగింది. ఖర్చులు రూ.92,752 నుంచి రూ.9,847 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లుగా నమోదైందని, నిరర్ధక ఆస్తుల కోసం ప్రొవిజన్లు రూ.1814 కోట్ల నుంచి రూ.3631 కోట్లకు పెరిగాయి. స్థూల నిరర్ధక గత త్రైమాసికంలో 2.21 శాతం నుంచి 2.13 తగ్గినట్లు బ్యాంక్ ఆస్తులు ఉన్నాయి. ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో కంపెనీ షేర్ 1.60 శాతం క్షీణించి 845 రూపాయల వద్ద ట్రేడయింది.




# మారుతి డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైన్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5 స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబంధించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మారుతి సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం విశేషం. స్వచ్ఛందంగా మారుతి ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకుగాను 31.24 పాయింట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకుగాను 39పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి. ఎన్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగాఅనేక మార్పులతో కొత్తతరం డిజైర్‌ను మారుతి సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబరు 11న ధర, ఇతర వివరాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతి సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.



# వాణిజ్యం

## ఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రమోటర్ భారతీ టెలికం మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌లో తాజాగా 1.2 శాతం వాటాను కొనుగోలు చేసింది. అయితే డీల్ విలువను వెల్లడించనప్పటికీ, ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ ప్రకారం వాటా విలువ రూ.11,680 కోట్లుగా అంచనా. కాగా ఈ లావాదేవీ తదుపరి భారతీఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా 40.33 శాతానికి చేరింది. మరోవైపు ఇండియన్ కాంటినెంట్ వాటా 3.31 శాతానికి పరిమితమైంది. భారతీ టెలికంలో సునీల్ భారతీ మిట్టల్ వాటా 50.56శాతం కాగా, సింగ్‌టెల్ 49.44శాతం వాటాను కలిగి ఉంది.

# ఎంఆర్‌ఎఫ్ లాభాల్లో క్షీణత

**ముంబై, నవంబరు 8:** ప్రముఖ టైర్ల తయారీ సంస్థ ఎంఆర్‌ఎఫ్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. సెప్టెంబర్ రెండో త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.470.70 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇదే సమయంలో రూ.586.60కోట్లలాభంతో పోలిస్తే 19 శాతం క్షీణత నమోదైంది. ఇక నుంచి వచ్చే ఆదాయం రూ.6,881.09 కోట్లుగా ఉంది. నమోదైన ఆదాయం రూ.6.217.10 కోట్లతో 10 శాతం పెరిగిందని, సమీక్షా త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో నికర లాభం 20 శాతం క్షీణించింది. రూ.571,99 కోట్ల నుంచి రూ.455.43 కోట్లకు తగ్గినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైల్‌లో ఉంది. స్టాండలోన్ పద్ధతిలో ఆదాయం 11.1 శాతం పెరిగి రూ.6,087.56 కోట్ల నుంచి రూ.6,760,37 కోట్లకు చేరింది. అదే సమయంలో కంపెనీ మార్జిన్లు కూడా 14.4 శాతం తగ్గాయని, మొత్తం ఖర్చులు 16 శాతం పెరిగి రూ.5,497 కోట్ల నుంచిరూ.6,363 కోట్లకు చేరాయని. ఈ సందర్భంగా మధ్యంతర డివిడెండ్‌ను (డివిడెండ్) కంపెనీ ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.3 చొప్పున డివిడెండ్ చెల్లించాలని ఎంఆర్‌ఎఫ్ బోర్డు నిర్ణయించింది. నవంబర్ 19 రికార్డు తేదీగా ప్రకటించింది. ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేర్లు మధ్యాహ్నం 1:45 గంటలకు ఎన్ఎస్ఈలో రూ.2,052.35 పాయింట్లు తగ్గాయి. (1,70 శాతం) రూ.1,18,969.35 వద్ద ట్రేడవుతున్నాయి.

# లాభాల్లో దూసుకెళ్లిన టాటా గ్రూప్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** టాటా గ్రూప్ సంస్థ ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్) సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి పటిష్ట పనితీరు చూపించింది. లాభం మూడు రెట్లు పెరిగి రూ.583 కోట్లకు చేరింది. గతంలో ఇదే కాలంలో లాభం రూ.179 కోట్లుగానే ఉంది. విమానయాన, సంస్థాగత కేటరింగ్ సేవ విభాగం తాజ్‌శాట్స్ స్థిరీకరణతో ఏకీకృత ఆర్జన (రూ.307కోట్లు) తోడు కావడం వల్ల లాభంలో అధిక వృద్ధికి దారితీసింది. ఆదాయం సైతం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే రూ.1,433 కోట్ల నుంచి రూ.1,826 కోట్లకు పెరిగింది. వ్యయాలు సైతం రూ.1,249 కోట్ల నుంచి రూ.1,502 కోట్లకు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో డిమాండ్ బలంగా పుంజుకుంది. దీంతో ఆదాయం 28 శాతం పెరిగింది. హోటల్ ఆదాయం 16 శాతం వృద్ధి చెందింది. దీనితో క్యూ2లో ఇప్పటి వరకు ఎబిటా మార్జిన్ 29.9 శాతం నమోదైంది అని ఐహెచ్‌సీఎల్ ఎండీ, సీఈవో పునీత్ ఛత్వాల్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి రెండంకెల ఆదాయ వృద్ధి అంచనాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలోని ల్యాండ్ మార్క్ హోటల్ క్లారిడ్జ్‌ను 2025 ఏప్రిల్‌లో స్వాధీనం చేసుకోనున్నట్టు తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.